ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 112 పేజీలు: 12 వెల: 6.50

జూన్ 28న ఇరాన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు 2లో

ఐదు విడతల్లో ఇప్పటికే 370 సీట్లు: అమిత్ షా 5లో

# సిఎస్‌తో డిజిపి భేటీ

## ఆయా కేసుల్లోని నిందితులను అదుపులోకి తీసుకోవడంపై తర్జనభర్జన



**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్‌ల నడుమ కీలక బేటీ సీఎస్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఏపీలో ఎలక్షన్ పోలింగ్.ఆ తరువాతి రోజుల్లో జరిగిన అల్లర్లపై కెంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా డీజీపీ సిట్‌ను నియమించారు.వినీత్‌బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని సిట్ బృందం తిరుపతి,అనంతపురం,పల్నాడు జిల్లాల్లోని ఆరు నియోజకవర్గాల్లో పర్యటించింది. ఘర్షణల అంశాలపై పౌర విచారణతో పాటు, ఆయా స్టేషన్లులో నమోదైన కేసుల రికార్డులు, ఆధారాలు, సీసీ ఫుటేజ్, వీడియోలు పరిశీలించింది. పోలీసు అధికారులను ఆరా తీసింది. కొన్ని ఆదేశాలను ఇచ్చింది.మొత్తం వ్యవహారంపై సిట్ 150 పేజీల నివేదికను వినీత్ బ్రిజ్‌లాల్ ఎస్పీ రమాదేవితో కలిసి డీజీపీకి ఇచ్చారు. ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి >>2

# అడుగడుగున గట్టి నిఘా

## రాష్ట్రమంతా జల్లెడ పడుతున్న పోలీసులు

## ఓట్ల లెక్కింపు రోజు, తర్వాత అల్లర్లు రేగకుండా చర్యలు

## పలువురిపై బైండోవర్ కేసులు

## పోలీసులు, అధికారుల్లో టెన్షన్

**విజయవాడ,మే21, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పోలీసులు అడుగడుగున జల్లెడ పడుతున్నారు.దీంతో అన్ని ప్రాంతాల్లో ఒక రకమైన ఉత్కంఠభరిత వాతావరణం ఏర్పడింది. రాజకీయ నాయకులు, నేరచరిత్ర కలిగిన వారు. రౌడీ షీటర్లు అదురుకుంటున్న పరిస్దితులు ఏర్పడాయి. దీంతో రాజకీయ నాయకులు. కార్యకర్తలు అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.ఎక్కడిక్కడ గొడవలు రెచ్చగొట్టే అవకాశం ఉందని అనుమానించిన నాయకులను ఇంటికే పరిమితం కావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసారు.వీరంతా వచ్చే నెల 4వ తేదీ ఓట్లు లెక్కింపు పూర్తయ్యే వరకు ఇంట్లోనే ఉండాలని హెచ్చరిస్తూ నోటీసులు జారీ చేసింది.అత్యవరసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళాల్సి న పరిస్థితులు వస్తే అందుకు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి.ఇటీవల ఎన్నికల పోలింగ్ రోజు,అనుసరణ రోజులు అనంతపురం,తిరుపతి,పల్నాడులతో సహా పలు ప్రాంతాల్లో తీవ్ర స్దాయిలో అల్లర్లు జరిగాయి,నాయకుల ఇళ్ళపై దాడులు జరిగాయి.ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి తీసుకున్న చర్యలు ఫలితంగా ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ సీనియర్ ఐపఎస్ అధికారి వినిత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో విచారణకు సిట్‌ను నియమించారు.రెండురోజుల పాటు ఈ బృందం విచారించి, క్షేత్ర స్దాయి పరిస్దితులతో సహా అనేక



మాచర్లలో మంగళవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రదేశాల్లో ఉన్న సున్నిత వాతావరణంపై 150 పేజీల ప్రాథమిక దర్యాప్తు నివేదికను అందించింది. ఈ సందర్భంగా దర్యాప్తులో తీవ్ర లోపాలు గుర్తించినట్లు సిట్ నివేదిక వెల్లడించింది.రాజకీయ వర్గాల ఘర్షణలను పోలీసుల అలసత్వం కారణంగానే ఎక్కువయ్యాయని సిట్ అభిప్రాయపడింది.పోలీసులు అంటి ముట్టని వైఖరి కారణంగా అల్లర్లు జరిగినట్లు గుర్తించింది.క్షేత్రస్దాయి పర్యటనలో బాధితుల నుంచి తమకు విజ్ఞాపనలు వచ్చాయన్న విషయాన్ని కూడా సిట్ తన నివేదికలో వివరించింది.ఈ కేసుల్లో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసారా? లేదా? అనే అంశాలు నివేదికలో వివరించింది.33 కేసుల్లో ఎఫ్ఐఆర్ ప్రకారం 1370మంది నిందితులుగా ఉన్నారని వివరించింది.వారిలో కేవలం 124 మంది మాత్రమే అరెస్ట్ చేసినట్లు సిట్ వివరించింది. ఆయా కేసులను దర్యాప్తు చేస్తున్న అధికారులను అరెస్ట్ చేయాలని ఆదేశించింది. పోలీసులు హింసాత్మక ఘటనలు జరుగుతాయని నిఘావర్గాలు తెలిపినా నిర్లక్ష్యం >>2



2లో

అంగరంగ వైభవంగా జంట సిరిమానోత్సవాలు

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్!

## బకాయిలు చెల్లించకుంటే నిలిపివేస్తామంటున్న కార్పొరేట్ ఆస్పత్రులు

**విజయవాడ, మే21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవల పరిధిలో తమకు చెల్లించాల్సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని,లేకుంటే వైద్యసేవలు నిలిపివేస్తామని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్(కార్పోరేట్) అసోషియేషన్ హెచ్చరించింది.ఆ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది.ఈ అంశంపై ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల22 నుంచి ఆరోగ్యశ్రీ పరిధిలో సేవలు నిలిపివేసే అంశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. ఆరోగ్యశ్రీ కింద రోగులకు అందించిన వైద్యసేవలు, శస్త్రచికిత్సలకు సంబంధించి ప్రభుత్వం భారీగా బకాయిలు పడిందని కార్పొరేట్ ఆస్పత్రుల సంఘం వివరించింది. ప్రభుత్వం సుమారు రూ.1500కోట్లు వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద రూ. 50కోట్లు బిల్లులు మాత్రమే ప్రభుత్వం చెల్లించిందని కార్పోరేట్ ఆస్పత్రుల సంఘం తెలిపింది. రూ530కోట్లు బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేసామంటూ ఈ నెల 2న అధికారులు చెప్పారని,ఇప్పటి వరకు ఆ మొత్తాలు చెల్లించలేదని కార్పోరేట్ ఆస్పత్రుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. గత ఏడాది ఆగస్టు నుంచి బిల్లులు చెల్లింపులు సక్రమంగా లేదని, భారీ మొత్తాల్లో ఆగిపోయాయని కార్పోరేట్ ఆస్పత్రుల సంఘం వివరించింది.దీనిపై ఇక ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని కార్పోరేట్ ఆస్పత్రుల సంఘం వెల్లడించింది. ఈక్రమంలో కార్పోరేట్ ఆస్పత్రుల >>2

## భూయాజమానులకు తెలియకుండా

# పేర్లు ఎలా మార్చారు?

## రెవెన్యూ అధికారులు నిబంధనలు పాటించాలని హెచ్చరించిన హైకోర్టు

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** భూ యజమానులకు తెలియకుండా, నోటీసులు జారీ చేయడమే కాకుండా,వాటిపై వారి వాదనలు వినకుండా అధికారులు రెవెన్యూ రికార్డుల్లో పేర్లను మార్చడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించాల్సి న అంశమని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. భూ రికార్డుల్లో మార్పు చేర్పులు చేయాలనుకంటే దాని వలన ప్రభావితుడయ్యే వ్యక్తికి నోటీసులివ్వాలని వ్యాఖ్యానించింది.అతని వాదనలు విన్న తర్వాతే ప్రక్రియ చేపట్టాలని తేల్చిచెప్పింది. నిబంధనలను పాటించకుండా రికార్డుల్లో మార్పులు చేయడం సరికాదంది. ఇష్టానుసారంగా రికార్డులు మార్చ >>2




TEST DRIVE TODAY I CALL 1800 102 1800 I WWW.MARUTISUZUKI.COM/SWIFT

AUTHORISED DEALERS: NORTH ANDHRA: SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

Terms and conditions apply. Creative visualization. Black glass on the vehicle is due to lighting effect. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purpose only. Colours shown may vary from actual body colours due to printing on paper. *Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989.



జమ్మలమడుగు ప్రాంతంలో కొన్ని నెమళ్లు మంగళవారం చనిపోయి కనిపించిన దృశ్యం. అధికంగా ఉన్న ఉష్ణోగ్రతలు లేదా క్రిమిసంహారకాలు తినడంవల్ల అవి మరణించి ఉండవచ్చని తెలుస్తోంది.

# సిఎస్‌తో డిజిపి భేటీ

>> సిట్ నివేదికను అందజేయగా..ఆయన కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు.నివేదిక ఈసీ దగ్గరకు చేరిన తరువాత అక్కడి నుంచి వచ్చే ఆదేశాలపై సీఎస్,డీజీపీ తమ బదిలీ వర్తింపారు. సిట్‌నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేసేందుకు మొత్తం పోలీసు యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని ఐదువురు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు.ఈలోగానే ఆయా కేసుల్లో నిందితులను అదుపులోకి తీసుకోవాలని,ఎవ్వరిని ఉపేక్షించేది లేకుండా చర్యలు తీసుకోవాలని నిశ్చయించారు.

# జూన్ 28న ఇరాన్ అధ్యక్ష ఎన్నికలు

**టెహ్రాన్, మే 21:** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్‌ప్రమాదంలో ఘోర దుర్మరణం పాలవడంతో ఇపుడు ఇరాన్ అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. పాలనా యంత్రాంగం కుంటుపడకుండా ఉండేందుకుగాను తాత్కాలిక అధ్యక్షుడుగా ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ మొఖ్బర్‌ను నియమించింది. తాత్కాలిక అధ్యక్షుడు మొఖ్బర్ జ్యుడీషియరీ చీఫ్ ఘోలా మొహస్సేన్ మెహసేనీ ఎజేయ్, పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఖర్ ఖాలిబాఫ్, న్యాయవ్యవహారాలచూసే ఉపాధ్యక్షుడు మహ్మద్ దెహ్ఖాన్ వంటిప్రతినిధులు సమావేశం అయ్యారు. ఇరాన్ రాజ్యాంగ మండలి, అంతర్గత వ్యవహారాల మండలి సభ్యులుసైతం ఈ భేటీలోపాల్గొని సమగ్ర చర్చలుజరిపారు. వచ్చే జూన్‌నెల 28వ తేదీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ఈ భేటీలోనే ఖరారుచేసారు. అంతకుముందు సుప్రీం నేత అయతొల్లాఖామైనీ ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ మొఖ్బర్‌ను తాత్కాలికఅధ్యక్షుడుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్ రాజ్యాంగ నిబంధనలప్రకారం తాత్కాలిక ధ్యక్షుడు అధ్యక్ష ఎన్నికలు పూర్తయ్యేంతవరకూ పదవిలో ఉంటారు. కొత్త అధ్యక్షుడి ఎన్నిక తాత్కాలిక అధ్యక్షుడు నియామకం జరిగిన 50రోజుల్లోపు పూర్తి కావాల్సి ఉంది. ఇందుకోసమే ఇపుడు అధ్యక్షుడు మొఖ్బర్ 14వ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. కార్యనిర్వాహక కమిటీలు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, ఎన్నికల ప్రచారాలు వంటి వాటికోసం ప్రత్యేక కమిటీలు కూడా వేస్తున్నారు. ఈనెల 30వ తేదీనుంచి జూన్3వ తేదీవరకూ పోటీచేసే అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ఉంటుంది. ఎన్నికల ప్రచారం వచ్చేనెల 12నుంచి 27వ తేదీవరకూ అనుమతిస్తారు. 28వ తేదీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఆ తర్వాత ఓట్లను లెక్కించి విజేతను ప్రకటిస్తారు. ఇదిలా ఉండగా సాయుధ దళాల చీఫ్‌ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మహ్మద్ బఘేరిక అధ్యక్షుడు రైసీ, విదేశాంగమంత్రి ఇతర అధికారులు మృతికి గల కారణాలపైదర్యాప్తును అప్పగించారు. హెలికాప్టర్‌ప్రమాదానికి గలకారణాలు, కుట్రకోణంపైనా దర్యాప్తుచేయాలని తాత్కాలిక అధ్యక్షుడు మొఖ్బేర్ ఆర్మీ చీఫ్‌ఆఫ్ స్టాఫ్‌ఉ ఆదేశించారు. దివంగతరైసీ అంతిమ యాత్ర దక్షిణ ఖొరాసన్‌ప్రావిన్స్‌లో గురువారం నిర్వహిస్తారని, అదేరోజు ఆయన సొంత పట్టణం మష్హాద్‌లో ఆయన అంత్యక్రియలను పూర్తిచేస్తారని అధ్యక్షుడు మొఖ్బేర్ తెలిపారు.



# సిట్ విచారణ బోగస్

## అల్లర్లపై జ్యుడీషియల్ విచారణ జరపాలి: నారాయణ



**విజయవాడ,మే21 ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్,అనంతర రోజుల్లో హింసాత్మక ఘటనలపై సిట్ విచారణ తంతు అంతా ఓ ప్రహసనమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ వ్యాఖ్యానించారు. సిట్ వేస్ట్,అదొక బోగస్ అన్నారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన వీడియో ప్రకటనలో నారాయణ మాట్లాడుతూ ఏపీలో దాడులు కావాలనే జరిగాయన్నారు.ఏపీలోని స్ట్రాంగ్ రూంలోని ఈవీఎంలకు భద్రత లేదన్నారు. ఎక్కడ సీసీ కెమెరాలు లేవని నారాయణ ఆరోపించారు.దాడుల్లో నిర్లక్ష్యం వహించిన ఆఫీసర్లను సస్పెండ్ చేశారు. అయితే కింది స్థాయిలో పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి అనుకూల రీతిలో ఉన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉంటే సీఎం జగన్ లండన్ వెళ్లారు,చంద్రబాబు అమెరికాకు వెళ్ళిపోయారు. వీరు కార్యకర్తలకు అండగా ఉండటానికి బదులు పారిపోవడం బాధ్యతా రాహిత్యం అన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్, తన దృష్టిలో కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబులది బాధ్యతా రాహిత్యం అన్నారు.రాష్ట్రంలో వీరు రాష్ట్రంలో ఉండి,అల్లర్లపై అఖిల పక్షం ఏర్పాటు చేయాల్సింది పోయి విదేశాలకు పోవడం ఎంత వరకు సరైందని నారాయణ అన్నారు. ఏపీలో అల్లర్లపై సిట్ కాదు,జ్యుడీషియల్ విచారణ ఏర్పాటు చేయాలన్నారు.బెంగుళూరులో రేవ్ పార్టీపై రకరకాల ఖథనాలు వస్తున్నాయి.అసలు ఆ రేవ్ పార్టీకి డ్రగ్స్ ఎలా వచ్చాయో తెల్చాల్సి ఉందన్నారు.ఇక రేవ్ పార్టీతో రాజకీయ పార్టీకి ఏమి సంబంధం ఉందని వార్తలు బజారుకు ఈడుస్తున్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై ఈ విషయంలో ఆరోపణ చేయడం బాగోలేదన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు.డ్రగ్స్ నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి పెట్టి వసినేయాలన్నారు.యువతను వీటి బారి నుంచి రక్షించాలన్నారు.డ్రగ్స్ వ్యవహారంలో అమాయక చలనచిత్ర నటులను,యువతను నిందితులను చేసి,వారి ప్రాణాలతో చెలగాట సరికాదన్నారు. డ్రగ్స్‌కు మూలకారకులను పట్టుకోవాలన్నారు. ఏపీలో ఈ సారి ఇండియా కూటమి పక్షాలకు ఆశించిన దానికన్నా ఎక్కువ ఓటింగ్ వస్తుంద న్నారు.ఏపీలో మొదటిసారిగా వర్గాలు సీఎం జగన్‌కు వ్యతిరేకంగా ఓటింగ్ చేసారని నివేదిక వస్తున్నాయన్నారు.భవిష్యత్తులో ఇండియా కూటమి పక్షాలు ఉమ్మడి పోరాటాలు నిర్వహిస్తాయన్నారు.కీలక వామపక్షాలు గెలుపు, ఓటములకు అతీతంగా ప్రజల మధ్య ఉండి, ప్రభుత్వాల వైఫల్యాలను నిగ్గదీస్తాయన్నారు. రాష్ట్రంలో మళ్ళీ వామపక్షాలు బలపడుతున్నాయన్నారు. ఈ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ విధానాలపై నిర్భిగ్గా ప్రజల పక్షాన నిలబడి పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు.కేంద్రంలో మోడీ సర్కారుకు ఇవే చివరి ఎన్నికలని భావిస్తున్నట్లు తెలిపారు.

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్!

>> సంఘం నాయకులతో ఆరోగ్యశ్రీ ట్రస్టు,వైద్య ఆరోగ్యశాఖ కీలక అధికారులతో పాటు,ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

# 'రేవ్'లో ప్రజాప్రతినిధుల పాత్ర లేదు

## ఆ పార్టీలో పాల్గొన్నవారి రక్తపరీక్షలు జరిపాం

## నివేదిక వచ్చాక చట్టపరంగా చర్యలు

## సినీనటి విడియోపై దర్యాప్తు చేస్తున్నాం

## బెంగళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానంద

**బెంగళూరు/అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో:** బెంగళూరులోని నగర శివారు ప్రాంతంలోని ఓ ఫాంహౌస్‌లో నిర్వహించిన రేవ్ పార్టీ కేసులో ప్రజా ప్రతినిధులు ప్రమేయం లేదని, ఒక సినీ నటి విడుదల చేసిన వీడియోపై కూడా విచారం చేస్తున్నామని, ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు బెంగళూరు నగర పోలీసు కమిషనర్ బి.దయానంద్ తెలిపారు. ఈ విషయంపై బెంగళూరు సిటీలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రేవ్ పార్టీలో తెలుగు సహాయ నటి హేమ కూడా పాల్గొన్నారని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. సీసీబీ పోలీసులు, స్థానిక పోలీసులు నగర శివారు ప్రాంతంలో పార్టీ జరుగుతుందని తెలిసి దాడులు నిర్వహించారని తెలిపారు. మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు శిక్షణ పొందిన డాగ్‌స్క్వాడ్ సహాయం తీసుకున్నట్లు వివరించారు. ఈ పార్టీలో వంద మందికిపైగా పాల్గొన్నారని, ఈ దాడిలో మత్తు పదార్థాలను గుర్తించామన్నారు. కొందరు తాము వాడుతున్న డ్రగ్స్‌ను స్విమ్మింగ్ పూల్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో విసిరేశారని వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి ఎలక్ట్రానిక్ సిటీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసులో సంబంధం ఉన్న ఐదుగురిని అరెస్టు చేసినట్టు కమిషనర్ వెల్లడించారు. ఈ సంఘటన స్థలం బెంగుళూరు రూరల్‌లోని హెబ్బగోడి పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో కేసును అక్కడకు బదిలీ చేస్తామని బెంగుళూరు నగర కమిషనర్ దయానంద తెలిపారు.

**నటి హేమ వీడియోపై దర్యాప్తు:** ఆ పార్టీలో తాను లేనని సహాయ నటి హేమ ఒక వీడియోను విడుదల చేశారు. అయితే ఆ వీడియో ఎక్కడి నుంచి ఆమె తీశారో తెలియడం లేదని బెంగుళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద్ అన్నారు. ఈ విషయంపై కూడా దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. అలాగే పార్టీలో పాల్గొన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అందుకు సంబంధించిన నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెంగుళూరు నగర పోలీసు కమిషనర్ స్పష్టం చేశారు.

**అసలేం జరిగిందంటే :** ఓ ప్రముఖ వ్యాపార వేత్త బెంగళూరు శివారు ప్రాంతంలో ఇచ్చిన రేవ్ పార్టీలో ఏపీ, బెంగళూరుకు చెందిన వంద మందికిపైగా ప్రముఖులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన సమాచారం పోలీసులకు తెలుసుకుని పార్టీపై దాడి చేశారు. ఈ దాడిలో తెలుగు టీవీ నటీనటులు, మోడల్స్ ఉన్నారు. అలాగే రేవ్ పార్టీలో పోలీసులు డ్రగ్స్ గుర్తించారు. 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన లాంటి మత్తు పదార్థాలను పోలీసులు గుర్తించారు. అలాగే మెర్సిడెస్ బెంజ్, ఆడీ, జాగ్వార్ సహా 15 ఖరీదైన కార్లను స్వాధీనం చేసుకున్నారు.

# అడుగడుగున గట్టి నిఘా

>> చేసారని, హింసాత్మక ఘటనలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదని సిట్ తన నివేదికలో వివరించింది.దీంతో ఓట్ల లెక్కింపు రోజుకు ముందు నుంచే హింసాత్మక చర్యలకు ఆస్కారం లేకుండా పోలీసులు అప్రమత్తమైంది. చిన్నపాటి ఘటనలకు సైతం పోస్టు నుంచి ఉన్నత స్థాయి అధికారుల కార్యాలయాల అధికారులు సిబ్బందిని డీజీపీ హరీష్‌కుమార్ అప్రమత్తం చేస్తున్నారు.సిబ్బందికి ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు సెలవులు లేకుండా చర్యలు తీసుకుంది. అనుమానితులందరిపై మండల రెవెన్యూ,ఆర్డీవో కార్యాయాల పరిధిలో బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 2లక్షల మంది వరకు అనుమానితులు,నేరచరిత్ర కలిగిన వారిని గుర్తించి బైండోవర్ చేస్తున్నారు.గతంలో ఎన్నికల్లో రిగ్గింగ్, పోలింగ్ బూత్‌ల్లో అల్లర్లు పాల్పడిన వారి వివరాలు సేకరించారు. వారిలో ఖైదులో ఉన్న వారికి సన్నిహితులు,కుటుంబ సభ్యులకు ములాఖత్ అవకాశం ఇవ్వడంలేదు. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారిని,చిల్లర నేరస్తులపైనా పోలీసు నిఘా పెట్టింది.ఇసి ఆదేశాల అనుసరించి, ఓట్ల లెక్కింపు అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు అనుమతి లేదని ఈసీ ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే పోలీసు శాఖ స్పష్టం చేసింది.మరో పక్క సిట్ ఐజీవల మూడు జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో నమోదైన కేసులకు సంబంధించి పోలీసులు అదనపు సెక్షన్లు చేరుస్తుంది.కొత్తగా నిందితులపై కేసులు నమోదు చేస్తోంది.సిట్ విచారణ సందర్భంలో మంత్రి అంబటి రాంబాబుతో సహా పలువురు వైకాంగ్రెస్ నాయకులు,మరో పక్క తెలుగుదేశం నాయకులు విడివిడిగా ఫిర్యాదులు చేశారు. వీటిని పరిగణనలోకి తీసుకోవాలని సిట్ ఆయా పోలీసు స్టేషన్ల పరిధి అధికారులను ఆదేశించింది.గత అల్లర్లకు సంబంధించి ఓట్ల లెక్కింపు రోజు,ఆ తరువాత మాట రాకుండా జాగ్రత్త పడుతుంది.

# అంగరంగ వైభవంగా జంట సిరిమానోత్సవాలు



గొల్లపల్లి, పాతబొబ్బిలి అమ్మవారిజాతర

## ఎన్నికల నిబంధనలకు లోబడి పండగ జాతర

**బొబ్బిలి:**పట్టణ పరిధిలో గొల్లపల్లి శ్రీశ్రీశ్రీదాడి తల్లిమ్మ పండగ, పాతబొబ్బిలి సరేపోలమ్మ పండగ అంగరంగ వైభవంగా దాడితల్లి సరేపోలమ్మ సిరిమానోత్సవ సంభరాలు ఉతరాంధ్రుల ఇలవేల్పులు, భక్తులు పాలిట కొంగు బంగారాలు గొల్లపల్లి దాడితల్లిమ్మవారు, పాత బొబ్బిలి సరేపోలమ్మవార్ల జంట సిరామానోత్సవ సంబరాలు ఘనంగా వేకువ జాము నుంచి రెండుప్రాంతాలలోని భక్తులు సరేపోలమ్మ,దాడితల్లి ఆలయాలకు పోటెత్తారు. ఆలయాలలోని పూజారులకు భక్తులు సమర్పించిన మొక్కబడులను ఆయాదేవతల పాదాల ముందుంచి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. రెండుగ్రామాల నుంచి వచ్చిన భక్తులుకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ప్రసాదంలు కుంకుమ బొట్టు అమ్మవారి ముగ్రాటు అందజేసారు. ఎన్నికల నిబందనలు అనుసరించి ఏవిధమైన గళాటాలు జరగకుండా పోలీసులు గట్టిభందోబస్తమధ్య అమ్మవారు సిరిమానోత్సవం నిర్వ హించారు. గొల్లపల్లిలో రధారోహనుడు అయిన బత్తిన శంకరరావు, పాత బొబ్బిలిలో బొబ్బిలి అఖీల్ సిరిమానును ఆధిరోహంచేముందు ఊరు తిరిగాడు భక్తులకు తమఆశీ స్సులు అంద జేసారు. ఉత్సవ కమిటీ పెద్దలు సావు కృష్ణ మూర్తి నాయుడు,మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, పాత బొబ్బిలి ఉత్సవ కమీటీ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, ఆద్వర్యంలో అమ్మవారి ఉత్సవంలో సాంస్కృతక కార్యక్రమాలు నిర్వ హించారు . ఎత్తైన ప్రభలు విద్యుత్ దీపాలు పెట్టిఆలకంరణలతో ఊరేగింపు చేసారు. బొబ్బిలిరాజులు కులదైవం దాడితల్లి అమ్మవారు కావడంతో ఆర్‌విఎస్ సుజయ కృష్ణరంగారావు, ఎమ్మెల్యే అభ్యర్ధి ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబి నాయన), బొబ్బిలి శాసనసభ్యులు ,శంబంగి వెంకటచినప్పల నాయుడు, ఆయన సోదరుడు శంబంగి వేణుగోలపాలనాయుడు, ఆయన సతీమణి బొబ్బిలి ఎంపిపి శంబంగి లక్ష్మి,ఎంపి బెల్లాన చంద్రశేఖరరావు, మాజీఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి అమ్మవారలను దర్శించుకొన్నారు. ఘటీలు ఊరేగింపు జరిగింది.

# పేర్లు ఎలా మార్చారు?

>> దం చిన్న పాండురంగం కేసులో హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పునకు విరుద్ధమని ప్రకటించింది. భూయజమానులకు సమాచారం లేకుండా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయడం, ఈ వ్యవహారంపై హైకోర్టులో తరచూ వ్యాజ్యాలు దాఖలు అవుతుండడంపై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. రెవెన్యూ అధికారులు నిబంధనలు పాటించాలన్నారు. నెల్లూరు జిల్లా పరికోటకు చెందిన పిటిషనర్ల భూములను ప్రభుత్వ భూములుగా పేర్కొంటే రికార్డులు మారుస్తూ అక్కడి మండలతహశీల్దార్ ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేసింది.వారి భూముల్లో జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేసింది. మరోవైపు తమ భూముల రికార్డును మూడోపక్షానికి అనుకూలంగా మార్చారంటూ పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలేనికి చెందిన పి.సత్యనాగేంద్రప్రసాద్ దాఖలు చేసిన వ్యాజ్యంలో పూర్తి వివరాలు సమర్పించాలని సహాయ ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. వేసవి సెలవుల తర్వాత తదు పరి విచారణ జరుపుతామని స్పష్టంచేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్. సుబ్బారెడ్డి ఈ మేరకు ఇటీవల ఉత్తర్వులు జారీచేశారు.

## వారం - వర్జ్యం

తేది : 22-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా. 6.49
స్వాతి ఉ. 7.46
వర్జ్యం మ. 1.42-3.24
దు.ఉ. 11.46-12.38
శుభసమయం ఉ. 5.30-7.00
సా. 4.10-4.40
రాహుకాలం - మ. 12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.నూతన వస్త్ర లాభ సూచన.

**మిథునం:** వృత్తి వ్యాపారాలలో ఊహించని మార్పులు వుంటాయి. వస్తులాభం పొందుతారు.

**కర్కాటకం :** కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. అనుకోని విధంగా ధనలాభం పొందుతారు.

**కన్య :** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులను విజయవంతంగా పూర్తి చేస్తారు. ధన,వస్తు లాభాలు పొందుతారు.

**మకరం :**మిత్రుల సహాయ సహకారాలు అందుకుంటారు.సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం :** ఆరోగ్య కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం :** దైవ దర్శనం చేసుకుంటారు. వాహనయోగం పొందుతారు.వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 438709
2nd Prize Rs.7000/- 83527
3rd Prize Rs.3500/-
02068 08702 16087 16992 30600
40961 41615 44590 48269 55185
4th Prize Rs.200/-
0099 1571 2553 4858 4885 5096 5240
5546 6528 7198
5th Prize Rs.100/-
0517 3014 4523 6687 6789 7174 7269
8364 9268 9310
6th Prize Rs.50/-
0315 1957 2915 4561 6411 7688 8558
0323 1963 3284 4604 6541 7715 8594
0336 1978 3290 4638 6543 7850 8661
0536 2137 3335 4656 6613 7872 8692
0592 2202 3422 4715 6811 7913 8812
0614 2347 3480 5189 6822 7919 8894
0729 2358 3543 5299 7108 8023 8924
0767 2416 3670 5531 7210 8045 8945
0806 2426 3711 5909 7281 8076 9001
0884 2446 3727 5941 7290 8204 9936
1140 2449 3809 5970 7296 8291
1170 2500 4103 5990 7365 8295
1535 2719 4347 6176 7371 8363
1625 2787 4514 6309 7475 8521
1930 2876 4546 6360 7563 8555

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 569476
2nd Prize Rs.7000/- 68217
3rd Prize Rs.3500/-
26320 34102 35959 40968 45231
46480 56110 65437 66634 74533
4th Prize Rs.200/-
1243 4149 5242 5685 7093 7373 7747
9509 9601 9820
5th Prize Rs.100/-
1455 1654 3294 5916 7652 7948 8077
8157 8362 8578
6th Prize Rs.50/-
0024 1668 3681 5275 6570 7451 8807
0097 1731 3708 5276 6653 7844 9008
0215 1770 3731 5300 6683 7857 9149
0223 1801 3828 5400 6761 7897 9177
0422 2092 3941 5589 6765 7927 9394
0500 2157 3989 5670 6867 8042 9497
0521 2203 4092 5992 6872 8125 9519
0792 2455 4129 6033 6911 8218 9571
1064 2633 4205 6117 6920 8238 9599
1350 2808 4365 6226 6936 8242 9946
1356 2905 4518 6258 7057 8412
1389 2978 4654 6280 7100 8523
1402 3066 4755 6343 7259 8531
1514 3204 4818 6349 7422 8603
1607 3327 5272 6390 7429 8751

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 979945
2nd Prize Rs.7000/- 20932
3rd Prize Rs.3500/-
05059 10041 24370 27684 27761
36973 43907 72462 86488 89687
4th Prize Rs.200/-
0085 0812 1061 2414 2801 4139 5017
6429 6479 7579
5th Prize Rs.100/-
1587 1833 2589 7589 8032 8796 8843
9004 9088 9938
6th Prize Rs.50/-
0093 1124 2480 3824 5331 7483 9446
0156 1214 2484 3929 5341 7574 9472
0271 1310 2575 3964 5514 7747 9666
0280 1317 2914 4143 6061 7758 9702
0283 1464 2923 4264 6081 7908 9708
0329 1646 2931 4439 6171 8295 9778
0512 1733 3036 4537 6372 8375 9820
0568 1785 3059 4636 6800 8444 9839
0633 1984 3082 4790 7089 8758 9927
0643 2003 3380 4842 7097 8807 9993
0681 2134 3463 4846 7187 8832
0708 2194 3520 4932 7274 9320
0840 2210 3569 4937 7329 9347
0942 2246 3623 5020 7472 9372
1029 2435 3705 5088 7474 9395

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 264814
2nd Prize Rs.7000/- 90162
3rd Prize Rs.3500/-
11041 19669 38401 42211 54003
69040 88858 90085 94109 96797
4th Prize Rs.200/-
0639 0732 0737 1004 3787 4082 5180
5649 6413 9180
5th Prize Rs.100/-
3466 5240 5393 6011 6302 6565 7524
8041 8345 9437
6th Prize Rs.50/-
0081 0879 2336 4036 5688 7132 8999
0141 1033 2381 4263 5815 7236 9427
0266 1149 2677 4289 5896 7385 9451
0403 1281 2756 4413 6094 7429 9834
0417 1428 2887 4541 6114 7471 9838
0421 1429 2921 4607 6226 7788 9844
0440 1467 2971 4748 6258 8020 9867
0454 1477 3208 4866 6543 8063 9945
0679 1562 3329 5287 6547 8120 9948
0689 1628 3478 5407 6663 8126 9981
0724 1703 3609 5434 6674 8290
0778 1742 3640 5547 6828 8498
0782 1933 3705 5582 6839 8668
0810 2293 3812 5591 6975 8738
0871 2324 4000 5678 6996 8998

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 453208
2nd Prize Rs.7000/- 26674
3rd Prize Rs.3500/-
01925 14617 16466 29485 55871
59765 60555 63752 71999 83803
4th Prize Rs.200/-
0429 2211 2827 3144 3258 3889 4670
7291 7540 8903
5th Prize Rs.100/-
0903 1644 2089 4185 4212 4220 4452
6297 6483 8619
6th Prize Rs.50/-
0007 1965 3739 5089 6249 7254 9059
0185 2239 3834 5313 6388 7295 9141
0792 2628 3949 5316 6502 7316 9242
0841 2812 4061 5444 6514 7383 9398
0849 3090 4130 5460 6624 7453 9401
0902 3147 4186 5520 6708 7531 9443
0931 3151 4188 5631 6716 7640 9596
1120 3320 4227 5753 6854 7724 9736
1171 3332 4289 5762 6866 7732 9831
1270 3341 4374 5817 6874 7826 9866
1322 3362 4476 5892 6886 7954
1422 3465 4486 6115 6931 8314
1487 3491 4851 6123 6984 8879
1727 3538 4937 6223 7103 9015
1741 3570 4999 6241 7222 9036

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 513380
2nd Prize Rs.7000/- 34770
3rd Prize Rs.3500/-
00115 37394 39213 43690 54393
63700 75317 79605 89932 97786
4th Prize Rs.200/-
0122 2472 3172 3744 4230 5725 6675
7222 7275 9136
5th Prize Rs.100/-
0973 1295 2607 3676 3769 6687 7690
8642 8671 9644
6th Prize Rs.50/-
0047 1094 2234 3872 5925 7298 8816
0120 1113 2382 3873 5956 7459 8818
0241 1115 2409 3997 6029 7573 9037
0296 1275 2672 4340 6034 7985 9231
0297 1278 2898 4345 6109 8014 9235
0430 1358 2962 4636 6252 8026 9447
0490 1399 2989 4710 6264 8062 9765
0500 1434 3375 4795 6350 8170 9823
0502 1519 3490 4880 6430 8177 9832
0533 1697 3520 5156 6459 8364 9862
0570 1763 3533 5289 6528 8509
0679 1897 3609 5336 6795 8560
0725 1972 3635 5353 6900 8577
0736 2158 3667 5462 6922 8737
1069 2191 3805 5492 7208 8810

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 917395
2nd Prize Rs.7000/- 67949
3rd Prize Rs.3500/-
10289 10707 11624 20064 35451
40967 56493 58185 59079 94777
4th Prize Rs.200/-
1065 1452 1460 1655 3322 3359 3902
4248 5824 6801
5th Prize Rs.100/-
3564 5257 5993 6190 6450 6772 7282
7957 9221 9644
6th Prize Rs.50/-
0001 1525 3468 4630 6128 7399 8817
0021 1614 3517 4949 6157 7450 8910
0052 1623 3579 5171 6204 7465 9023
0150 1938 3781 5238 6221 7566 9061
0181 2092 3821 5254 6314 7605 9333
0470 2146 3962 5265 6484 7712 9546
0493 2169 4043 5352 6572 7724 9611
0575 2237 4174 5453 6595 7779 9627
0905 2329 4199 5536 6660 7793 9650
0940 2407 4279 5575 6719 8087 9850
1083 2590 4301 5692 6805 8156
1265 2778 4326 5721 6889 8241
1392 2927 4517 5789 6896 8356
1410 3070 4581 5871 6967 8578
1478 3252 4590 6063 7099 8691

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 719688
2nd Prize Rs.7000/- 31321
3rd Prize Rs.3500/-
09956 24927 34258 59639 66662
79148 84824 87755 95529 97890
4th Prize Rs.200/-
0249 2836 3188 3240 4759 7147 7449
8122 9256 9868
5th Prize Rs.100/-
1450 2912 3733 4043 4094 4602 4881
5078 5689 6216
6th Prize Rs.50/-
0054 1529 2788 4617 5971 7923 9362
0155 1651 2929 4947 5975 8026 9415
0215 1654 3053 4957 6081 8217 9475
0246 1662 3308 5006 6125 8373 9477
0359 1758 3340 5063 6175 8568 9502
0431 1765 3379 5348 6386 8604 9561
0440 2051 3523 5426 6502 8664 9562
0454 2078 3721 5548 7116 8707 9586
0559 2088 4162 5571 7265 8713 9797
0760 2239 4213 5578 7293 8818 9918
0815 2248 4262 5586 7301 8829
0913 2493 4302 5698 7379 8933
0938 2534 4358 5761 7465 9072
1025 2599 4524 5775 7518 9102
1434 2627 4566 5940 7781 9242

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 246261
2nd Prize Rs.7000/- 37886
3rd Prize Rs.3500/-
22339 25168 60736 64733 69532
77639 80943 93112 96104 97591
4th Prize Rs.200/-
1176 2064 2085 5048 5496 5593 6448
6507 6560 8558
5th Prize Rs.100/-
0095 2361 2572 3290 4600 6111 8495
9372 9599 9660
6th Prize Rs.50/-
0172 2132 3524 4284 5459 7190 9130
0553 2200 3529 4408 5885 7205 9333
0654 2205 3533 4423 5946 7236 9439
0871 2285 3630 4631 5948 7360 9460
0924 2385 3646 4726 6055 7447 9512
1329 2386 3659 4774 6073 7543 9531
1371 2438 3687 4786 6214 7769 9551
1376 2506 3748 4799 6276 7821 9673
1392 2738 3785 5029 6332 8285 9858
1435 2802 3821 5060 6422 8288 9942
1618 2906 3846 5140 6468 8385
1712 2913 3922 5193 6840 8402
1746 2958 3969 5209 6923 8658
1889 2996 4184 5264 7026 8724
2098 3232 4251 5333 7092 9078

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 367246
2nd Prize Rs.7000/- 56462
3rd Prize Rs.3500/-
00149 02485 19953 28447 55804
69914 80471 81011 85586 87156
4th Prize Rs.200/-
1142 1616 1761 3288 3617 8419 8424
8547 8634 8879
5th Prize Rs.100/-
0498 4841 4914 4929 6241 6377 6867
7995 9428 9963
6th Prize Rs.50/-
0035 1001 3309 5389 7068 8041 9269
0048 1576 3447 5419 7170 8071 9347
0100 1687 3592 5502 7264 8294 9594
0196 1734 4094 5703 7374 8366 9691
0269 1834 4100 6017 7380 8425 9748
0329 2021 4121 6175 7397 8511 9870
0361 2108 4124 6196 7425 8558 9899
0468 2220 4205 6337 7468 8587 9952
0526 2328 4420 6575 7529 8702 9983
0601 2405 4631 6601 7573 8707 9984
0628 2495 4843 6611 7635 8720
0633 2572 5012 6886 7808 8979
0658 2883 5151 6959 7826 8996
0785 2957 5298 7026 7894 9035
0989 3163 5387 7058 7960 9104

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 258743
2nd Prize Rs.7000/- 71745
3rd Prize Rs.3500/-
14456 25374 25641 36982 47328
58241 69738 71356 82319 93161
4th Prize Rs.200/-
0368 1060 1720 1994 4671 5621 5690
8108 8962 9540
5th Prize Rs.100/-
0755 1732 2266 2497 3546 4144 4352
5409 6605 7814
6th Prize Rs.50/-
0024 1281 2274 3913 5403 7488 9002
0102 1364 2507 4019 5732 7641 9059
0255 1380 2619 4185 5940 7685 9153
0257 1386 2718 4191 6121 7798 9551
0261 1394 2723 4215 6143 8163 9632
0695 1396 2776 4223 6236 8168 9657
0813 1466 2969 4244 6409 8256 9661
1065 1575 2978 4303 6647 8277 9705
1086 1621 3357 4482 6816 8349 9759
1094 1718 3533 4504 6890 8470 9984
1135 1822 3579 4656 6896 8574
1143 1904 3599 4821 6929 8708
1162 1929 3707 4997 7012 8837
1200 1987 3717 5071 7347 8846
1215 2199 3733 5120 7355 8945

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 513401
2nd Prize Rs.7000/- 79328
3rd Prize Rs.3500/-
13774 24405 35814 46128 46846
57687 68321 68541 81501 92222
4th Prize Rs.200/-
1454 1719 1835 5088 5324 5450 6545
6571 7391 8022
5th Prize Rs.100/-
0264 0919 1262 4224 5266 6957 7370
9040 9352 9362
6th Prize Rs.50/-
0293 2101 3284 4432 5674 7105 8727
0436 2103 3338 4475 5678 7160 8736
0460 2143 3339 4514 5708 7171 8804
0948 2188 3424 4678 5908 7302 8853
1122 2581 3442 4706 5974 7342 8892
1123 2690 3493 4820 5981 7717 9060
1161 2761 3498 4855 6009 7753 9225
1242 2829 3552 5207 6010 7805 9334
1246 2923 3663 5285 6290 7855 9693
1502 2998 3669 5303 6353 8245 9740
1576 3024 3844 5360 6516 8291
1659 3157 3955 5386 6657 8368
1677 3203 4131 5406 6820 8384
1977 3205 4219 5427 6989 8499
2075 3244 4242 5461 7089 8549

# బాణాసంచా కాల్చితే కేసు

## జూన్ 5వరకు క్రాకర్స్‌పై నిషేధం

**ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:**జూన్ 4న ఓట్ల లెక్కింపు.గెలిచిన వారు విజయోత్సవం జరుగుపుతారు ఈ సందర్భంగా పెద్దఎత్తున ఊరేగింపులు జరుపుతూ మందుగుండి సామాగ్రి కాలుస్తారు. ఇప్పటికే గ్రామాల్లోను,పట్టణాల్లోను పార్టీల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితిని గుర్తించి జిల్లా అధికారులు బాణాసంచాపై జూన్ 5వరకు నిషేదం ప్రకటించారు.క్రాకర్స్ కాల్చుడానికి తయారు చేయటానికి,రవాణ చేయడానికి, విక్రయించడానికి అనుమతిలేదని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీచేసారు. నిషేదాన్ని ఖచ్చితంగా అమలు జరపాలన్నారు. బాణా సంచా తయారీని నిలుపుదల చేయాలని ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగుడెం రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. నిషిద్ధ ప్రాంతంలో జూన్ 5వరకు ఏలాంటి చిత్రికరణలకు అనుమతిలేదన్నారు. ఈవిఎంలు భద్రపర్చిన ప్రాంతల్లో డ్రౌన్‌లు ఎగరకుండా చర్యలు తీసుకోమన్నారు.స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతి, జాయింట్ కలెక్టర్ తదితరులు పరిశీలించారు.

# అయ్యో! రొయ్య రైతు..

## వేసవి క్రాప్‌లో భారీ నష్టాలు
## రోజురోజుకి రేటు డౌన్
## ముంచేసిన కారు మబ్బులు



పట్టుబడి పట్టిన రొయ్యలు

**ప్రభాతవార్త : నరసాపురం:**డెల్టాలో రొయ్య రైతు పరిస్థితి ఆగమ్యగోచరంగా వుంది. ఉభయ గోదావరి,కృష్ణా జిల్లాలో దాదాపు 5లక్షల ఎకరాల్లో విస్తరించిన ఆక్వా వ్యవస్థ గత రెండు,మూడు సంవత్సరాలుగా దిగజారుతూ వచ్చి ఇప్పుడు క్షీణదశకు చేరుకుంది. బడా రైతుల శైతం బాబోయ్ చేరువులా? అనే దుస్థితికి ఆక్వా రావడంతో అధికశాతం మంది మూటాముళ్ళే సర్దుకుంటున్నారు.ఈ పరిస్థితిలో వేలాదిమంది కార్మికులు కూడా నిరుద్యోగ నీడన చేరుతున్నారు.ఆక్వాకు ప్రధానంగా ఫిబ్రవరి నుంచి జున్ నెలవరకు సీజన్.ప్రభుత్వం నుంచి తగిన మద్దవు లేకపోవడం చెరువుల విస్తీర్ణం పెరగడం తద్వారా రొయ్య ఉత్పత్తి అధికంగా రావడం వల్ల రొయ్యరేటు స్థిరంగా నిలబడడంలేదు.2015 సంవత్సరంలో పలికిన 100 కౌంట్ రొయ్య రూ.200 వున్న రేటు, 2024లో అదే కౌంట్ రూ.190 రూపాయలు వుండడం ఈ రంగాన్ని ఆవరించిన నీలిమబ్బులకు నిదర్శనం.నీలి విప్లవం క్రింద ఎదిగిన ఆక్వారంగం నేడు వేల కుటుంబాల్లో కన్నీటి చారికలనే మిగిల్చింది. ఎటుచూసినా అప్పులే ఉన్న ఆస్థికి తీర్చాల్సిన అప్పులకు ఏమాత్రం పొంతనలేదు.పెరిగిన మేత ధరలు,లీజులు,భారంగా మారిన కూలీరేట్లు ఆక్వా రైతులను కుంగదీసాయి.ఆయనకేరా... రొయ్యల రైతు అన్నచోటే అయ్యో పాపం బాగా దెబ్బతినేసారు అనే మాట వినబడుతుంది. చేపల చెరువుల పరిస్థితి మరింత హీనం,నాణ్యతలేని రొయ్య సీడ్‌తో రైతులు గట్టున పడలేకపోతున్నారు.అన్నీ బాగున్నాయి అనుకుంటే కారుమబ్బులు కమ్ముకొచ్చి రైతు ఇంట చిమ్మచీకటి మిగులుస్తోంది.ప్రభుత్వం నుండి మేతల విషయంలో గానీ,కరెంటు చార్జీల విషయంలోగానీ కనీసం బ్యాంక్‌ల నుండి ఋణాలు ఇవ్వడంలో గానీ ఏమాత్రం చేయుతలేదు.2021లో కరోనా సాయం క్రింద ఆక్వా రైతుకు 20వేల కోట్లు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం పద్దుల్లో చూపించింది. అది ఏ బఢాబాబులుకు అందాయో ప్రభువులకే తెలియాలి.సీడ్ నుంచి ఎగుమతి వరకు అడుగడుగునా రైతుకు దగా మిగులుతోంది.కమీషన్‌దారులు కౌంట్ ముసుగులో మీసాలు అడ్డం పెట్టుకుని లక్షలు గడిస్తున్నారు.ఎగుమతిదారులు నానాటికి కుబేరులుగా మారుతున్నారు.గడిచిన దశాబ్ధ కాలంలో ఏ

ప్రాంతంలో చూసిన రైతులు పండించిన రైతు నాశనమైపోతే,మేత కంపెనీలు రొయ్య ఎగుమతిదారులు మాత్రం భారీగా సంపదలు పెంచుకున్న దాఖలాలు కోకొల్లలుగా వున్నాయి. రైతు మాత్రం అప్పుల ఊబిలోనుంచి బయటకు రాలేకపోతున్నాడు. ఈ నేపద్యంలో ఆక్వా విస్తీర్ణం కూడా రోజురోజుకు తగ్గిపోయి ఈ రంగంపై ఆధారపడ్డ రైతులు,యువత పూర్తిగా ఉపాధిని కోల్పోతున్నారు.రాబోయే ప్రభుత్వం ఆక్వాను పట్టించుని ఊపిరిపోయాల్సిన పరిస్థితి ఎంతో వుంది.

# తిరుమల సమాచారం

## భావితరాలకు ఎనలేని సాహిత్యసంపద వెంగమాంబతోనే సాధ్యం: టిటిడి జెఇఒ గౌతమి



**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తన రచనల ద్వారా భావితరాలకు ఎనలేని సాహిత్యసంపదను తరిగొండ వెంగమాంబ అందించిందని టిటిడి జెఇఒ గౌతమి తెలిపారు. శ్రీవారిపై భక్తిశ్రద్ధలతో అనేక సంకీర్తనలు రచించారన్నారు. వెంగమాంబ సాహిత్యం, రచనలు, కీర్తనలను జన బాహుళ్యంలోనికి తీసుకెళ్ళేందుకు టిటిడి కృషి చేస్తోందన్నారు. ముత్యాలహారతి రూపంలో వేంకటేశ్వర స్వామిలో ఐక్యమైందన్నారు. వెంగమాంబ 294వ జయంతి ఉత్సవాలు మంగళవారం అన్నమాచార్యకళామందిరంలో జరిగాయి. టిటిడి తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు ఏర్పాటుచేసి ఆమె సాహిత్యాన్ని ,రచనలను వెలుగులోకి తీసుకువచ్చిందన్నారు. సంఘ సంస్కర్తగా భక్తిని ఆయుధంగా చేసుకుని ఎన్నోరచనలు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎస్‌కె విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య డాక్టర్ కుసుమకుమారి,

ఎస్వీబిసి ఛైర్మన్ డాక్టర్ సాయి కృష్ణయాచేంద్ర, ప్రాచీన విశిష్టఅధ్యయన కేంద్రం డాక్టర్ లోకేశ్వరి, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ, శ్వేత సంచాలకుడు సుబ్రమణ్యంరెడ్డి,హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి బృందం పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న జస్టిస్ రామకృష్ణప్రసాద్

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రామకృష్ణప్రసాద్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు దర్శనం ఏర్పాట్లు చేశారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# చిరుతల నుండి రక్షణకు చర్యలు !

## - నడక మార్గాల్లో భక్తుల భద్రతపై ఫోకస్

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే అలిపిరి కాలినడకమార్గంలో చిరుతపులుల నుండి రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం మరోసారి చర్యలకు ఉపక్రమించింది. నడకమార్గాల్లో గోవిందనామాలతో మెట్లెక్కి వస్తున్న భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించింది. చిరుతల సంచారం ఉందా?లేకుంటే అప్పుడప్పుడు దారితప్పి వస్తున్నాయా అనే



కోణంలో గమనిస్తున్నారు. చిరుతల అడుగులు లేకుంటే మరేదైనా జంతువులు సంచరిస్తున్నాయా అనేది అటవీ అధికారులు నిఘా ఉంచారు. భక్తుల నుండి సమాచారం వస్తేనే ఇలాంటివి తెలుస్తున్నా సిసి కెమెరాల పుటేజీలో చిరుతల సంచారం కనిపించడంలేదు. చిరుత పులులు శేషాచలంఅటవీప్రాంతంలో సంచరిస్తూ ఆహారం, తాగునీటికోసం ఇలా దారితప్పి ఘాట్‌లో నడకమార్గాలవైపు వచ్చేస్తున్నట్లు అటవీశాఖ, విజిలెన్స్ సిబ్బంది భావిస్తున్నారు. ఈ దశలో ఇప్పటికే చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు ఏకంగా భక్తుల సంచారం ప్రాంతాల్లోకి వచ్చి భయపెడుతున్నాయి. గత ఏడాదిలో చిరుతపులుల దాడుల్లో నెల్లూరు జిల్లాకు చెందిన చిన్నారి ప్రాణాలు కోల్పోగా, కర్నూలు బాలుడు తీవ్రంగా గాయ పడ్డాడు. ఈ ఘటనలు మరచి పోక ముందే గత ఏడాది డిసెంబర్‌లో, మళ్ళీ ఈ ఏడాది జనవరిలో చిరుతలు ఘాట్‌లో, నడకమార్గాలవైపు వచ్చేశాయి. భక్తుల సంచారం ప్రాంతాల్లో భయ పెడుతుండటంతో వీటి నియంత్రణకు కేంద్ర అటవీశాఖ నుండి అనుమతి తీసుకోవడం జరిగింది. అయితే అడవిలో రక్షణగోడలు నిర్మాణానికి వీలు కాదని, కొంతవరకు చిరుతలు, ఏనుగులు, ఎలుగు బంట్లు కట్టడికి కంచె నిర్మాణం చేయాలని, ఫ్లయిఓవర్ తరహాలో ఫుట్‌బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. అయితే ఇవేమీ ఇప్పటికీ కార్యాచరణ దాల్చలేదు. గత రెండునెలలుగా చిరుతల సంచారం లేకపోవడంతో టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ కొంత ఊరటచెందారు. మళ్ళీ రెండు వారాలుగా చిరుతలు నడక మార్గాల్లో కనిపించడం, సంచరిస్తుండటంతో భక్తులు భయాందోళన చెందుతున్నారు. తాజాగా సోమవారం సాయంత్రం తిరుమలకు చివరన మెట్లమార్గంలో జిఎన్‌సి టోల్‌గేట్ సమీపంలో రెండు చిరుతలు భక్తులకు కనిపించడం ఇప్పుడు మరింతగా సంచలనం కలిగిస్తున్నాయి. గతంలో అలిపిరి నడకమార్గంగో గాలిగోపురం నుండి ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గానికి ఆనుకునే ఉన్న అటవీప్రాంతం నుండి చిరుతలు సంచరించేవి. మళ్ళీ ఇప్పుడు ఏకంగా కొండపైనే చిరుతలు కనిపించడంతో భక్తుల్లో మరింత అలజడి రేకెత్తించింది. చిరుతల సంచారంతో భద్రతపై టిటిడి ఫోకస్‌పెట్టింది. భక్తులు గుంపులు గుంపులుగా రావాలని సూచిస్తోంది. భక్తుల భద్రతకు రెండు ప్రధానమైన అంశాలపై టిటిడి అధికారులు దృష్టి సారించారు. ప్రతిరోజూ అలిపిరి కాలినడక మార్గంలోనే 25వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారు.

భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు.

ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూ భక్తులను భయపెడుతున్న చిరుతపులుల పట్టివేతకు చూస్తున్నారు.

కాగా నడకమార్గాల్లో చిరుతల భయం వీడిందని భక్తులు భావిస్తున్న సమయంలో మళ్ళీ చిరుతల జాడ ఉండటంతో భద్రతే ధ్యేయంగా యోచిస్తున్నారు.



# దుర్గంలో ఎన్ఐఎ సోదాలు..

## ఇద్దరు అనుమానితులు బెంగళూరుకు తరలింపు..

**రాయదుర్గం, మే 21 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో మంగళవారం ఎన్ఐఎ సోదాలు నిర్వహణతో పట్టణ ప్రజలు ఉల్లిక్కిపడ్డారు. పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ అబ్దుల కుమారుడు సొయల్(33), మతిన్(29)లను మంగళవారం తెల్లవారు జామున దాదాపు 15మంది ఎన్ఐఎ అధికారులు స్థానిక పోలీస్ అధికారుల సహాయంతో నాలుగ బావి వీధిలో ఉన్న రిటైర్డ్ ఉపాద్యాయులు అబ్దుల్ ఇంటిని సోదాలు చేసి ల్యాప్‌ట్యాప్, సెల్‌పోన్లు స్వాదీనం చేసుకొని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ దాదాపు నాలుగు గంటల విచారణ అనంతరం బెంగళూరుకు తరలించినట్లు తెలుస్తోంది. సొయల్ గత మూడు సంవత్సరాల నుండి బెంగళూరులో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూఉండేవాడు. అక్కడ కొంతమంది యువకులతో పరిచయాలు ఏర్పడినట్లు ఆ నేపథ్యంలోనే ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయన్న స్పష్టమైన ఆధారాలు ఉండటంతో రాయదుర్గంలో సోదాలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రాయదుర్గం పోలీస్‌స్టేషన్లో విచారణ అనంతరం లోతైన విచారణ కోసం బెంగళూరుకు తీసుకెళ్లారు. ఈ వివరాలు ఏపీ ఎన్ఐఎ అధి కారులు బయటికి వెల్లడించలేదు. బెంగళూరు లోకి రామేశ్వరం కేప్‌లో జరిగిన బాంబ్‌బ్లాస్టింగ్ కేసు విచారణ జరుగుతుండటంతో ఈ కేసు విచారణలో భాగంగా సొయల్‌ను ఎన్ఐఎ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయా లేదా అన్న విషయాలు విచారణలో తేలాల్సి ఉంది. ఏదిఏమైనా ప్రశాంతంగా ఉన్న రాయదుర్గంలో ఎన్ఐఎ సోదాలు నిర్వహిస్తుండటంతో ఒక్కసారిగా దుర్గం ప్రజలు ఉలికిపడ్డారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా

### - జనసేన నేత నాదెండ్లమనోహార్



**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామివారి దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు జనసేన నేత నాదెండ్ల మనోహర్. మంగళవారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని దర్శనాలకు సిఫార్సు లేఖలకు అనుమతి

### - టిటిడి విజ్ఞప్తి పై ఇసి సానుకూలత

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగియడం, తెలంగాణాలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తవడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శ నాలకు సిఫార్సులేఖలు అనుమతించే విషయంలో ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. గతంలో లాగే మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు. ప్రజాప్రతినిధులు తమ తమ వారికి సిఫార్సులేఖలు పంపి విఐపి బ్రేక్ దర్శ నాలతోబాటు ఇతరత్రా సేవాటిక్కెట్లు జారీ చేసేవారు. అయితే గత మార్చినెలలో ఎన్నికల కోడ్ అమలుతో వెంకన్నదర్శనాలకు సిఫార్సులేఖల స్వీకరణ రద్దుచేశారు. ఇప్పుడు టిటిడి విజ్ఞప్తితో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించింది. గతంలోలాగే ప్రతిరోజూ ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన మంత్రులు, ఎంపి లు, ఎమ్మెల్యేలు, ఎం ఎల్ సిలు, ప్రజాప్రతి నిధులు తదితరుల సిఫార్సులేఖలపై దర్శన టిక్కెట్లు జారీచేసేలా చూస్తారు. మంగళవారం నుండి ఈ అవకాశం కల్పించింది. ఎన్నికల కోడ్‌లో సిఫార్సులు రద్దవ్వడంతో ప్రముఖులు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలను వినియోగిం చుకుని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## దత్త క్షేత్రంలో రేపు లక్ష్మీనరసింహ సుదర్శన హోమం

**తిరుపతి,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్ల గ్రామంలో కొలువైన అవధూత దత్తాత్రేయ స్వామి మందిరంలో గురువారం వైశాఖ పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహసు దర్శన హోమం నిర్వహిస్తున్నారు. ఈ హోమం మందిరం ప్రాంగణంలో గురువారం ఉదయం 9గంటలనుండి ప్రారంభమవుతుంది. భక్తులు ఈ హోమంలో పాల్గొని తమ ఆరోగ్యం, కుటుంబం,లోకక్షేమం కోసం స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ కోరారు. భక్తులు ఈ హోమంలో పాల్గొనేందుకు 9908973699 నంబర్‌కు సంప్రదించాలని



తెలిపారు. గురువారం హోమంకోసం విచ్చేసే భక్తులకు మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

# రైల్వే భద్రతా విభాగాల సిబ్బందికి కౌన్సెలింగ్‌లు నిర్వహించాలి:జనరల్ మేనేజర్ ఎకె.జైన్




రైల్వే భద్రతపై జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, మే 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో తిరిగే రైళ్ల భద్రత, సమయపాలనపై నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం రైల్వే శాఖ తీసుకోవలసిన ముందస్తు చర్యలపై ఆయన అదనపు జిఎం ధనుంజయులతో పాటు, జోన్‌కు చెందిన కీలక విభాగాల సంబంధిత ఉన్నతాధజకారులు, డిఆర్‌ఎంలు వినీత్ సింగ్, లోకేష్ వైష్ణవ్, భర్దేష్ క ఉమార్ జైన్, నరేంద్ర ఆనందరావు పాటిల్, యం. రామకృష్ణ, నీతి సర్కార్‌లతోపాటు, డివిజన్లకు చెందిన ముఖ్యమైన విభాగాల సంబంధిత ఉన్నతాధికారులతో వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో రైలు మార్గాల సామర్థ్యాన్ని పనితీరును ఎప్పటి కప్పుడు పరిశీలిస్తు, సమయపాలన, భద్రతను నిర్ధారించేందుకు రైళ్ల నిర్వ హణ, కార్యకలాపాలను క్షేత్ర స్థాయిలో నిశితంగా పర్యవేక్షిం చడానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రైళ్ల నిర్వహణ భద్రతపై సమీక్షిస్తూ, రైళ్లను సురక్షితంగా నడిపేందుకు భద్రతకు సంబంధిం చిన విధి విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలెట్లు, స్టేషన్ మాస్టర్లు, రైలు మార్గాల నిర్వహణ సిబ్బంది, రన్నింగ్ సిబ్బందిని నిత్యం క్రమం తప్పకుండా భద్రతపై ప్రత్యేకంగా కౌన్సిల్ నిర్వహించాలని ఆయన సూచించారు. పని ప్రదేశాలలో భద్రతా అవసరాలను తప్పకుండా పాటించేలా తరచుగా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఇంజినీరింగ్, మెకానికల్, సిగ్నలింగ్, ట్రాక్షన్, పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యతపై సమీక్షించారు. మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్ల సమయపాలనపై మాట్లాడుతూ.. సమయ పాలనను మరింతగా మెరుగుపరచాలని సూచించారు. ట్రాక్, సిగ్నల్ మెయింటెనెన్స్ మొదలైన వాటికి సంబంధించిన నిర్వహణ పనులు చేపట్టే ముందస్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. వేగ పరిమితుల విధింపుపై సమీక్షించిన ఆయన రైళ్ల సగటు వేగాన్ని మరింతగా మెరుగుపరచాలని, అవసరాన్ని బట్టి ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని అధజకారులకు సూచించారు. ఎఫ్‌ఒబి (పాదచారుల వంతెనలు) నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులపై కూడా సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న ఎఫ్‌ఒబీలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన ఆదేశించారు. సరైన శీతలీకరణ ఉండేలా అన్ని రైళ్లలోని ఏసి కోచ్‌లను నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారుల/సిబ్బందిని ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మార్గ మ ధ్యములో ఏసి భోగీల్లో సక్రమంగా పని చేసేలా చూడాలని, సాంకేతిక లోపాలు ఏర్పడితే వాటిని తక్షణ మరమ్మత్తులు నిర్వహించాలన్నారు.

# ఇంద్రకీలాద్రిలో అభివృద్ధి పనులపై ఇఒ క్షేత్రస్థాయి పరిశీలన



అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, మే 21, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి పనులను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొండ కింద, కొండపైన జరుగుతున్న అభివృద్ధి పనులు టెక్నికల్ కమిటీ నిపుణులు ఆర్ కొండలరావు, సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ సివిల్ డిపార్ట్‌మెంట్ డీన్ ప్రొ. పాండురంగారావు, ప్రొ రమేష్‌కుమార్, పి త్రిమూర్తి రాజు, దేవదాయ శాఖ ఛీఫ్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలింఇచన ఇఓ వారివద్ద పలు సమాచారాన్ని తెలుసుకుని పలుసూచనలను చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్ లింగం రమాదేవి, ఇంజనీరింగ్ సిబ్బంది, ఆలయ ఏఇఓలు, పర్య వేక్షకులు పాల్గొ న్నారు. అదేవిధంగా పార్కింగ్ సౌకర్యాల మెరుగుదల కోసం ఇఓ ట్రాఫిక్ పోలీస్, ఇంజనీరింగ్ అధి కారులతో చర్చించి క్షేత్ర స్థాయి ఇబ్బందులు, వాటి పరిష్కారాలను సమీ క్షించారు. స్వర్వలోక రక్షకి అయిన దుర్గమ్మను కీర్తిస్తూ విశాఖపట్నంకు చెందిన తాళ్ళపాక సందీప్ కుమార్ తన శిష్యబృందం నృత్యవిన్యాసంతో రక్తికట్టించారు. సోమవారం ధర్మపథంలో భాగంగా జరిగిన ఈ నృత్యకేళిలో వందే వినాయకం, పుష్పవల్లి, కృష్ణశబ్దం, సరస్వతి స్తుతి తదితర కృతులకు తమ నృత్యరీతులను ప్రదర్శించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

**- 23న పౌర్ణమి గిరి ప్రదక్షణ:** ఈనెల 23వ తేదీన వైశాఖ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు ఉదయం 5.55 గంటలకు శ్రీ కామధేను మాత అమ్మవారి వద్దనుండి ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్థంబాల సెంటర్, కబేళా, సితార, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేత, నెహ్రూబొమ్మసెంటర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపంకు చేరుకుంటుందన్నారు. సుమారు 7 కిమి సాగే ఈ యాత్ర అనంతరం భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటారన్నారు.

# వైజాగ్ పిచ్చాసుపత్రిలో వైఎస్సార్సీ ప్రమాణ స్వీకారం!:రఘు రామకృష్ణరాజు ఆక్షేపణ



**విజయనగరం, మే 21 ప్రభాతవార్త ప్రతినిధి :**ఓట్ల లెక్కింపు అనంతరం విశాఖ పిచ్చాసుపత్రిలో వైసీపీ ప్రమాణ స్వీకారం చేయబోతోందని ఉండి శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థి రఘు రామ కృష్ణంరాజు ఆక్షేపించారు. జూన్ నాలుగవ తేదీన రాష్ట్ర ప్రజలు వైసీపీకి పెద్ద కర్మ నిర్వహించబోతున్నారని కూడా ఆయన కామెంట్ చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన సతీ సమేతంగా విజయనగరం వచ్చారు. టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురూ కాసేపు ముచ్చటించారు. విజయనగరంలోని పైడి తల్లి అమ్మవారిని రఘు రామ సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమికి 151 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. జగన్‌ని భస్మాసురుడిగా అభివర్ణిస్తూ ఓటమి తర్వాత జగన్ అసెంబ్లీలో అడుగు పెట్టడని కామెంట్ చేశారు. జగన్ పాలనలో విచ్ఛిన్నమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం కేవలం చంద్రబాబు నాయుడికే సాధ్యమని స్పష్టం చేశారు. అస్తవ్యస్థ పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని పరిపాలించడం అంటే ముళ్ళ బాటేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ విజయనగరంలో అశోక్ గజపతి రాజు ఫ్యామిలీని కూడా జగన్ ఇబ్బంది పెటా్టడని విమర్శించారు. తాను ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినా, ఇప్పటికీ తనకి ఢిల్లీతో సత్సంబంధాలు ఉన్నాయని, ఉంటాయని స్పష్టం చేశారు.

విశాఖకు రాజధాని రాకపోవడం అనేది ఉత్తరాంధ్రా ప్రజలకు పెద్ద రిలీఫ్ అని ఆయన వ్యాఖ్యానించారు. అశోక్ గజపతి రాజు, విశాఖ నార్త్ కూటమి అభ్యర్థి విష్ణు కుమార్ రాజు, విజయనగరం కూటమి అభ్యర్థిని అదితి గజపతి రాజు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఎంప్లాయూస్ అసోసియేషన్ అధ్యక్షునిగా పఠాన్ బాజీ

**విజయవాడ,మే21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఎంప్లాయూస్ అసోసియేషన్ (ఏపీసీపీఎస్ఈఏ)రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పఠాన్ బాజీ, కరిమి రాజేశ్వరరావు ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు కరిమి రాజేశ్వరరావు మంగళవారం తెలిపారు. సంఘం కోశాధికారిగా జహీర్ అబ్బాస్, సహ అధ్యక్షుడిగా చీర్లా కిరగ్, గౌరవాధ్యక్షుడిగా పాలెల రామాంజనేయులు ఎన్నికైనట్లు వెల్లడించారు. సీపీఎస్ ఉద్యోగులకు ఐదేళ్లుగా ఇవ్వాల్సిన డీఏ, పీఆర్సీ బకాయిలు జూన్ 15 లోపు ఇవ్వకపోతే ఆ తర్వాత చలో విజయవాడ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 10 లోపు సీపీఎస్ రద్దుచేసి, పాత పింఛను విధానాన్ని అమలు చేయకపోతే సెప్టెంబరు 1న విజయవాడలో ధర్నా చేపడతామని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో పాత పెన్షన్ విధానం అమలులోకి వచ్చేంత వరకు తాము ఆందోళన చేస్తామన్నారు.

వార్త

గతం చూసి గర్వించడం తప్పు,
ప్రస్తుతాన్ని అధ్యయనం చేయడం అవసరం.

-సిసి కోల్టన్

# ఆగని 'ఫైనాన్స్' మోసాలు!

కుల,మత,వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన పెద్దలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు, రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు, ప్రజలను వంచించి కోట్లాది రూపాయలను దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు ఉంచి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. అందుకే అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. ఆ విషయం అలా ఉంచితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద, తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవల కాలంలో ఇలాంటి మోసాలు పెరిగిపోతున్నాయి. తాజాగా హైదరాబాద్ నడిబొడ్డులో స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న మహిళా అధికారి అధిక వడ్డీలు ఇస్తామని ఆశచూపి తమ సొంత ఫైనాన్స్ కంపెనీలో కోట్లసంఖ్యలో డిపాజిట్ చేయించుకొని బోర్డు తిప్పేసిన సంఘటన నిన్న సోమవారం చోటు చేసుకున్నది. దాదాపు ఐదువందల మందికిపైగా రెండువందల కోట్లకు పైగా ఆమె మాటలు నమ్మి ఆ కంపెనీలో డిపాజిట్ చేశారు. పది నుంచి పద్దెనిమి శాతం వరకు వడ్డీ ఇస్తామని చెప్పి కొంతకాలం క్రమం తప్పకుండా వడ్డీ చెల్లించింది. గత ఐదునెలలుగా చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరగడంతో డిపాజిటర్ల నుంచి ఒత్తిడులు పెరిగాయి. దీంతో ఆమె ఆఫీసుకు దీర్ఘకాలిక సెలవులు పెట్టింది. కొందరు డిపాజిటర్లలో అనుమానం పెరిగి ఇంటివద్ద కూడా ఒత్తిడి పెంచారు. ఆమె రాత్రికిరాత్రే అటు తమ ఫైనాన్స్ కంపెనీ కార్యాలయానికి, ఇటు ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతోసహా అదృశ్యమైపోయింది. లబోదిబోఅన్న బాధితులు రోడ్లపైకి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సిసిఎస్ పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇలా మోసం చేయడం మొదటిదికాదు. చివరిది కూడా కాకపోవచ్చు. గతపదేళ్లుగా చూస్తే తెలుగు రాష్ట్రాల్లో పది, పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా ఇలాప్రజలను మోసం చేసి దోచుకున్నాయి. ఇక రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పది శాతం మందిపైకూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించవు. ప్రజలను మోసం చేసినవారు ఎలాంటిభయం లేకుండానే బాహాటంగా తిరుగుతున్నారు. ఇలా ఇరవైఐదు లక్షల రూపాయలు మొదలుకొని వందలాది కోట్లు మోసంచేసిన ఫైనాన్స్ కంపెనీలు చిటీ వ్యాపారులపై చర్యలు తీసుకోవడంలో, నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో దర్యాప్తు అధికారులు అంతగా సఫలీకృతం కాలేకపోతున్నారు. అందుకే ఈ దగా అంతకంతకు పెరిగిపోతున్నది. ఏదో రకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన పెరగడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోట్లకు పడగెత్తుతున్నారు. ఈ విషయంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళితే న్యాయం సంగతి అటుంచి అసలు కేసులు నమోదు చేసుకోవడానికి కూడా అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలియలేదా? లాభం వస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో సివిల్ తగాదా అని కోర్టుకు వెళ్లి వసూలు చేసుకోమని సలహాలిచ్చి పంపుతున్నారు. ఒకవేళ ఏదైనా కారణాలతో కేసునమోదు చేయాల్సివస్తే సాక్ష్యాలు, ఆధారాలున్నాయా? లేవా?రికార్డు పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితే కేసునమోదు చేసి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పనిచేయలేరనే వాదనను కూడా తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసులకు బాధ్యతలు కూడా పెరిగి పోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచక శక్తు లు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వా లేదుకానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పు తప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవలవైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా పాలక పెద్దలు ఇలాంటి ఘరానా మోసాలపై పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాలి. అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి.

చెడ్డవారి దురాగతాల కంటే
మంచివారి మౌనమే అత్యంత
విషాదకరం.



మార్టిన్ లూథర్ కింగ్

జిజ్ఞాస, పట్టుదల ఉంటే
చదువుకు అవయవలోపం
ఆటంకం కాదు.



ఎమర్సన్

# ప్రజావాక్కు



### ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది

మన రాష్ట్రంలో ఎన్నికల రోజూ, ఆ పిమ్మట కూడా పెద్ద ఎత్తున హింసాకాండ చెలరేగి భయానక వాతావరణం ఏర్పడటంతో ఎన్నికలసంఘం తీవ్రంగా స్పందించి కొందరు పోలీసు అధికారులు, ఉద్యోగులపై సస్పెన్షన్‌ల వంటి కఠిన చర్యలు తీసుకోవడం అనివార్యం అయింది. నిప్పు అని తెలిసి ముట్టుకున్నా, తెలియక ముట్టుకున్నా కాలక మానదు అన్నట్లు కొందరు అధికారులు, దౌర్జన్యకారులకు కొమ్ముకాశారని మరికొందరు సహకరించకపోయినా అల్లర్ల నియంత్రణలో విఫలమైనారని ఎన్నికలసంఘం ఈ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుంది. నిజం నిలకడ మీద తెలుస్తుంది. ఎన్నికల సంఘపు కఠినచర్యలు మున్ముందు అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యదేశాల్లో వలె మన పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం కూడా విధులనిర్వహణలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు, ఇతర మోహమాటాలకు తావు లేకుండా సంఘ విద్రోహశక్తులపట్ల కఠినంగా వ్యవహరించే నైతికధైర్యం వస్తుంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### పర్యాటక ప్రాంతాలపై ఒత్తిడి

దేశంలో అతి పర్యాటకంవల్ల పర్యాటక ప్రాంతాలు చాలా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. హిమాచల్‌ప్రదేశ్ జోషిమఠ్ ఉత్తరాఖండ్ లాంటి ప్రాంతాలలో హిమాని నదాలు కరిగిపోవడం భూమికుంగిపోవడం స్థానిక ప్రజలకు కనీస అవసరాలు అందుబాటులోకి లేకపోవడం మనం చూడొచ్చు. జర్మనీ, ఇటలీ లాంటి దేశాలు పర్యాటక పన్నులు విధించిన మనదేశంలో అటువంటి చర్యలేవీలేకపోవడం గమనించవచ్చు. భారత్ ఇప్పటికీ అయిన పర్యాటక ఒత్తిడి లేకుండా సమతూక వాతావరణం నెలకొల్పాలి.

-భారత అవినాష్, జనగామ

### తలెత్తుతున్న నీటి సమస్య

ఇప్పటికే చాలా జిల్లాల్లో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి.కొన్ని జిల్లాల్లో చెలిమలు తోడుకొని నీటిని తీసుకొనిపోతున్న పరిస్థితులు చూస్తున్నాం. కొన్ని జిల్లాల్లో పంటలకు నీరు అందించలేక పంటను తగలబెట్టుతున్న పరిస్థితిఉంది. ఉపాధి హామీలో యాక్షన్‌ప్లాన్ తయారు చేసేటప్పుడు ఎంఇట్యాంక్‌లు ఫారం పాండ్ పనులు కచ్చితంగా చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలి.

-కె.రమణమూర్తి, హైదరాబాద్

### గెలుపెవరిదో?

రెండువేల ఇరవైనాలుగు సార్వత్రికఎన్నికలు ప్రారంభం నుంచి ప్రచార సంరంభం ఇంతింతై వటుడింతైన చందంగా జంఝామారుతమై ముందురోజు రాత్రిఒక్కసారి చల్లబడింది. ఎన్నికల రాత్రివరకు చాపకింద నీరులా అన్ని పార్టీలూ వాటి శక్తికొలది పని చేశాయి. ఎన్నికలు ప్రారంభమయ్యాయి.అన్ని వర్గాల శ్రమంతా ఇ.వి.యంలు నింపుకున్నాయి. ఇక్కడే ప్రశ్నలపరంపరలు ఉత్పన్నమవుతున్నాయి. నేకొకటిస్తానంటే నేను రెండిస్తానని స్వపక్ష విపక్షాల వాగ్దానాలు జోరందుకోవడమేగాని తగ్గేదేలేదన్న వారు. ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలనే యావతో తాత్కాలిక తాయిలాలే తప్ప ఉత్పత్తిరంగాలు ఊసెత్తే సన్నివేశాలు తక్కువయ్యాయి. ప్రజలూ,పాలకులూ దొందు దొందే. నేను ఇచ్చాను ప్రజలు మెచ్చి ఓటెందుకివ్వరని ఒకరంటే. నేను అంతకంటే ఎక్కువస్తానని చెప్పాను.

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురపల్లి

### మొబైల్ ఉచ్చులో పసిబిడ్డలు

ఎన్నికల్లో ఫోన్ ఇవ్వకుంటే అన్నం తినరేమో,గేమ్స్ పెట్టకపోతే ఏడుస్తారేమో అని తల్లిదండ్రులు పిల్లల్ని ఫోన్‌లకు బానిసల్ని చేస్తున్నారు.పిల్లలు స్కూల్ నుంచిరాగానే మొబైల్ పట్టుకోవడం చాలా మంది పిల్లల్లో చూస్తున్నాం. పిల్లల్ని ఫోన్ చూడకుండా ఆపలేకపోతున్నామని తల్లిదండ్రులు వాపోతున్నారు. సామాజిక మాధ్యమాలలో నిరంతరం గడుపుతూ, వారికి తెలియకుండానే పిల్లలఅశ్లీల వీడియోల వైపుమళ్లుతున్నారు. ముందుగా తల్లిదండ్రులు మొబైల్ వాడకం తగ్గిస్తే పిల్లల్ని వీటిబారిన పడకుండా కాపాడుకోవచ్చు. పిల్లల్ని గమనిస్తూ వారి మనసత్వాలను గుర్తించి సరిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులది. అలాగే పిల్లల పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యధోరణి ప్రదర్శించకూడదు. తల్లిదండ్రులు పిల్లలకు నేర్పేసంస్కారం వారిచ్చేఆస్తి, అంతస్తుల కన్నా ఎంతో విలువైనవని మరచిపోవద్దు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రమాదంలో పర్యావరణం

జీవకోటికి ప్రాణాధారమైన పర్యావరణం పెను ప్రమాదంలో పడి ఎన్నడూ లేనంతగా మానవాళికి సవాలుగా మారింది. వాతావరణవైపరీత్యాలలో గ్లోబల్‌వార్మింగ్ సమస్య ముఖ్యమైనది. వచ్చేసంవత్సరాల్లో ప్రపంచ నగరాల్లో వేడిపెరగవచ్చునన్నశాస్త్రవేత్తల హెచ్చరికలు ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. ఈ మార్పు ప్రజా రోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కామన్ స్కూల్ ఆశయం అంతేనా?

**పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా కామన్ స్కూల్ ఆశయాన్ని అమలు చేసే దిశగా, భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యసాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. మొన్నటివరకు కేజి టూ పిజి, నేడు ఇంటర్నేషనల్ స్కూల్ అంటూ పాలకులు మాట్లాడుతున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రీ ప్రైమరీలను ప్రారంభించి, ఉన్నత పాఠశాలలను మినీ గురుకులాలుగా మార్చి, ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకొని, కుల, మత, సామాజిక ఆర్థిక అసమానతలకు అతీతంగా అందరికీ నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటే కామన్ స్కూల్ కల కొంతవరకైనా నిజమయ్యే అవకాశం ఉంటుంది.**

పాకాల శంకర్ గౌడ్

ఓట్ల పండుగ వచ్చిందంటే చాలు మేధావి వర్గం ప్రజలకు ఏం ఇవ్వాల్సిన అవసరం లేదు. నాణ్యమైన విద్య, వైద్యం ఇస్తే చాలు అనే చర్చ చేస్తది. పాపం వారి మాటలు రాజకీయపార్టీలకు రుచించవనుకోండి. రాజకీయ పార్టీలు మాత్రం విద్య, వైద్యం తప్ప అన్ని ఫ్రీగా ఇస్తాం అన్నట్లుగా మాట్లాడుతాయి. జాతీయ విద్యా విధానం ప్రతిపాదించి పార్లమెంటులో ఆమోదించి, 60 యేళ్లు గడిచినా, అనేక మంది పాలకులు మారినా దేశంలో నేటికీ కామన్ స్కూల్ (కామన్ స్కూల్ ఎడ్యుకేషన్) అమలకు నోచుకోని హామీగా కలగానే మిగిలింది. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన మొదటి ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం కేజీ టు పీజీ అమలుకు నోచుకోవడం లేదు. కేవలం గురుకులాలను ప్రోత్సహిస్తూ మిగతా బడులను నిర్లక్ష్యం చేసింది. కలెక్టర్ పిల్లవాడైన కడుపేద పిల్లవాడైనా ఒకే బడిలో చదివేలా విద్యా విధానాన్ని రూపొందించి అమలు చేస్తామని నాడు హామీ ఇచ్చారు. విద్యారంగంలో ఉన్న వివిధ యాజమాన్యాలను ఒకే యాజమాన్యం కిందికి తీసుకువచ్చి కామన్ స్కూల్ సిస్టంగా ఏర్పాటు చేస్తామని చెప్పింది. ఒకే యాజమాన్యం ఒకే సిలబస్, అమీర్ నుండి గరీబ్ అందరూ చదువుకునే చదివే కామన్ స్కూల్ ఎడ్యుకేషన్. నేటి ప్రభుత్వం మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ పెడతామని, వాటిలో మంచి వసతులు కల్పించి, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్యను ఉచితంగా అందిస్తామని అంటుంది. విద్యారంగంలో కామన్ స్కూల్ ఆశయాన్ని మొట్టమొదటి సారిగా 1964-66లో ప్రస్తావించింది కొఠారి కమిషన్. దేశంలోని పాఠశాల విద్యారంగాన్ని, ఉన్నత విద్యారంగాన్ని పరిశీలించి తగిన సిఫారసులు చేయడం కొరకు నాటి యుజిసి ఛైర్మన్ డిఎస్ కొఠారి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది నాటి కేంద్ర ప్రభుత్వం. కొఠారి కమిషన్ ఏర్పడే నాటికి దేశవ్యాప్తంగా వివిధ యాజమాన్యాల కింద వివిధ రకాలుగా పాఠశాలలు నడపబడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థలు నడుపుతున్న పాఠశాలలు, ప్రైవేట్ ఏడెడ్ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థ నడుపుతున్న పాఠశాలలు, కొన్ని గుర్తింపు లేని పాఠశాలలున్నాయి.ప్రభుత్వ విద్యారంగ విస్తరణ కొరకు పాఠశాల సంఖ్యను పెంచడం కంటే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, ఆ ప్రాంత పాఠశాల విధానం మీద ఆధారపడి ఈ కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉండాలని కొఠారి కమిషన్ చెప్పింది. 1968లో మొదటి జాతీయ విద్యా విధానంలో 1986లో రెండవ విధానంలో, 1992లో సవరించిన సంస్కరణలో ఈ కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ పొందుపరచబడింది. 1986, 1992 విధాన ప్రకటనలను పార్లమెంటు కూడా ఆమోదించింది. ప్రపంచంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఏదో ఒకరూపంలో కామన్ స్కూల్ విధానం అమలులో ఉంది. సమాజంలో ధనవంతులకు, పేదవారికి మధ్య చదువుకున్న వారికి, చదువు రాని వారికి మధ్య వివిధ మతాల, కులాల మధ్య ఉన్న దూరం విద్యారంగాన్ని ప్రభావితం చేసిందని, ఈ విబేధాలు అంతరాల్లో చిక్కుకొని ప్రజలు విభజింపబడి ఉన్నారని, సామాజిక విభజన ఒక సాధారణ ప్రభుత్వ పాఠశాలను సమాజానికి దూరంగా ఉంచిందని కొఠారి కమిషన్ గ్రహించి,ప్రత్యామ్నాయంగా కామన్ స్కూల్ విధానాన్ని చూపింది. సామాజిక విభజనకు సంబంధించిన ప్రభావాలు పాఠశాల మీద పడకూడదని, పాఠశాల స్థానిక సమాజంతో సన్నిహితంగా కలిసిపోవాలని,



సామాజిక భాగస్వామ్యం పెరిగి జాతీయ అభివృద్ధికి ముఖ్యంగా సామాజిక సమగ్రతకు, జాతీయ సమగ్రతకు దోహదపడాలని కొఠారి కమిషన్ భావించింది. కామన్ స్కూల్ విధానంలో ప్రభుత్వ పాఠశాలలకు స్థానిక సంస్థల పాఠశాలకు మాత్రమే కాకుండా ప్రైవేట్ పాఠశాలలకు కూడాకొఠారి కమిషన్ చోటు కల్పించింది. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు మాదిరిగానే పనిచేస్తూ సేవా దృక్పథం కలిగి ఉండాలని భావించింది. ఆవాస ప్రాంత పాఠశాల విధానంలో ఒక పాఠశాలకు దాని ఆవాస ప్రాంతాన్ని గుర్తించి ఆ ప్రాంతంలో ఉన్న విద్యార్థులందరూ కుల, మత, జాతితో సంబంధం లేకుండా ఆర్థికస్థితిగతులతో సంబంధం లేకుండా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ఆవాస ప్రాంతంలో ఉన్నపాఠశాలలకు మాత్రమే వెళ్లాలి. సమాజంలోని ఉన్నత వర్గాలకు చెందినవారు కూడా ఆవాస ప్రాంతం పాఠశాలకు రావడం వలన వారికి సాధారణ విద్యార్థులతో జీవిత అనుభవాలను పంచుకునే అవకాశం కలుగుతుందని, కుల మత తత్వాలకు అతీతంగా ప్రజల్లో లౌకికతత్వం పెరుగుతుందని భావించింది. ఆర్థికంగా, సామాజికంగా పలుకుబడి కలిగిన వర్గాలకు చెందినవారు ఆవాస ప్రాంత పాఠశాలలకు రావడం వలన పలుకుబడిగల వర్గాలు కామన్ స్కూల్ మీద ఆవాస ప్రాంత పాఠశాలల మీద మొత్తంగా ప్రభుత్వ విద్యారంగం మీద ఆసక్తి కలిగి ఉంటాయని కమిషన్ అభిప్రాయపడింది. కామన్ స్కూల్‌విధానం విద్యారంగంలో ఒక విప్లవం వంటిదని సమాజంలో జరగవలసిన సామాజిక ఆర్థిక సంస్కృతిక విప్లవాలకి అదిబాట వేస్తుందని కొఠారి కమిషన్ భావించింది. ఈ కామన్ స్కూల్ లక్ష్య సాధన కోసం ప్రభుత్వాలకి కాల వ్యవధిని నిర్ణయించింది. దీర్ఘకాలికంగా 20 సంవత్సరాల కాలంలో కామన్‌స్కూళ్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలని భావించింది. ఆ గడువు 1986తో ముగిసిపోయింది. ఇప్పటికీ పాలకులు పట్టించుకున్న దాఖలాలులేవు. కుల మతాల పేరుతో గురుకులాలను ఏర్పరచి పసిప్రాయంలోనే కులమత బీజాలను బాలలో నాటుతున్నారు. విద్య వ్యాపారీకరణ,కార్పొరేటీకరణ 1980 దశకంలో ప్రారంభమైంది. 1990లో విద్యావ్యాపారం బాగా విస్తరించింది. నేడు విద్యారంగం ప్రైవేట్ కార్పొరేటివ్ శక్తుల కబంధహస్తాల్లో బంధీ అయి విలవిల్లాడుతుంది. దేశంలోని ప్రజలకు కామన్ స్కూల్ కలగానే మిగిలిపోయింది. నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం విద్యలో పెట్టిన పెట్టుబడులు మానవ వనరులు తయారు చేస్తాయని, అవి ప్రపంచ మార్కెట్‌లను అభివృద్ధిని పరుస్తాయని, నైపుణ్యవంతమైన ప్రపంచ స్థాయి విద్యార్థులను తయారు చేసే విధంగా రూపొందించబడింది. కామన్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు లేవు. భారతదేశపు భవిష్యత్తు తరగతి గదిలో రూపొందుతుందని కొఠారి కమిషన్ ఆశించింది. ఆ తరగతి గది కుల మతాలకతీతంగా, సామాజిక అసమానతలకతీతంగా రూపొంది జాతీయ సమగ్రతకు తోడ్పడుతుందని, లౌకికత్వాన్ని కలిగి ఉంటుందని కొఠారి కమిషన్ ఆశించింది. కమిషన్ ఏర్పడి 60 యేళ్లు గడిచినా కమిషన్ ఆశయ సాధనకు నాటి నుండి నేటి వరకు చిత్తశుద్ధితో కృషి చేసిన పాలకులు లేరు. స్వతంత్ర భారతంలో విద్యాకమిషన్లు ఏర్పాటు చేయడం కమిషన్ల ప్రతిపాదనలను పక్కన పెట్టడం జరుగుతూనే ఉంది. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా కామన్ స్కూల్ ఆశయాన్ని అమలు చేసే దిశగా, భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యసాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. మొన్నటివరకు కేజి టూ పిజి, నేడు ఇంటర్నేషనల్ స్కూల్ అంటూ పాలకులు మాట్లాడుతున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రీ ప్రైమరీలను ప్రారంభించి, ఉన్నత పాఠశాలలను మినీ గురుకులాలుగా మార్చి, ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకొని, కుల, మత, సామాజిక ఆర్థిక అసమానతలకు అతీతంగా అందరికీ నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటే కామన్ స్కూల్ కల కొంతవరకైనా నిజమయ్యే అవకాశం ఉంటుంది. •

# పటిష్ట చట్టాలతోనే జీవవైవిధ్య మనుగడ

సంపతి రమేష్

సకల జీవులకు ఆధారమైన భూమిపై జీవవైవిధ్యం ఒక సహజ ప్రక్రియ. జీవుల మధ్య భేదాన్నే జీవవైవిధ్యం అంటాం. ఇది జాతి, జన్యు, ఆవరణ, వ్యవస్థలపరంగా ఉంటుంది. ప్రకృతిలో కోట్లాది సంవత్సరాల క్రితం ప్రాణికోటి ఆవిర్భవించింది. ప్రపంచవ్యాప్తంగా 87 లక్షల మొక్కలు, జంతు జాతులున్నాయని శాస్త్రవేత్తల అంచనా. అందులో ఇప్పటివరకు 12 లక్షల జాతులను మాత్రమే గుర్తించారు. మానవుడు జీవులలో ఒక భాగం. అందుకే మానవునికి, జీవ వైవిధ్యానికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వలన సహజ వనరులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుంది. భూగోళం కాలుష్యానికి గురవుతుంది. మానవుడు అభివృద్ధి పేరుతో ప్రకృతిని అనేక రకాలుగా ధ్వంసం చేస్తున్నాడు. అడవులు నరకడం, రసాయన ఎరువుల వినియోగం, ఆకాశహర్మ్యాల నిర్మాణాలు, ఖనిజాల కోసం తవ్వడం లాంటి చర్యల ఫలితంగా అసంఖ్యాక జంతు, వృక్షజాతులు అంతరించిపోతున్నాయి. పచ్చిక బయలు, సముద్రతీరాలు, పగడపు దిబ్బలు, చిత్తడి నేలలు అతలాకుతలం అవుతున్నాయి. భూకంపాలు, వరదలు, సునామీలు లాంటి సహజ విపత్తులు జీవ వైవిధ్యానికి పెను సవాలుగా మారాయి. ఈ యేడాది నేపాల్ రాజధాని ఖాట్మండు పట్టణంలో జీవవైవిధ్యం పర్యావరణ వ్యవస్థ సేవలపై ఇంటర్ గవర్నమెంటల్ సైన్స్ పాలసీ ప్లాట్‌ఫామ్ (ఐపిబిఇఎస్) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హిందుకుస్ హిమాలయ పర్వత శ్రేణి గడిచిన వందేళ్లలో 70 శాతం జీవ వైవిధ్యాన్ని కోల్పోయిందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఈ పర్వత ప్రాంతం ఇండియా, అఫ్ఘానిస్థాన్, చైనా, భూటాన్, నేపాల్, మయన్మార్, బంగ్లాదేశ్‌లలో వ్యాపించి ఉంది. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, మితిమీరిన మానవ కార్యకలాపాలే దీనికి కారణమని పేర్కొన్నారు. కావున అక్కడి ప్రకృతి పునరుద్ధరణకు ప్రపంచ దేశాలు తక్షణం నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మరోవైపు ప్రపంచంలోని వలస జాతుల్లో ప్రతి ఐదింటిలో ఒకటి అంతర్థాన ముప్పును ఎదుర్కొంటున్నాయని, జాతుల సంఖ్య 44 శాతం తగ్గిపోయిందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం మానవుని కార్యకలాపాల వలన వన్యప్రాణుల ఆవాసాలు చెదిరి మానవ సమూహంలోకి ప్రవేశిస్తున్నాయి. 21వ శతాబ్దంలో పర్యావరణ విధ్వంసం, జీవజాతుల నష్టం పట్ల తీవ్ర ఆందోళన చెలరేగుతున్నది. ఈ నేపథ్యంలో యు.ఎస్ ఆధ్వర్యంలో 1992లో బ్రెజిల్లో జరిగిన ధరిత్రీ సదస్సు జీవ వైవిధ్య పరిరక్షణను నొక్కిచెప్పింది. తదుపరి 'కాప్' సమావేశాల్లో ఆధునిక జీవవైవిధ్య సవాళ్లను అధిగమించే దిశగా చర్చలు జరిగాయి. డిసెంబరు 22లో జరిగిన బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ చైనా, కెనడా దేశాల్లో ఉమ్మడిగా జరిగింది. ఇందులో 2030 నాటికి జీవవైవిధ్య నష్టాన్ని అరికట్టి, పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణకు (కున్మింగ్-మాంట్రియల్ గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్‌వర్క్'ను ప్రపంచ దేశాలు ఆమోదించాయి. ఇది గొప్ప మైలురాయిగా పేర్కొనవచ్చు. ఈ ఫ్రేమ్‌వర్క్‌ను భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రం మొదటగా ఆమోదించడం అభినందనీయం. జీవ వైవిధ్యాన్ని జాతీయ సంపదగా భావించాలి. జీవ వైవిధ్య చట్టాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలి. అంతిమంగా మానవుడు ప్రకృతి విధ్వంసానికి స్వస్తిచెప్పి, జీవ వైవిధ్య రక్షణకు పాటుపడాలి. •

# అతడి మరణమే అన్ని సమస్యలకు పరిష్కారమా!



రవికాంత్ నూతలపాటి

బలవంతుడు నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా? బలవంతమైన సర్పము చలి చీమల చేత చిక్కి చావదే సుమతీ! రాజు ఎంత పెద్దవాడైనను తను తీసుకునే నిర్ణయాలపైనే ఆ రాజ్యం, ఆ రాజ్య ప్రజల భవిష్యత్తు ఆధారపడేది.కాలక్రమేణా రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. కానీ అదే రాచరికం కొత్తపుంతలు తొక్కుతూ ప్రజాస్వామ్య ముసుగులో రాజకీయ అవతారమెత్తింది. ప్రపంచంలో పెక్కు దేశాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలన చేస్తున్నారు. కానీ కొన్ని దేశాలు మాత్రం ప్రజాస్వామ్య ముసుగులో మతపరమైన కఠిన చట్టాలు, మతాధికారుల పాలనలో ఉన్నాయి. ఈ పరిపాలనను వారు దైవపరిపాలన అంటారు. ఇందులో వాటికన్‌సిటీ, సౌదీ అరేబియా (ఇది రాచరికం), ఇరాన్ (ఇది అధ్యక్ష, మతాధికారుల ప్రజాస్వామ్యం)లు ఉన్నాయి. దాదాపు పదివేల సంవత్సరాల నాటి సుదీర్ఘ చరిత్ర కలిగిన ఇరాన్ ప్రపంచంలోని అతి పురాతన దేశాలలో ఒకటి. ప్రాచీనకాలం నుండి చరిత్రలో నిలిచిన ఈదేశం ఆధునిక కాలంలో మాత్రం హింసాత్మక ఘటనలు చాలా చవిచూసుకున్నాయి. 1979 నుండి ఇరాన్‌లో మత చట్టాలను అడ్డుపెట్టుకుని మానవ హక్కుల్ని మంటగలిపారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉరిశిక్షలు అమలు పరిచే దేశంగా కూడా రికార్డుల్లో కెక్కింది. ప్రపంచ వ్యాప్తంగా చమురు, గ్యాస్ ఉత్పత్తిలో ముందున్న ఇరాన్ తన సొంత మిలిటరీ, గూఢచారా సంస్థలను ఉపయోగించి ఉగ్రవాద కార్యకలాపాలను 1979 నుండి ప్రపంచవ్యాప్తంగా 35పైగా దేశాల్లో కుట్రలు, హత్యలు బాంబుదాడులను తన ప్రధాన భాగస్వామి లెబనీస్ హిజ్బుల్లా ద్వారా చేయిస్తుంది. వందల కొద్దీ ఉగ్రవాద సంస్థలకు కోట్ల డబ్బు, ఆయుధాలు అంది స్తుంది ఇరాన్ ప్రభుత్వం. దానికితోడు అంతర్గత హింసకు అమాయకులు బలైపోతున్నారు. జూన్ 2021 అధ్యక్ష ఎన్నికల్లో రైసీ 18మిలియన్లకుపైగా అక్రమ బెదిరింపు ఓట్లను సాధించి ఆ దేశ సుప్రీం లీడర్ అండదండలతో ఇరాన్13వ అధ్యక్షుడయ్యారు. రైసీ 1960లో మషాద్‌లో జన్మించారు. కేవలం ప్రాథమిక విద్యను మాత్రమే అభ్యసించిన ఆయన తరువాత షరీయా చట్టాన్ని పఠించి సుప్రీంలీడర్ ఆశీర్వాదంతో అతను కరాజ్ జిల్లా అటార్నీగా, డిప్యూటీ ప్రాసిక్యూటర్‌గా, డిప్యూటీగా పనిచేశారు. జనరల్ ఇన్‌స్పెక్షన్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇరాన్ అధిపతిగా, న్యాయ వ్యవస్థ మొదటి డిప్యూటీగా, ఇరాన్ అటార్నీ జనరల్‌గా కూడా పనిచేశాడు. మార్చి 2016లో రైసీని అస్తాన్ ఖుద్స్ రజావి సంరక్షకుడిగా నియమించారు. మార్చి 7, 2019న ఇరాన్ సుప్రీం లీటర్ అయతుల్లా ఖమేనీ ఆదేశాల మేరకు రైసీ న్యాయవ్యవస్థకు అధిపతిఅయ్యి 2021లో దేశం అధ్యక్షుడు అయ్యారు. 1988లో టెహ్రాన్ సమీపంలోని ఎవిన్, గోహర్‌దష్ట్ జైళ్లలో ఉన్న 30వేలమంది రాజకీయ అసమ్మతి వాదులను రహస్యంగా, చట్టవిరుద్ధంగా ఉరితీసిన 'డెత్ కమిషన్' లో ఇబ్రహీం రైసీ ముఖ్య సభ్యుడు. 2021లో రైసీ అధ్యక్ష పదవిని చేపట్టిన వెంటనే ఇరాన్ ప్రజల అణచివేత విధానాలు తీవ్రమయ్యాయి. ఉరిశిక్షల అమలు భయం



కరంగా పెరిగాయి. రాజకీయ నాయకులపై అణచివేత విస్తారంగా వ్యాపించింది. 2022 లోనే 22 మంది మహిళలు, ఎనిమిది మంది బాలబాలికలు సహా 582మందికి మరణ శిక్ష విధించి నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇది 2021వ సంవత్సరంకన్నా ఎక్కువ. రైసీ ఇరాన్‌లో కఠినమైన నియంత్రణను ఏకీకృతం చేయడా నికి అడుగులు వేశారు. సుప్రీం లీడర్ నుండి పార్లమెంటు (ఆర్మీ) (నిఘా) వరకు రైసీ హస్తగతం చేసుకున్నారు.ఈ విధానంతో ఇరాన్‌లోని సంస్కరణవాదులు, మితవాదుల భవిష్యత్తు అగమ్యగోచరం అయింది. రైసీ పాలనపూర్తిగా క్రూరత్వం దిశలో పయనిస్తోంది.అందుకు ఉదాహరణ ఇరాన్ క్రూరమైన హిజాబ్ చట్టాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన మహసా అమిని అనే మహిళ పోలీసు కస్టడీలో మరణించిన తర్వాత ఇది స్పష్టంగా కనిపించింది.అమిని మరణాన్ని నిరసిస్తూ వేలాదిమంది ప్రజలు వీధు ల్లోకి వచ్చారు. అప్పుడు రైసీ అణచివేత ప్రపంచానికి తెలి సింది. ముఖ్యంగా ప్రభుత్వ వ్యతిరేకుల హత్యలు, జైలుశిక్ష,బలవంతపు అదృశ్యం, హింస, అత్యా చారం, లైంగికహింస వంటి నేరాలను ప్రోత్సహించడం. సిరియాలో సాయుధ పోరాటంలో ప్రభుత్వ బలగాలకు ఇరాన్ సైనిక సహాయాన్ని అందించడం, ఇరాన్ రష్యాకు డ్రోన్‌లను అందించడం, ఇజ్రాయెల్‌పై హమాస్, ఇతర పాలస్తీనా సాయుధ గ్రూపు లు జరిపిన దాడిలో ప్రమేయం, భావవ్యక్తీకరణ, స్వేచ్ఛ నియంత్రణ, నిరసనల సమయంలో ఇంటర్నెట్ , మొబైల్ ఫోన్‌నెట్‌వర్క్‌లకు అంతరాయం. మీడియా శాటిలైట్ టెలి విజన్ ఛానెల్‌లను సెన్సార్, యూట్యూబ్ సహా మొబైల్ యాప్‌లు, సోషల్‌మీడియా ప్లాట్‌ఫారమ్‌లను బ్లాక్ చేయ డం, దేశవ్యాప్తంగా సామూహిక నిరసనలను నివారించడం, ఏకపక్ష నిర్బంధం,అన్యాయమైన ప్రాసి క్యూషన్, విద్యలేదా ఉద్యోగాల నుండి సస్పెన్షన్ లేదా బహిష్కరణకు గురవ్వ టం, నిరసనకారులు, మహిళలు పాత్రికేయులు, నటులు, సంగీతకారులు, రచయితలు, విద్యావేత్తలు, విశ్వ విద్యాలయ విద్యార్థులు, మానవ హక్కుల రక్షకులు, మహిళా హక్కుల కార్యకర్తలు, మరణశిక్ష వ్యతిరేక ప్రచారకులు, న్యాయవాదు లు అక్రమ హత్యలకు గురవుతున్నారు. ఇజ్రాయెల్‌కి నలు వైపులా దాడులకు నాంది ఇరాన్ దేశం అని గుర్తించి అనేక సార్లు దాడులు జరిపిన నేపథ్యంలో బుద్ధి మార్చని ఇరాన్‌ని నిలువరించడానికి మొసాద్ ప్రమేయమే నని ప్రపంచం కోడై కూస్తోంది. ఒక దేశ అధ్యక్షుడుని నిలువరించడం అంటే మామూలు విషయం కాదు. ఆయన ప్రయాణించిన బెల్ 212 అమెరికా రకానికి చెందిన హెలికాప్టర్‌పై అత్యాధుని కమైన స్పేస్‌లేజర్ వెపన్‌తో దాడిజరిగి ఉండొచ్చనే అను మానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అలాంటి అంతుచిక్కని మిస్టరీలా ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదం జరి గింది. కొందరి మేధావుల విశ్లేషణలో మొసాద్ ఏజెంట్ అధ్యక్షుడి హెలికాప్టర్ పైలట్‌గా వ్యవహరించారని నానుడి. అందుకు అనుమానం ఏమంటే ఎస్కార్ట్ హెలికాప్టర్‌లు రెండు సురక్షితంగా ల్యాండ్ అయ్యిఅధ్యక్షుడు హెలికాప్టర్ ల్యాండ్ అవ్వకపోవడం ప్రధాన కారణం. మరో పక్క రైసీ ప్రజావ్యతిరేక విధానాలకు దేశ అంతర్గత ముఖ్య నాయకుల వ్యతిరేక ముప్పు ఉన్నదని, భవిష్యత్తు ఇరాన్ సుప్రీం లీడర్ కూడా ఇబ్రహీం రైసీ (ప్రస్తుత సుప్రీం లీడర్ కుమారుడు కాకుండా)అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని రైసీ పోకడలు గిట్టని ప్రభుత్వ పెద్దల చర్యలుగా అనుమానం. ఇబ్రహీం రైసీ బలహీనమైన నిర్ణయాలు, తప్పుడు ప్రసంగా లు, వారసత్వం కోసం (సుప్రీం లీడర్ కోసం) నియంతృత్వ పోకడలు, అధికార దుర్వినియోగం, ఆర్థిక వ్యవస్థ అవినీతి మయం వలన మూడేళ్లలో ఆర్థిక గణాంకాలు చాలా కనిష్టస్థాయికి చేరుకున్నాయి. దేశవ్యాప్తంగా తీవ్రమైన నిరసనలు, సమ్మెలు, ప్రధానంగా 2022 విప్లవాత్మక తిరుగుబాటు రైసీపదవీకాలంలో సంభవించింది. మే 19, 2024న రైసీ 'సుప్రీం లీడర్' కావాలనే అంతిమ కలను సాకారం చేసుకో కుండానే మరణించాడు. ఆ మరణం పట్ల ఆ దేశవ్యాప్తంగా ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. •

# ఐదు విడతల్లో ఇప్పటికే 310 సీట్లు ఖాయం

## సంబల్‌పూర్ ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**సంబల్‌పూర్(ఒడిశా)మే 21:** సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటివరకూ జరిగిన ఐదు విడతల ఎన్నికల్లో బిజెపికి 370 సీట్లు రావడం ఖాయమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.ఎన్డీయే కూటమికి మొత్తంగా 400 సీట్లు రావడం కూడా తథ్యం అని స్పష్టంచేసారు. ఒడిశాలోని సంబల్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలోపాల్గొన్న అమిత్‌షా ఒడిశాలోని బాబూరాజ్ ప్రభుత్వాన్ని దించేయాలని బిజెపి ప్రభుత్వంరావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కేంద్రంలో కూడా బిజెపి ఉన్నందువల్లనే బిజెపి రాష్ట్రంలోకూడా గెలిస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు కోరుతున్నారని అన్నారు. కేంద్రమంత్రి ధర్మేంప్రధాన్ పోటీచేస్తున్న సంబల్‌పూర్‌స్థానంలో అమిత్‌షా మాట్లాడుతూ ఒడిశాల్లో ఈసారి కమలం వికసిస్తుందని అన్నారు. ఐదో దశ ఎన్నికలు పూర్తయిన తర్వాత బిజెపి ఇప్పటికే 310 స్థానాలు గెలుచుకుందని మిగిలిన 90స్థానాలు ఇకపై జరిగే రెండువిడతల పోలింగ్‌లో వచ్చేస్తాయని భరోసా ఇచ్చారు. ఒడిశా రాష్ట్రాన్ని కేవలం కొందరు అధికారులు మాత్రమే పాలిస్తున్నారని విమర్శించిన అమిత్‌షా ఈ ఎన్నికలతో ఒడిశాలో బాబూరాజ్ ప్రభుత్వం పని ముగుస్తుందని అన్నారు. ఒడిశా ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను బిజెడి ప్రభుత్వం అవమానిస్తోందని ఆరోపించారు. భాషా సంస్కృతి విస్మరించిన ప్రభుత్వాలకు కాలం చెల్లిందని అమిత్‌షా గుర్తుచేసారు. ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఈ ఈ రాష్ట్రానికి యువకుడు, శక్తివంతుడయిన ఒడియా భూమిపుత్రుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఒడిశాల్లో నవీన్ బాబు రాష్ట్రంలో బాబూషాహిని కొనసాగిస్తున్నారని, ఒడిశా ప్రజల హుందాతనాన్ని కూడా అవమానిస్తున్నారన్నారు. ఒడిశా సంస్కృతి పరిరక్షణ, శరవేగంగా అభివృద్ధికోసం బిజెపనిని ఎన్నుకోవాలని కోరిన అమిత్‌షా ఉత్కళ భూమిని ఒడియా భూమి పుత్రడే పాలించాలని, ఒకతమిళ్‌బాబు కాదని బిజెపికి ఓటువేస్తే ఉత్కళపుత్రుడే సీఎం అవుతాడని షా భరోసా ఇచ్చారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం అయిన జగన్నాథ దేవాలయాన్ని వాణిజ్యీకరణ చేస్తోందని, మఠాలు, దేవాలయాలన్నింటినీ చెరిపేసోస్తుందని, దేవాలయంలోని నాలుగు ద్వారాలను కూడా ప్రజలకోసం తెరవాలని షా గుర్తుచేసారు. ప్రపంచ ప్రఖ్యాతిచెందిన జగన్నాథ రథయాత్రనిర్వహణలో కూడా కుట్ర ఉన్నదని అన్నారు. రాష్ట్రంలోని ఖనిజవనరులను ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ లూటీచేస్తున్నారని ఒడిశాల్లో సుంపన్నమైన ఖనిజవనరులు న్నప్పటికీ రాష్ట్రవనరులను పరిరక్షించే ముఖ్యమంత్రి ఇక్కడలేరని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే సంబల్‌పూర్‌లో 500 పడకల ఆసుపత్రి, ఒక వైద్యకళాశాలను నిర్మిస్తుందని, కెండు బీడీ కార్మికులకు పింఛను వసతి కల్పిస్తామని అన్నారు.



## కోర్టు ఉత్తర్వులు లేకుండానే విపక్ష నేతలను జైలులో పెడుతున్నారు

### మోడీపై కేజ్రీవాల్ ధ్వజం


**జెంషెడ్‌పూర్, మే 21:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్‌ను ఏ కోర్టు దోషిగా నిర్ధారించకపోయినా ఆయనను జైలులో ఎందుకు ఉంచారని ఢిల్లీ సిఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మోడీ సర్కారును నిలదీశారు. దర్యాప్తు జరుగుతున్న సమయంలో సోరెన్‌ను నిర్బంధించారని అన్నారు. ఇది మోడీ గూండాగిరీ కాదా అని ప్రశ్నించారు. జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో సోమవారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన ర్యాలీని ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడారు. తనకు వ్యతిరేకంగా ఏ కోర్టు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోయినా తనను జైలుపాలు చేశారని మండిపడ్డారు. రేపు మరొకరు ఎవరైనా జైలులో పెట్టవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. జార్ఖండ్‌లోని మొత్తం 14 స్థానాలనూ విపక్ష ఇండియా కూటమి గెలుచుకుటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక జంషెడ్‌పూర్‌లో సభ ముగిసిన తర్వాత సభాస్థలిలో ఏర్పాటు చేసిన డ్రమ్స్‌ను కేజ్రీవాల్ మోగించారు.

## పోస్టల్ బ్యాలట్ అంశంలో జోక్యానికి 'సుప్రీం' నిరాకరణ



**న్యూఢిల్లీ, మే 21:** పోస్టల్ బ్యాలెట్ జారీ అంశంలో ఛత్తీస్‌గడ్ హైకోర్టు ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తిరస్కరించింది.పోస్టల్ బ్యాలెట్ జారీ అంశంలో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. కదలేని స్థితిలో ఉన్న తనకు లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు గాను పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని 78 ఏళ్ల మహిళ అభ్యర్థించారు. తొలుత ఛత్తీస్ గఢ్ హైకోర్టును ఆశ్రయించగా.. ఆమె అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి న్యాయస్థానం ఆదేశించింది. అయితే, ఆమె శారీరక వైకల్యం 40 శాతంగా ఉందన్న వైద్యుల ధ్రువీకరణ పత్రం ప్రకారం పోస్టల్ బ్యాలెట్ మంజూరుకు అర్హురాలు కాదని రిటర్నింగ్ అధికారి ఆ అభ్యర్థనను మే 1న తిరస్కరించారు. ఆమె మళ్లీ హైకోర్టు వెళ్లగా.. ధర్మాసనం ఈ నెల 6న పిటిషన్‌ను తిరస్కరించింది. ఆమె ఓటు వేయాల్సిన బిలాస్‌పుర్ నియోజకవర్గ పోలింగ్ 7న ముగుస్తున్నందున 24 గంటల వ్యవధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ సాధ్యం కాదని పేర్కొంది. దీనిని ఆమె సుప్రీం కోర్టులో సవాల్ చేయగా జస్టిస్ బేలా ఎం త్రివేది,జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం శారీరక వైకల్యధ్రు వీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని తెలిపింది. సంబంధిత నియోజక వర్గంలో పోలింగ్ తేదీ కూడాముగిసిన తర్వాత ఈ పిటిషన్ విచారణార్హత లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగు తుందని, ఈలోగా పోస్టర్ బ్యాలెట్‌ను వినియో గించుకోవచ్చని పిటిషన్ తరఫు న్యాయవాది తెలిపినా ధర్మాసం సమ్మతించలేదు.

## డీప్‌ఫేక్ ఫొటోలపై కేంద్రం వీడియో




**న్యూఢిల్లీ, మే 21:** ఈ సాంకేతిక యుగంలో మానవాళి సాధించిన గొప్ప విజయాల్లో ఒకటైన కృత్రిమ మేధ అంతేస్థాయిలో ప్రమాదకరమైనది కూడా. ఎఐతో ఎన్నో ప్రయోజనాలున్నా కొందరు ఈ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్నారు. ముఖ్యంగా డీప్‌ఫేక్ వీడియోలు, ఫొటోల వల్ల ఎన్నో రంగాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. మనదేశంలోను ఈ డీప్‌ఫేక్ వ్యాప్తి కలవరపెడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇలాంటి నకిలీలను గుర్తించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో తాజాగా ఓ వీడియో విడుదల చేసింది. ఎలాంటి టెక్నాలజీ అవసరం లేకుండా కేవలం చిన్న చిన్న అంశాలను ఉపయోగించి ఎఐతో సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలను గుర్తించవచ్చని చెబుతోంది. క్షుణ్ణంగా గమనిస్తే వాస్తవ దూరంగా ఉండే చిత్రాలు, వింత వింత లైటింగ్, నీడలు, చిత్రాల్లో అసమానతలు తదితర తప్పులను మనం గుర్తుపట్టవచ్చని తెలిపింది. ఈ వీడియోలో ఇం దుకు సంబంధించిన ఒక్కో అంశాన్ని సునిశితంగా వివరించింది. ఉదాహరణకు ఎఐతో సృష్టించిన నకిలీ ఫొటోలో మనుషుల శరీరతీరు వాస్తవానికి విరుద్ధంగా ఉంటుంది. లేదా చేతివేళ్లు,కాలివేళ్లు అసహజంగా కనిపిస్తాయని వీడియోలో పేర్కొంది. ఇక,ఎడిట్ చేసే ఫొటోల్లో నీడలు తేడాగా ఉంటాయని తెలిపింది. వీటిని పరిశీలిస్తే ఏది వాస్తవమో, ఏది నకిలీనో కనిపెట్ట వచ్చని సూచించింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇటీవల కొందరు సినీతారల డీప్‌ఫేక్ వీడియోలు కలకలం రేపిన విషయం తెలిసిందే. దీంతో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం నకిలీలను అడ్డుకునేందుకు కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తామని తెలిపింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత దీనిపై చట్టం తీసుకొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## కాంగ్రెస్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు

### ప్రధాని మోడీపై ఖర్గే ధ్వజం

**చత్తీస్‌గఢ్, మే 21:** బిజెపి పదేళ్ల హయాంలో చేపట్టిన పనుల గురించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడటం లేదని, ఆయన కాంగ్రెస్ పార్టీని దూషించడమే పనిగా పెట్టుకున్నారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్గే సోమవారం చండీగఢ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.హర్యానా సంపన్నరాష్ట్రమైనప్పటికీ ఇక్కడ నిరుద్యోగం, ధర మంటతో ప్రజలు సతమతమవుతున్నార న్నారు. ఇక్కడి ప్రభుత్వం వద్ద వనరులు అపారంగా ఉన్నా రాష్ట్రం అప్పుల్లో మునిగిపోయిందని ప్రజలు మాట్లాడుతున్న పరిస్థితి నెలకొందని చెప్పారు. అభివృద్ధి బాటలో నడవడాన్ని హర్యానా ప్రభుత్వం విస్మరించిందని విపక్షాలపై బురదచల్లటంతోనే కాషాయ పాలకులు సమయం వృధా చేస్తున్నారని ఖర్గే మండపడ్డారు.

## బారాత్‌ను అడ్డగించి నవవధువును కిడ్నాప్‌చేసిన దుండగులు

### గుజరాత్‌లోని దహోద్‌లో సంచలనం కలిగించిన సంఘటన



**దహోద్(గుజరాత్), మే 21:** పెళ్లి వేడుకల్లో మునిగిపోయి వైభవంగా పెళ్లి తంతు ముగిసి ఊరేగింపుగా వస్తున్న వధూవరులను సాయుధ దుండగులు అడ్డగించి కారులో ఉన్న నవవధువును బయటకు లాగి అపహరించుకుని పోయిన ఉదంతం రాష్ట్రంలో సంచలనం కలిగించింది. గుజరాత్‌లోని దహోద్‌జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటనతో వధూవరుల తల్లి తండ్రులు తల్లడిల్లిపోతున్నారు. వరుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదుచేసి ఇప్పటివరకూ నలుగురు అనుమానితులను అరెస్టు చేసారు. వధువూ ఆచూకీ మాత్రం లభించలేదు. ఆమె ఎక్కడుందో తెలుసుకోడానికి ఎనిమిది పోలీస్ బృందాలను అధికారులు ఏర్పాటు చేసారు. పోలీసుల కథనం ప్రకారం దహోద్ జిల్లా నవగామ్ సమీపంలోని భటివాడకు చెందిన రోహిత్ అమలియార్(23) అనే యువకుడికి సల్పాద ప్రాంతానికి చెందిన 22 ఏళ్ల ఉష అనే అమ్మాయితో ఆదివారం రాత్రి వివాహం జరిగింది. అదేరోజు రాత్రి వధూవరులు ఊరేగింపుగా గ్రామానికి బయలుదేరారు. బారాత్ నవగామ్‌కు చేరుకోగానే సాయుధులైన 15 మంది ద్విచక్రవాహనాలతో వచ్చి ఊరేగింపునుఅడ్డుకున్నారు. బెదిరించి వధూవరులు ఉన్న కారు డోర్లు బలవంతంగా తెరిచి ఆపై నవవధువును ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై రోహిత్ పోలీసులకు ఫిర్యాదుచేసి ఐదుగురు అనుమానితులపేర్లు చెప్పాడు. మహేశ్‌భూరియా, నీలేశ్‌భాభోర్, నరేశ్ భాభోర్, శైలేష్ మావీ,జిందేద్ర భాభోర్ తోపాటు మరోపది మందికూడా కిడ్నాప్‌లో పాల్గొన్నట్లు వెల్లడించాడు. ప్రధాన నిందితుడిగా మహేశ్‌భూరియాను గుర్తించామని దహోద్ డిఎస్‌పి జగదీశ్‌సింగ్ భండారి తెలిపారు. నిందితులు నవ వధువు దూరపు బంధువులని మహేశ్ కజిన్ ఒకరు ఉష కుటుంబానికిచెందిన వ్యక్తిని పెళ్లిచేసుకున్నారని కిడ్నాప్‌చేసిన వధువును నిందితుడు మధ్యప్రదేశ్‌కు తీసుకెళ్లినట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతం మధ్యప్రదేశ్ సరిహద్దుకు సమీపంగా ఉండటంతో అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిందితులను పట్టుకునేందుకు 8 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



## గాల్లో కల్లోలం సృష్టించిన సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానం

## ఒకరు మృతి, 30 మందికి గాయాలు

**న్యూఢిల్లీ, మే 21:** సింగపూర్‌ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777 ఎస్క్యూ321 విమానం గాల్లో అల్లకల్లోలానికి గురికావడంతో ప్రయాణీకులు ప్రాణభయంలో అల్లాడిపోయారు. ప్రయాణీకుల్లో ఒకరుమృతి చెందగా మరికొంతమందికి గాయాలయ్యాయి. సింగపూర్ ఎయి ర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం లండన్‌లోని హీత్రో ఎయిర్‌పోర్టునుంచి సింగపూర్‌కు బయలుదేరింది. విమానంలో 211 మంది ప్రయా ణీకులు, 18 మంది సింగపూర్ ఎయిర్‌లైన్స్ సిబ్బందితోకలిసి 229మందితో గాల్లోకి ఎగిరింది. ఈ క్రమంలోనే ఆ సింగపూర్ ఎయిర్ లైన్స్ విమానంతీవ్ర కుదుపులకు లోనైంది. ఈ ఘటనలో ఆవిమానంలో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికుడు అక్కడికక్కడే చనిపోయినట్లు సింగపూర్ ఎయిర్‌లైన్స్ వర్గాలు ధృవీకరిం చాయి. ఇక ఇదే ఘటనలో మరో 30 మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలుఅయినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు చాలా అరుదు అని సింగపూర్ ఎయిర్‌లైన్స్ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనతో అలర్ట్ అయిన ఆ విమాన పైలట్ విమానాన్ని దారిమళ్లించాడు.థాయిలాండ్ బ్యాంకాక్‌లోని సువర్ణభూమి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో మంగళవారంమధ్యాహ్నం 3.45 గంటలకు ల్యాండ్‌చేసారు. విమానంలో ఒక ప్రయాణీకుడు చనిపోగా 30 మందికి గాయాలు అయినట్లు వెల్లడించింది. ప్రస్తుతం విమాన ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకులు ఎయిర్ లైన్స్ సిబ్బందికి సాధ్యమైనంత సాయం అందించడమే ప్రాధాన్యమని ఎయిర్‌లైన్స్ వెల్ల డించింది. అన్ని రకాలుగా అండగా నిలిచేందుకు తమ బృందాలను బ్యాంకాక్‌కు పంపిస్తున్నట్లు తెలిపింది.

## రైసీ మృతిలో ఖొమైనీ కొడుకు హస్తం!



**న్యూఢిల్లీ, మే 21:** బెల్ 212 హెలికాప్టర్ కూలి ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణించడంపై పలు రకాల ప్రచారాలు మొదలయ్యాయి. వారసత్వ పోరు కూడా రైసీ మరణం వెనుక ఉన్నట్లు ఆన్‌లైన్ కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అంతేకాదు అత్యాధునిక లేజర్‌బీమ్‌ను అంతరిక్షం నుంచి ప్రయోగించి ఆయన హెలికాప్టర్‌ను కూల్చి వేసి ఉండవచ్చని మరికొందరు అంచనావేస్తున్నారు. ఇక దర్యాప్తు బృందం మాత్రం ఈ ఘటనపై ఎక్కువ వివరాలను పంచుకోలేదు. ప్రస్తుతం ఇరాన్ సుప్రీం లీడర్‌గా అలీ ఖొమైనీ వ్యవహరిస్తున్నారు. ఆయన తర్వాత రైసీ ఆ స్థానాన్ని ఆక్రమించవచ్చనే ప్రచారం నిన్నటి వరకు జరిగింది. వాస్తవానికి ఖొమైనీ కుమారుడు ముజ్తబా కూడా ఈ కుర్చీ కోసం పోటీ పడుతున్న వారిలో ఉన్నారు. ఈ విషయంపై అమెరికా విదేశాంగశాఖ మాజీ సలహాదారు గాబ్రియన్ నోర్నహ ఎక్స్‌లో పోస్టు చేస్తూ రైసీ మరణంతో ఖొమైనీ వారసత్వం ఆయన కుమారుడైన ముజ్తబాకు దక్కడం ఖాయం అని పేర్కొన్నారు. రైసీ ముజ్తబా మధ్య ఎప్పటి నుంచో పోటీ నెలకొందని వెల్లడించారు. తాజాగా ఖొమైనీ ఇరాన్ ప్రజలను ఆందోళన చెందవద్దని చెప్పడానికి కూడా వారి అనుమానాలు దూరం చేయడానికే అనిపిస్తోందన్నారు. ప్రస్తుతం ఖొమైనీ వయసు 85 ఏళ్లు. ఇక రైసీ స్థానంలో తాత్కాలిక బాధ్యతలు తీసుకొన్న మహమ్మద్ ముఖ్‌బెర్ మరో 50 రోజులు ఆ పదవిలో కొనసాగనున్నారు. అంతరిక్ష లేజర్ ఆయుధాన్ని వాడి రైసీ హెలికాప్టర్‌ను కూల్చేసి ఉండవచ్చనే మరో ప్రచారం జోరుగా ఉంది. ఇప్పటికే పలు దేశాలు ఇటువంటి ఆయుధాలను వాడుతుండటంతో ఈ కుట్రకోణాన్ని కూడా నెటిజన్లు నమ్ముతున్నారు. మరోవైపు ఇరాన్ ప్రభుత్వం మాత్రం ఇటువంటి దాడి ఏదీ జరగలేదని అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇరాన్ అణుశాస్త్రవేత్త మొహసీన్ ఫక్రిజాద హత్యలో ఇజ్రాయెల్ అత్యాధునిక రోబోలను వాడినట్లు తేలింది. ఇక అంతకుముందు అణు కేంద్రంలో పరికరాల ధ్వంసంలో కూడా ఇజ్రాయెల్ ఇదే విధంగా వ్యవహరించింది. ఈ నేపథ్యంలో తాజాగా రైసీ మరణంలో కూడా అటువంటి ఆయుధాలను వినియోగించి ఉండవచ్చనంటున్నారు. ఇక విదేశాంగ శాఖ మాజీ మంత్రి మహమ్మద్ జావెద్ జారిఫ్ మాత్రం అమెరికానే ఈ మరణానికి కారణమని పేర్కొన్నారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం రోహ్‌తక్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా

## నోరు జారి ఇరకాటంలో పడిన బిజెపి నేత



**ఢిల్లీ,మే 21:**బీజేపీ సీనియర్ నేత నోరుజారి ఇరకాటంలో పడ్డారు. తాను చేసిన పొరపాటుకు ప్రతిగా ఉపవాసం చేస్తానని చెప్పారు. ఒడిశాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ నేత సంబిత్ పాత్ర చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అది అనుకోకుండా జరిగిందని, దానికి ప్రాయశ్చిత్తంగా ఉపవాసం చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా వీడియో సందేశం విడుదల చేశారు. 'నేను చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. ప్రధాని మోడీ రోడ్‌షో తర్వాత పలు మీడియా ఛానెళ్లతో మాట్లాడాను. అన్ని చోట్ల మోడీ. పూరీ జగన్నాథుడికి పరమ భక్తుడు అని చెప్పారు. కానీ మరోచోట మాట్లాడుతూ అందుకు విరుద్ధంగా స్పందించారు. అది అనుకోకుండా జరిగిన తప్పు. కానీ ఇది కొందరిని బాధించి ఉంటుంది.దేవుడు కూడా బీజేపీ నేత వ్యాఖ్యలపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్రంగా స్పందించారు. 'జగన్నాథుడు విశ్వానికి ప్రభువు. ఆయన వ్యాఖ్యలు కోట్లాది మంది భక్తులు మనోభావాలను దెబ్బతీసింది' అంటూ ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇతర ప్రతిపక్షనేతలు కూడా సంబిత్‌పై మండిపడ్డారు.అనుకోకుండా చేసిన తప్పుల్ని క్షమిస్తాడు. నోరు జారినందుకు ప్రాయశ్చిత్తంగా ఉపవాసం చేయాలని నిర్ణయించుకున్నాను' అంటూ సంబిత్ పాత్ర వివరణ ఇచ్చారు.

## 'కనీసం ఓటు వేయాలనిపించలేదా' ఎంపికి బిజెపి షోకాజ్ నోటీసులు



**న్యూఢిల్లీ,మే 21:**బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోలేదు. దీంతో బీజేపీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రి, తమ పార్టీ ఎంపీ జయంత్ సిన్హా తీరుపై బీజేపీ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గత కొన్ని రోజులుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న ఆయన.. తాజా ఎన్నికల్లో ఓటు హక్కు కూడా వినియోగించుకోవడంపై ఆగ్రహించింది. దీంతో చర్యలకు ఉపక్రమించింది. షోకాజ్ నోటీసులు జారీ చేసింది.'హజారీబాగ్ లోక్‌సభ స్థానం అభ్యర్థిగా మనీశ్ జైస్వాల్‌ను ప్రకటించినప్పటి నుంచి మీరు పార్టీ సంస్థాగత కార్యాచరణ, ఎన్నికల ప్రచారంపై ఆసక్తి కనబర్చడం లేదు. కనీసం ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన అవసరాన్ని కూడా మీరు గుర్తించలేదు.మీ ప్రవర్తన వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బ తింది. అని ఆ నోటీసుల్లో పేర్కొంది.దీనిపై రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.అయితే, ఈ నోటీసులపై సిన్హా ఇంకా సందించలేదు. ఝార్ఖండ్‌లోని హజరీబాగ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న జయంత్ సిన్హా ఈ సార్వత్రిక ఎన్నికలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే.పర్యావరణ మార్పుల అంశంపై దృష్టి కేంద్రీకరించేందుకు సమయం వెచ్చిస్తానని,అందుకోసం ప్రత్యక్ష ఎన్నికల బాధ్యతల నుంచి తను తప్పించాలని మార్చిలో పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాను కోరారు. దీంతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానం నుంచి పార్టీఅధ్యక్షుడు జేపీ నడ్డాను కోరారు. దీంతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానం నుంచి పార్టీ మనీష్ జైస్వాల్ అవకాశం కల్పించింది. అయితే, ఆ తర్వాత నుంచి పార్టీ సంస్థాగత వ్యవహారాలకు కూడా సిన్హా దూరంగా ఉన్నారు. హజరీబాగ్ స్థానానికి ఐదో విడతలో భాగంగా సోమవారం పోలింగ్ జరిగింది. ఇందులో ఆయన ఓటు వేయకపోవడం గమనార్హం. కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్.ప్రస్తుతం యశ్వంత్ తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్నారు.

## మమతపై వ్యాఖ్యలు.. మాజీ జడ్జి గంగోపాధ్యాయ ప్రచారంపై ఇసి బ్యాన్



**కోలకత్తా, మే 21:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై చేసిన వ్యాఖ్యలకు గాను కలకత్తా హైకోర్టు మాజీ జడ్జి గంగోపాధ్యాయను ఎన్నికల కమిషన్ మందలించింది. 24గంటలపాటు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలని ఆదేశించింది. ఈ గడువు మంగళవారం సాయంత్రం 5గం.ల నుంచి ప్రారంభమవుతుందని తెలిపింది. ప్రచార సభల్లో మాట్లాడేటపుడు జాగ్రత్తగా మాట్లాడాలని గంగోపాధ్యాయ ఎన్నికల సంఘం సూచించింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను దృష్టిలో ఉంచుకోవాలని హెచ్చరించింది. నీ రేటెంత అని మమతా బెనర్జీని ఉద్దేశించిన గంగోపాధ్యాయ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. గంగోపాధ్యాయ ప్రస్తుతం వెస్ట్ బెంగాల్‌లోని టమ్లుక్ పార్లమెంట్ నియోజక వర్గం నుంచి బీజేపీ తరఫున ఎన్నికల బరిలో ఉన్నారు. కలకత్తా హైకోర్టు జడ్జి పదవికి రాజీనామా చేసిన మరీ గంగోపాధ్యాయ బీజేపీలో చేరి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

## తమిళ ప్రజలను కించపరుస్తున్న మోడీ

### వివాదాస్పద వ్యాఖ్యలపై సిఎం స్టాలిన్ ఆగ్రహం



**చెన్నై, మే 21:** లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం తమిళనాడుకు వచ్చి ఇక్కడిప్రజలను పొగడ్తలతో ముంచెత్తిన మోడీ ఇపుడు ఒడిశాలో తమిళ ప్రజలనున కించపరిచారని ధ్వజమెత్తారు. మోడీ వ్యాఖ్యలు ఆభగవంతుడితోపాటు తమిళ ప్రజలను కించపరిచేలా ఉన్నాయని స్టాలిన్ మండిపడ్డారు. ప్రధాని ద్వంద్వ వైఖరి స్పష్టం అయిందన్నారు. కేవలం ఓట్లు పొందేందుకే ప్రధాని ఆరోపణలుచేస్తున్నారని అన్నారు. ప్రధాని వైఖరినిప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని ఆయన అన్నారు. ఒడిశాలోని పూరీ జగ న్నాథ స్వామి ఆలయంలో ఉన్న రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదని, అవి ఒడిశానుంచి తమిళనాడుకు చేరుకున్నాయని ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారంలో తమిళనాడుపై ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు తమిళ ప్రజల మనోభావాలను దెబ్బతీసాయని, ఎక్కడకు వెళితే అక్కడ ప్రజలను ఆకర్షిం చేందుకు ఇతర రాష్ట్రాల పౌరులపై మోడీ లేనిపోని విమర్శలు చేస్తున్నారని, ఇదంతా ఓటు బ్యాంకు రాజకీయాల కోసమేనని మండిపడ్డారు. ఆలయంలోని నిధిని తస్క రించారని తమిళ ప్రజలను ఎలా కించ పరుస్తారని ప్రశ్నించారు. దేశ నాయకుడంటే అన్ని రాష్ట్రాల ప్రజలమధ్య సోదర భావాన్ని పెంపొందించేందుకు ప్రయత్నించాలని ప్రధాని మాత్రం విద్వేషపూరిత ప్రసంగాలతో శతృత్వాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.

22-5p6exHMNWJQE.qxd:22-5p6exHMNWJQE.qxd 1/1/02 6:28 AM Page 1





# మనవడికి పుట్టువెంట్రుకలు మొక్కులు

## - తిరుమలలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**తిరుమల, మే 21ప్రభాతవార్తప్రతినిధి:** మనవడికి పుట్టువెంట్రుకలు మొక్కులు తీర్చుకోవడానికి తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబం మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆయనకు తిరుమలలో రచన విశ్రాంతి గృహం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సాదర స్వాగతం పలికారు. మనవడికి పుట్టువెంట్రుకల మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం ఉదయం స్వామివారిని విఐపి బ్రేక్ దర్శనంలో రేవంత్‌రెడ్డి కుటుంబం దర్శించుకుని స్వామివారి ఆశీస్సులందుకోనున్నారు. తిరుమలకు చేరుకునే ముందు ఆయన హైదరాబాద్ నుండి విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రోడ్డుమార్గంలో వచ్చారు.

# ఇసి అనుమతితో ఉపాధి పనులు ప్రారంభించండి : సిఎస్

**విజయవాడ, మే 21, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈసి అనుమతి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధిహామీ పనులు పెద్దఎత్తున ప్రారంభించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం వెలగపూడి సచివాలయం నుండి జిల్లాకలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఉపాధిహామీ, స్వచ్ఛభారత్‌తో అనుసంధానించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఉపాధిపనులకు సీజన్ అని తక్షణమే పనులు ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేసామని ఉపాధిహామీ, స్వచ్ఛభారత్ అనుసంధానంతో వీటికి సోక్‌పిట్‌లు నిర్మించాలన్నారు. ఉపాధిహామీ పనుల్లో వాటర్ కన్జర్వేటివ్ పనులకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇంధనశాఖ ప్రత్యేక కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో సమస్యలు లేవని, విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా సరఫరాలో అవాంతరాలు వస్తే యుద్దప్రాతిపదికన వాటిని పరిష్కరిస్తున్నట్లు చెప్పరు. తాగునీటి సరఫరా, ఉపాధిపనులపై ఆశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్ మాట్లాడుతూ రూ.951కోట్ల ఖర్చుతో సోక్‌పిట్‌ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా వేసవి కార్యాచరణ ప్రణాళిక ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తీవ్ర నీటియద్దడి ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేస్తున్నామన్నారు.

ఈసమావేశంలో పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ కె.కన్నబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్సీ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ప్రభుత్వంతో ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కారం :మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో** ఉపాధిహామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటికీ త్వరలో పరిష్కారం చూపిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామం నుంచి ఆమె తన పొలానికి వెళ్తున్న సమయంలో దారి మధ్యలో ఉపాధిహామీ కూలీలు పని చేయడాన్ని గమనించారు. వెంటనే అక్కడ ఆపి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. వారి కష్టనష్టాలపై చాలా సేపు మాట్లాడారు. అక్కడ కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రతిరోజు తమకు పనులు కల్పించడం లేదని కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదని వారు సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె మాట్లాడుతూ.. మరో 15 రోజుల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది ఖచ్చితంగా ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించడమే కాకుండా కూలీ కూడా గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# గొల్లప్రోలులో దారి దోపిడీ!

## - కూరగాయల వ్యాపారిని బెదిరించి రూ.5వేలు దోచుకున్న దుండగులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 21, ప్రభాతవార్త :** గొల్లప్రోలు పట్టణ శివారు జగనన్న కాలనీ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున కూరగాయల వ్యాపారిని అటకాయించిన దుండగులు వ్యాపారిని బెదిరించి అతని వద్ద ఉన్న 5 వేల రూపాయలు నగదు దోచుకుని పోయారు. స్థానికులు, బాధితులు కథనం ప్రకారం...గొల్లప్రోలుకు చెందిన రెడ్డి సురేష్ కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల సురేష్ జగనన్న కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకుని కుటుంబంతో సహా నివాసం ఉంటున్నాడు. జీవనోపాధి కోసం కూరగాయలు అమ్ముకునే సురేష్ యధా ప్రకారం తెల్లవారుజామున కూరగాయలు కొనుగోలు చేసేందుకు రూ.5వేల నగదు తీసుకుని ఎక్సెల్ మోటార్ సైకిల్‌పై హోల్‌సేల్ దుకాణం వద్దకు వెళ్తున్నాడు. మోటార్ సైకిల్ బాంబుల షెడ్డు సమీపంలో గల ఏలేరు కాలువ వద్దకు వచ్చే సరికి 6 మంది దుండగులు రహదారిపై నిలబడి సురేష్‌ను అడ్డుకున్నారు. బండి స్టాండ్ వేసే లోపులో దుండగులు కూరగాయలు వ్యాపారి సురేష్‌పై దాడి చేసి కాళ్లు, చేతులు కదలకుండా పట్టుకుని అతని జేబులో గల రూ.5వేల రూపాయల నగదును బలవంతంగా లాక్కున్నారు. వ్యాపారి చేతులు రెండు వెనక్కి విరిచి పట్టుకోవడం, దుండగులతో పెనుగులాడటంతో సురేష్‌కు శరీరంపై కొన్నిచోట్ల గాయాలయ్యాయి. ఎవరికైనా ఈ విషయం చెప్తే చంపేస్తామని బెదిరించిన దుండగులు దోచుకున్న సొమ్ముతో పరారయ్యారని లబోదిబోమంటూ స్థానిక విలేఖరుల వద్ద బోరుమన్నాడు. దుండగులు వయస్సు 20 నుండి 25 సంవత్సరాలు లోపు ఉంటుందని వ్యాపారి తెలిపాడు. దొంగల్లో ఒకరికి చెవులకు పోగులు ఉన్నట్లు వివరించాడు. గొల్లప్రోలులో ఎప్పుడూ వారిని చూడలేదన్నాడు. పట్టణ శివారులో గల జగన్ కాలనీ రహదారి రాత్రి 9గంటలు దాటితే నిర్మానుష్యంగా మారడం చోరీలకు అనువుగా ఉండటంతో దుండగులు ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తుంది. దీంతో గడిచిన కొంతకాలంగా ఈ రహదారిపై దొంగలు దారి కాసి దోపిడీలు చేస్తుండటంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. గడిచిన కొంతకాలం క్రితం పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ట్యూషన్‌కి వెళ్లి తిరిగి జగన్ కాలనీకి వెళ్తుండగా కొంతమందది దుండగులు విద్యార్థిని కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. అయితే విద్యార్థిని చాకచక్యంగా అగాంతకుల బారి నుండి తప్పించుకున్నట్లు తెలిపారు. అలాగే కొన్ని రోజుల క్రితం ఇదే రహదారిపై దొంగలు ధాన్యం వ్యాపారి వద్ద నుండి సుమారు 25వేల రూపాయలు దోచుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు. గొల్లప్రోలు పట్టణ పరిధిలో

గడిచిన కొంతకాలంగా పెద్ద సంఖ్యలో మోటార్ సైకిళ్ళు మాయం కావడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యాప్రమాణాల మెరుగుకు కృషిచేయాలి : డాక్టర్ జోసెఫ్ ఇమ్మానుయేల్

**విజయవాడ, మే 21, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుకు విద్యాశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు కృషిచేయాలని సిఐఎస్‌సిఈ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ జోసెఫ్ ఇమ్మానుయేల్ పిలుపునిచ్చారు. జాతీయ విద్యా విదానం(2020) పై హైదరాబాద్‌లోని హబ్సిగూఢ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో మంగళవారం సిఐఎస్‌సిఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జోసెఫ్ జాతీయ విద్యావిధనం 2020 గురించి వివరించారు. భవిష్యత్ విద్యను రూపొందించటంలో జాతీయ విద్యావిధానం కీలక పాత్రను ఆయన వివరించారు. సమగ్ర అభివృద్ధి, నూతన భోధనా పద్దతులను ప్రోత్సహించటానికి ఎన్ఈపి 2020 మార్గదర్శకాలను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంత సిఐఎస్‌సీఈ పాఠశాల ప్రాంతీయ కార్యదర్శి యు.ఏ.సుందరి విద్యా ప్రమాణాల మెరుగు పరచటానికి జరుగుతున్న కృషిపై అభిప్రాయం వ్యక్త చేసారు. డిప్యూటి కార్యదర్శి డాక్టర్ సంగీత భాటియా ప్రసంగించగా, సిఐఎస్‌సీఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ అభిప్రయాలను వెల్లడించారు.

# రవాణా శాఖకు కాసుల పంట

## టిజి ఫ్యాన్సీ నంబర్లకు భారీగా డిమాండ్

## ఒక్క రోజులోనే రూ.43 లక్షలకుపైగా ఆదాయం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు భారీగా ఆదాయం సమకూరుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్న వాహనాల రిజిస్ట్రేషన్‌ను టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చింది. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై టీఎస్‌గా ఉన్న అన్ని పేర్ల స్థానంలో టీజీగా మార్చాలని అందులో స్పష్టం చేశారు. దీంతో రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఫ్యాన్సీ నెంబర్ల విక్రయాలు ప్రారంభించారు.

టీజీ పేరుతో కేటాయించిన ఫ్యాన్సీ నెంబర్లను వాహనదారులు రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. ముఖ్యంగా ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో ల్యాండ్ క్రూయిజర్ వాహనానికి టీజీ 09 9999 నంబర్‌ను రూ.25.50 లక్షలకు అమ్ముడైంది. అలాగే, టీజీ 09ఏ 0006కు రూ.2.76 లక్షలు, టీజీ 09 ఏ 0005కు రూ.1.80.200కు ధర పలికింది. అలాగే, టీజీ 09ఏ 0019కు రూ.1.20.019, టీజీ 09 9799కు రూ.1,116,111కు వాహనదారులు భారీ ఎత్తున చెల్లించికొనుగోలు చేశారు. తెలంగాణ స్టేట్‌కు సంక్షిప్త పదంగా ఇప్పటి వరకు వాడుతున్న టీఎస్‌ను టీజీగా మార్చాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల నేమ్ బోర్డులపై టీజీకి బదులుగా టీఎస్ అని రాయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్లు, లెటర్ హెడ్స్, అధికారిక పత్రాల్లో ఇకపై టీఎస్‌కు బదులు టీజీనే వాడాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలోనే అన్ని ప్రభుత్వ సంస్థలు ఇప్పటి వరకు టీఎస్‌కు బదులుగా టీజీ అని రాస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పేరును టీజీఎస్‌పీడీసీఎల్‌గా మార్చారు. అయితే, తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పిఎస్‌సి) గా కొనసాగుతుండగా, దీనిని ఇకపై టీజీపీఎస్‌సిగా మార్చనున్నారు. మరికొద్ది రోజుల్లోనే దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం.

# అంబేద్కర్ లేకుంటే నెహ్రూ రిజర్వేషన్లు సైతం ఇచ్చేవారు కాదు!

## తూర్పు చంపారణ్ ఎన్నికల ర్యాలీలో మోడీ ధ్వజం

**తూర్పుచంపారన్ (బీహార్), మే 21:** స్వాతంత్ర్యం తర్వాత మొట్టమొదటిప్రధానిఅయిన జవహర్‌లాల్ నెహ్రూ ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ లేకపోతే రిజర్వేషన్లు కూడా ఇచ్చేవారు కాదని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తోందని, ఎస్సీ ఎస్టీ ఒబిసిల రిజర్వేషన్లను లాక్కుని వాటిని వోట్‌జీహాద్‌లో పాల్గొనే వర్గాలకు పంచాలని చూస్తోందని పేర్కొన్నారు. ఆనాడు అంబేద్కర్ లేకపోతే నెహ్రూ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కూడా అంగీకరించేవారు కాదని అన్నారు. ఇండియా కూటమి అవినీతి, బుజ్జగింపు రాజకీయాలకేంద్రంగా మారిందని, సనాతనధర్మ వ్యతిరేక దృక్పథంతో నడుస్తోందని, జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇండీ కూటమి నేతలు ఖంగు తింటారని అన్నారు. ప్రధాని తన ప్రసంగంలో రాహుల్‌గాంధీ, అఖిలేష్‌యాదవ్, తేజస్వియాదవ్‌లపై పరోక్ష విమర్శలు చేసారు. ఈ యువరాజులందరూ వెండి స్పూన్లతోనే పుట్టారని ఛలోక్తులు విసిరారు. ఇండియా కూటమి పాపాలతో దేశం ముందుకు వెళ్లేది కాదని, టుక్డేటుక్డే గ్యాంగ్ కారణంగా అభివృద్ధి కనుమరుగయి అవినీతి రాజ్యమేలుతుందని విమర్శించారు. మొదటి విడత ఎన్నికల్లోనే ఇండియా కూటమి పని అయిపోయిందని ఆతర్వాత వివిధ దశల్లో జరిగిన ఎన్నికల్లో కూడా ఇండియా కూటమి పని అయిపోయిందన్నారు. మిగిలిన రెండువిడతల్లోకూడా ఇదే ధోరణి కనిపిస్తుందని, జూన్ నాల్గవ తేదీ ఓట్లు లెక్కించిన తర్వాత ఫలితాల్లోనే తేలిపోతుందని విపక్ష కూటమికి పెద్ద షాక్ ఇస్తుందని అన్నారు. సంక్షేమపథకాల అమలులో తనపై చేస్తున్న విమర్శలకు మోడీ ఘాటుగా స్పందించారు. స్విస్ బ్యాంకుల్లో అవినీతి సొమ్మును దాచుకున్న నేతలకు పేదల కష్టాలు ఎక్కడ తెలుస్తాయన్నారు. నిరుపేదగానే ఎదిగిన తాను పేదల కష్టాలు



తెలుసుకాబట్టే వారికి కేటాయించిన పథకాలు వారికే అందాలని కృషిచేస్తున్నట్లు తెలిపారు. జంగిల్‌రాజ్ నడిపిన ఆటవికరాజు ఎన్నికల తర్వాత తనకు విశ్రాంతి ఇస్తారని చెపుతున్నారని, కాంగ్రెస్‌యువరాజు కూడా తన కళ్లల్లో కన్నీరు చూడాలని తహతహలాడుతున్నారని, ఆ పార్టీ కార్యకర్తలు కూడా తమ నినాదాల్లో నాగొయ్యి నేనే తవ్వుకుంటున్నానని నినాదాలుచేస్తున్నారని అన్నారు. వీరికి యుపిలో మరో కౌంటర్‌పార్ట్ యువరాజు కూడా ఉన్నారని అఖిలేష్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. తాను జీవిత చరమాంకానికి చేరుకున్నానని అందుకే వారణాసినుంచి పోటీ చేస్తున్నట్లు చెపుతున్నాడని, వెండిస్పూన్లతో బతికిన వారికి పోరాటాల గురించి ఎలా తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. అయోధ్య రామమందిర ఆహ్వానాన్ని తిరస్కరించిన నాయకులు ఒక అవినీతి నేత ఇంట్లో భోజనానికి మాత్రం తహతహలాడారని మోడీ రాహుల్ నుద్దేశించి పరోక్షవిమర్శలుచేసారు. బీహార్‌లోని తూర్పుచంపారన్ మహాత్మాగాంధీ కర్మభూమి వంటిదని అక్కడే తాను జన్మించానని మోడీ చెప్పారు. అధికారంలోకి వచ్చీరావడంతోనే ఒక కుటుంబ శ్రేయస్సుకోసమే గాంధీ కుటుంబ నేతలు పాటుపడ్డారని అన్నారు. కాంగ్రెస్ వదిలివెళ్లిన గుంతలన్నీ తానుఈ పదేళ్ల కాలంలో పూడ్చి వేసానని వచ్చే ఐదేళ్లలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ఆదిశగానే కృషిచేస్తానన్నారు. గ్రామీణమహిళలకు అవసరమైన కీలక మౌలిక వసతులు కల్పించేందుకే తాను కృషిచేస్తానన్నారు.

# 31 వరకూ సిసోడియా కస్టడీ పొడిగింపు

## బెయిల్ అభ్యర్థన తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 21:** ఆప్ ప్రభుత్వంలోని మాజీ డిప్యూటి సీఎం మనీష్ సిసోడియా బెయిల్ అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. మద్యం పాలసీ కేసుకు సంబంధించి ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న సిసోడియా తనకు బెయిల్‌ఇవ్వాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేసుకున్నారు. జస్టిస్ స్వరణ కాంత శర్మ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ప్రాసిక్యూషన్ పరంగా డాక్యుమెంట్లుదాఖలుకు ఎలాంటి జాప్యం లేదని, అయితే ఇపుడు నిందితులుగా నమోదయిన వ్యక్తులు వారు దాఖలుచేసిన పత్రాలను భౌతిక పరిశీలన జరగాలని కోరుతున్నారని, ఈడీ, సిబిఐల పరంగా ఎలాంటి పొరపాట్లు ఉన్నట్లు కనిపించలేదని హైకోర్టు స్పష్టంచేసింది. ఇదిలా ఉంటే ఢిల్లీకోర్టు మనీష్ సిసోడియా మనీలాండరింగ్‌కేసులో జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది. గత ఏడాది మార్చినెలలో ఈడీ అధికారులు మాజీ డిప్యూటి సిఎంను అరెస్టు చేసారు. అంతకుముందే సిబిఐ సిసోడియాను అరెస్టు చేసింది. అప్పటినుంచి జ్యుడిషియల్ కస్టడీలోనే ఉన్న సిసోడియా కస్టడీని ఈనెల 31వ తేదీ వరకూ పొడిగించింది. సిబిఐ, ఈడీ రెండుకేసుల్లోను ప్రస్తుతం సిసోడియా జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

# కవితపై ఇడి దాఖలు చేసిన చార్జిషీటుపై ముగిసిన విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 21:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు వ్యతిరేకంగా ఈడీ దాఖలు చేసిన చార్జీషీట్‌పై మంగళవారం విచారణ ముగిసింది. ఈడీ దాఖలు చేసిన ఏడవ సప్లిమెంటరీ చార్జీషీట్‌పై ప్రత్యేక న్యాయస్థానం విచారణ జరిపింది. 8వేల పేజీలతో కూడిన చార్జిషీట్‌ను ఈడీ దాఖలు చేసింది. ఎమ్మెల్సీ కవిత సహా 5 మంది నిందితులపై ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశంపై వాదనల అనంతరం తుది ఉత్తర్వులను ఇవ్వకుండా కోర్టు వాయిదా వేసింది. ఈనెల 29న ఉత్తర్వులు వెలువరించనున్నట్లు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి కావేరి బవేజా తెలిపారు. మరోవైపు ఈ కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌పై ఈనెల 28న వాదనలు మొదలు కానున్నాయి.

# భారీ వృక్షం కూలి భర్త మృతి, భార్యకు తీవ్రగాయాలు



బొల్లారం కంటోన్మెంట్ ఆస్పత్రి వద్ద చెట్టు కూలి భర్త మృతి, భార్యకు తీవ్రగాయాలు

## చికిత్సకు ఆస్పత్రిలోకి వెళ్తుండగా దుర్ఘటన

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 21, ప్రభాతవార్త:** చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చిన దంపతులపై ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న భారీ వృక్షం విరిగి పడడంతో భర్త అక్కడికక్కడే మృతి చెందడంతో భార్య తీవ్రగాయాలపాలైన సంఘటన బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం.. తూం కుంటలో నివాసం ఉంటున్న రవీందర్ (54), సరళా దేవి(52) భార్యభర్తలు కాళ్లనొప్పులు తీవ్రంగా ఉండడంతో చికిత్స కోసం మంగళవారం ద్విచక్రవాహనంపై ఆస్పత్రికి వచ్చారు. వాహనాన్ని చెట్టుకింద పార్కుచేసి వెళ్తున్న సమయంలో అకస్మాత్తుగా భారీ వృక్షం విరిగి పడడంతో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా, సరళాదేవి తీవ్రగాయాల పాలైంది. ఆమెను చికిత్స నిమిత్తం తరలించగా రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలపాలైన సరళాదేవి బొల్లారంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పనిచేస్తున్నది. ఈ ఘటన మూలంగా ఆస్పత్రికి వచ్చిన రోగులు, చుట్టుప్రక్కల వారు ఆందోళనకు గురయ్యారు.

# దొడ్డు ధాన్యానికీ బోనస్ డిమాండ్

- రాష్ట్రంలో 70 శాతం ఇదే సాగు
- అంతంత మాత్రంగానే సన్నాలు
- రూ.500 బోనస్ 30 శాతం మందికే లబ్ధి
- నష్టపోతున్న అత్యధిక మంది అన్నదాతలు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్న రకం ధాన్యానికే బోనస్ ఇవ్వాలని రైతుల్లో డిమాండ్ పెరుగుతోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అత్యధిక మంది అన్నదాతలు నష్టపోతున్నారు. క్వింటాలుకు 500 రూపాయల బోనస్‌ను వచ్చే ఖరీఫ్ సీజను నుండి సన్న రకాలకు వర్తింప చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

సన్న రకం ధాన్యం సాగుతో రైతులకు పెట్టుబడి ఎక్కువ కావడమే కాకుండా తెగుళ్ల తదితర కారణాలతో దిగుబడి కూడా తగ్గి నష్టాలు వస్తున్నాయని, దీంతో వాటిని వేసేందుకు ముందు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే అటువంటి రైతులు సన్నాలను సాగు చేసేందుకు వీలుగా బోనస్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని మిగిలిన వరి పండించే రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. కాగా లావు (దొడ్డు) రకాలను పండించే వరి రైతుల పరిస్థితి అయోమయంగా తయారైంది. తెలంగాణలో ముఖ్యంగా వానాకాలం (ఖరీఫ్)లో కంటే యాసంగి (రబీ) సీజనులో అత్యధికంగా దొడ్డు రకాలనే రైతులు సాగు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ రకాలను పండించడంతో తెలంగాణలో దొడ్డు రకాలను సాగు చేసే రైతులకు కష్టకాలం తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రతీ సీజనులోనూ తెలంగాణలో దొడ్డు రకమే ఎక్కువగా పండిస్తున్నారు. సన్నాల సాగు నామమాత్రంగానే ఉంటుంది. దొడ్డు రకాల బియ్యాన్ని నిత్యాహారానికి తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా వినియోగిస్తారు.

తమిళనాడు, కేరళలో దొడ్డు రకం వరి వంగడాల సాగు విస్తీర్ణం పెరుగుతున్నందున తెలంగాణలో పండే ఈ రకం ధాన్యానికి డిమాండ్ తగ్గుతోంది. మరోపక్క రాష్ట్రంలో ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో 1.20 కోట్ల ఎకరాల్లో వరి సాగవుతోంది. తద్వారా కోటి టన్నులకు పైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఈ కోటి టన్నులకు బోనస్ ఇస్తే ఏటా దాదాపు 5 వేల కోట్ల రూపాయలకు పైగా రైతులకు చెల్లించాల్సి ఉంటుంది. ఇంత పెద్ద భారం భరించేందుకు సర్కార్ ముందుకు వచ్చే పరిస్థితి లేదని ఆర్థిక శాఖ అధికారులే అంటున్నారు. అందుకనే రాష్ట్రంలో అంతంత మాత్రంగా ఇంచుమించు 30 శాతం మేర సాగు చేసే సన్నాలకు బోనస్ ఇచ్చినట్లయితే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో సరిపోతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో యాసంగి సీజనులో 15 శాతం లోపు సన్నాలు నాటుతుండగా, మిగిలిన 70 శాతం దొడ్డు రకాలు సాగవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అదే వానాకాలంలో 27 నుండి 33 శాతం లోపు మాత్రమే సన్నాలు సాగు చేస్తున్నారు. దీంతో దొడ్డు రకం వరి సాగు చేసే రైతులకు అన్యాయం జరుగుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# జూన్ 28న ఇరాన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు

**టెహ్రాన్, మే 21:** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో ఘోర దుర్మరణం పాలవడంతో ఇపుడు ఇరాన్ అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. పాలనా యంత్రాంగం కుంటుపడకుండా ఉండేందుకుగాను తాత్కాలిక అధ్యక్షుడుగా ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ మొఖ్బర్‌ను నియమించింది. తాత్కాలిక అధ్యక్షుడు మొఖ్బర్ జ్యుడీషియరీ చీఫ్ ఘోలా మొహస్సేన్ మెహిసేనీ ఎజేయ్, పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఖర్ ఖాలిబాఫ్, న్యాయవ్యవహారాలుచూస్తే ఉపాధ్యక్షుడు మహ్మద్ దెహ్‌ఖాన్ వంటిప్రతినిధులు సమావేశం అయ్యారు.

ఇరాన్ రాజ్యాంగ మండలి, అంతర్గత వ్యవహారాల మండలి సభ్యులుసైతం ఈ భేటీలోపాల్గొని సమగ్ర చర్చలుజరిపారు. వచ్చే జూన్‌నెల 28వ తేదీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ఈ భేటీలోన ఇర్ణయించారు. అంతకుముందు సుప్రీం నేత అయతొల్లాఖొమైనీ ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ మొఖ్బర్‌ను తాత్కాలికఅధ్యక్షుడుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం తాత్కాలికఅ ధ్యక్షుడు అధ్యక్ష ఎన్నికలు పూర్త య్యేంతవరకూ పదవిలో ఉంటారు. కొత్త అధ్యక్షుడి ఎన్నిక తాత్కాలిక అధ్యక్షుడు నియామకం జరిగిన 50 రోజుల్లోపు పూర్తి కావాల్సి ఉంది. ఇందు కోసమే ఇపుడు అధ్యక్షుడు మొఖ్బేర్ 14వ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు.

కార్యనిర్వాహక కమిటీలు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, ఎన్నికల ప్రచారాలు వంటి వాటికోసం ప్రత్యేక కమిటీలు కూడా వేస్తున్నారు. ఈనెల 30వ తేదీనుంచి జూన్3వ తేదీవరకూ పోటీచేసే అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ఉంటుంది. ఎన్నికల ప్రచారం వచ్చేనెల 12నుంచి 27వ తేదీవరకూ అనుమతిస్తారు. 28వ తేదీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఆ తర్వాత ఓట్లను లెక్కించి విజేతను ప్రకటిస్తారు. ఇదిలా ఉండగా సాయుధ దళాల చీఫ్‌ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మహ్మద్ బఘేరికి అధ్యక్షుడు రైసీ, విదేశాంగమంత్రి ఇతర అధికారులు మృతికి గల కారణాలపై దర్యాప్తును అప్పగించారు.

హెలికాప్టర్ ప్రమాదానికి గల కారణాలు, కుట్రకోణంపైనా దర్యాప్తు చేయాలని తాత్కాలిక అధ్యక్షుడు మొఖ్బేర్ ఆర్మీ చీఫ్‌ఆఫ్ స్టాఫ్‌ఉ ఆదేశించారు. దివంగతరైసీ అంతిమ యాత్ర దక్షిణ ఖొరాసన్ ప్రావిన్స్‌లో గురువారం నిర్వహిస్తారని,

అదేరోజు ఆయన సొంత పట్టణం మష్సాద్‌లో ఆయన అంత్యక్రియలను పూర్తి చేస్తారని అధ్యక్షుడు మొఖ్బేర్ తెలిపారు.

# ఆధ్యాత్మిక శోభ విలసిల్లేలా దేవాలయాల అభివృద్ధి

## దేవాదాయ శాఖ ఉన్నత సమీక్షలో తెలంగాణ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆక్రమణలకు గురైన దేవాలయ భూములను స్వాధీ నం చేసుకునే దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టను న్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఆక్రమణలకు గురైన దేవాలయాల స్వాధీనానికి ఇప్పటికే పటిష్ట చర్యలు చేపట్టామనీ, వీలైనంత త్వరగా జియో ట్యాగింగ్ చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ బొగ్గుల కుంటలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో మంత్రి సురేఖ ఆ శాఖపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, డిప్యూటీ కమిషనర్లు, అడిషనల్ కమిషనర్లు, ప్రధాన ఆలయాల ఇఒలు, బ్రాహ్మణ పరిషత్ అడ్మినిస్ట్రేటర్ నర్సింహమూర్తి పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దేవాలయ భూవివాదాల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతోపాటు త్వరితగతిన పరిష్కారానికి సమర్థులైన న్యాయ నిపుణులను నియమించుకోవాలని సూచించారు.



## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన

విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త

బురుజుపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణ పుష్పార్చన అష్టదళ పద్మారాధన, 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు నిర్వహించుట జరిగింది. ఈపూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. ఈపూజ రుసుము మిగతా 8లో

## కమనీయం అప్పన్న కళ్యాణం



9లో

## స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



8లో

## రెవెన్యూ కార్యాలయాలు ఇలా తగలడ్డాయి..



సుమారు నెలరోజులుగా జాడలేని అధికారులు.. -పరిపాలన వద్దు... కౌంటింగ్ ముద్దు

10లో

## అనకాపల్లిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

-51 బైకులు, 4 ఆటోలు సీజ్



10లో

## వైభవంగా పోలమాంబ అమ్మవారి జాతర

-పాల్గొన్న ఎంవివి సత్యనారాయణ



8లో

## ఘనంగా శ్రీదుర్గాలమ్మ అమ్మవారి పండుగ

-పాల్గొన్న వంశీకృష్ణ శ్రీనివాస్



8లో

## స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.విజయ



8లో

## భూ మాయాజాలం



తిమ్మాపురంలో కొండ ఆక్రమణ -సొసైటీ సభ్యుల పేరుతో ఇళ్ల నిర్మాణాలు -అదే ముసుగులో గ్రావెల్ మాఫియా -రెవెన్యూ అధికారుల జాడేది..? - జిల్లా కలెక్టర్ మల్లికార్జున దృష్టి సారించాల్సిందే..

10లో

## సజావుగా పది సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్



9లో



## పరదేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న కెకె రాజు

విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డు తాటిచెట్లపాలెంలో గల శ్రీపరదేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తను ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యేగా, రాష్ట్రానికి రెండోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గెలవాలని శ్రీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పైడి రమణ, ఆళ్ల శివగణేష్, పోలరావు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం

ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు



9లో

ఉద్దండపురం జాతీయ రహదారిపై

## రోడ్డు ప్రమాదం

ఒక యువకుడి మృతి -మరో యువకుడుకి తీవ్ర గాయాలు





8లో

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి దర్శనానికి

## వేలాదిగా తరలివచ్చిన భక్తులు

ఉత్సవాలు తేదీలు వాయిదా తెలియక వేలాదిగా అమ్మవారి దర్శనానికి భక్తులు రాక



9లో

## పోలమాంబ అమ్మవారి..

విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త

విశాఖ స్దానిక జీవీఎంసీ 22వ వార్డు పీతలవానిపాలెం , శివాజీ పాలెం గ్రామ దేవత అయినటువంటి శ్రీపోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా అమ్మవారి జాతర మహోత ్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా అమ్మవారి జాతర మహోత్సవాలు పురస ్కరించుకునివేకువజాము నుంచి విశేష పూజలు అర్చనలు కుంకుమార్చనలు ఆలయ అర్చకులచే నిర్వహించారు. ఈసందర్భంగా పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్ది ఎంవివి సత్యనారాయణ శ్రీ అమ్మవారినేఇ దర్శించుకున్నారు. ఈనేపధ్యంలో శ్రీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి రాష్ట్రంలో ఆ అమ్మవారి దయవలన రాష్ట్రంలో మరల సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా తనను ఆ భగవంతుడు గెలిపించాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆయనకు దర్శనానంతరము తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో 22వవ వార్డు వైసీపీ అధ్యక్షుడు పీతల గోవిందు, మత ్స్యకార వైసీపీ నాయకుడు గంపల వెంకటరామచంద్రరావు, చొక్కార శేఖరరావు, అదిక సంఖ్యలో మహిళలు భక్తులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదుర్గాలమ్మ అమ్మవారి పండుగ

విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త



31వ వార్డు పరిధిలో కృష్ణా గార్డెన్స్ ప్రేమ సమాజంరోడ్ లో గల శ్రీదుర్గాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భ ంగా దక్షిణ నియోజకవర్గం కూట మి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నా రు. అమ్మవారి దర్శనం అనంతరం తీర్ధప్రసాదాలు స్వీకరించారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖంగా వుండాలని అదేవిధంగా ఆహ్వానించిన పెద్దలకు ధన్యవాదా లు తెలిపారు.పెద్దలు వానపల్లి ఫణీ గాయిత్రి కుమారి, సారిపల్లి మహేష్ నాయకులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన ..

విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త

ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. పార్లమెంటు నియోజకవర్గం స్ట్రాంగ్ రూమ్‌తో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ లను పోలీసు జాయింట్ కమిషనర్ ఫక్కీరప్పతో కలిసి తనిఖీ చేశారు. ప్రతి గదికీ వేసిన తాళాలను సీళ్లను పరిశీలించారు అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరు వాటి ద్వారా రికార్డయ్యే మానిటరింగ్ రూమ్‌ను పరిశీలించారు భద్రతా సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వెంట స్వతంత్ర రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆర్వోలు అధికారులు ఉన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి..

7వ పేజీ తరువాయి..

రూ.1116 ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును పైపూజలకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెం.060810011006691, ఐఎఫ్ఎస్‌సి కోడ్ యుబిఐఎన్0806081లో చెల్లించవచ్చును. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్స్‌క్షన్ వివరములు పూజ జరిపించవలసిన వారి పేరు గోత్రనామాలు పూర్తి చిరునామా ఫోన్ నెంబర్ ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు 8985515989, మెయిల్ ఐడీ ఎన్‌డో- ఈవోకనకయట్ దిరేట్‌ఆఫ్‌జీఓవీ.ఇన్ ద్వారా పంపవచ్చును లేదా ఏపిటెంపిల్స్.ఏపీ.జీఓవి.ఇన్ నందు బుక్ చేసు కొనగలరు పై కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పి శ్రీనివాసులు రెడ్డి సహాయ కార్యనిర్వహ ణాధికారి కె తిరుమలేశ్వరరావు, భక్తులు పాల్గొనటం జరిగింది.

## గ్రామ స్థాయిలో కేన్సర్ స్క్రీనింగ్‌కు కార్యాచరణ ప్రణాళిక

### ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ యస్.వెంకటేశ్వర్

విశాఖపట్నం,మే 21 ప్రభాతవార్త



గ్రామ స్థాయిలో కేన్సర్ స్క్రీనింగ్‌కు కార్యాచరణ ప్రణాళికను వైద్యఆరోగ్య శాఖ సిద్ధం చేస్తోందని ఈ క్రమంలోనే రాష్ట్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాన్ని రూపొంది చామని ఆరోగ్య కుటుంసంక్షేమశాఖ కమిష నర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. అగనంపూడిలోని హోమీ బాబా కేన్సర్ హాస్పిటల్ రీసెర్స్ సెంటర్ లో మంగళవారం నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ప్రివెంటివ్ అంకాలజీపై కమ్యూనిటీ హెల్త్ మెడిసిన్ గైనికాలజీ, ఇఎన్‌టి,డెంటిస్ట్రీ, పేథాలజీ, సర్జరీ విభాగాల్లో పాల్గొన్న ప్రభుత్వ వైద్య కళాశాల వైద్య నిపుణులను నిర్వహించిన సెన్సిటైజేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో శిక్షణ ఇచ్చేందుకు మంచి మానవ వనరులున్నాయన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వైద్య నిపుణులు జిల్లా స్థాయిలో శిక్షణివ్వాలని తిరిగి వారు ఎఎన్ఎం. పిహెచ్‌ఓలకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సిహెచ్ఓలు కేన్సర్ స్క్రీనింగ్ చేసి సంబంధిత మెడికల్ అధికారులకు రిఫర్ చేయాలన్నారు.ఆ తర్వాత రిఫర్ చేసిన కేన్సర్ కేసుల విషయంలో ప్రభుత్వ వైద్యకళాశాల్లోని వైద్య నిపుణులు కలుగజేసుకోవాల్సిన అవసరం ఉంటున్నారు. మీరు సెకండరీ హెల్త్ డాక్టర్లు ప్రైమరీ మెడికల్ అధికారులకు తెలియజేస్తాల్సిన అవసరం ఉంటున్నారు.

## డిజైన్ థింకింగ్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో

విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో మొట్టమొదటి డిజైన్ థింకింగ్ ట్రైనింగ్ వర్క్‌షాప్ ను శామ్‌సంగ్ ప్రవేశపెట్టింది శామ్‌సంగ్ యొక్క సాల్వ్ ఫర్ టుమారో ప్రోగ్రామ్‌లో భాగమైన ఈ ప్రత్యేకమైన చొరవ మానవ కేంద్రీకృత డిజైన్ థింకింగ్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా విద్యార్థులలో సమస్య పరిష్కార విమర్శనాత్మకత వంటి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి పెడుతుందని ఆ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ ఎస్ పి మన్ చెప్పారు. భారతీయ విద్య ఆవిష్కరణలు పోటీ తదుపరి తరంలో ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారతీయ సందర్భంగా కోసం ప్రత్యేకంగా రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. భారతీయ సందర్భంగా కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ వన్ డే కోర్సు విద్యార్థులకు డిజైన్ థింకింగ్ భావనకు విలువనివ్వేలా ప్రేరేపించడం వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు వారిని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తదుపరి తరానికి సాధికారత కల్పించడం మరియు దేశంలో ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో మా విజన్‌లో ఒక భాగం అని చిన్నపట్టి నుంచి ప్రోత్సాహం అందిస్తే వారు ఆవిష్కరణలు చేయగలరని మేము నమ్ముతున్నామని తెలిపారు.

## శృతిలయ ఆధ్వర్యంలో 23వ తాళ్ళపాక అన్నమాచార్యుల జయంతి

జగదాంబ, మే 21, ప్రభాతవార్త

శృతిలయ సాంస్కృతిక, భక్తి లలిత సంగీత సేవా సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన 'తాళ్ళపాక అన్నమాచార్యుల జయంతి సందర్భంగా 'అంతయు నీవే హరి పుండరీకాక్ష' 'బహుమతి ప్రధానోత్సవం'ను ఈనెల 23వ తేదీ సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫ రెన్స్ హాలులో నిర్వహించనున్నట్లు శృతిలయ సంస్థ వ్యవస్థాపకులు, గాయకులు ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంచూరియన్ యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, గౌరవ అతిథిగా మాజీ ఎస్‌కెఎంఎల్ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు (తాతాజీ) పాల్గొంటారని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ప్రభాకర్ తెలిపారు. అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

## గిరిజన సమాజాల సాధికారతకోసం 'కారిగర్'

జగదాంబ, మే 21,ప్రభాతవార్త

విశాఖపట్నంలోని గిరిజన కళాకారులకు ఆర్థిక అవకాశాలు కల్పిస్తూనే, సాంస్కృతిక పరిరక్షణ, సమాజాభివృద్ధి ద్వారా సాధికారత కల్పించడానికి అమెజాన్ ఇండియా ఇప్పుడు విశాఖ అటవీ గిరిజనులతో చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంతో ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ప్రామాణికమైన చేతితో తయారుచేసిన ఉత్పత్తులను అందించడానికి గిరిజనుల మహోన్నత వారసత్వం, నైపుణ్యాన్ని ప్రభావితం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈకార్యక్రమం సామాజిక భాధ్యత, పర్యావరణ అనుకూలత పట్ల అమెజాన్ ఇండియా అంకితభా వాన్ని నొక్కి చెబుతుంది. తాము సేవలందిస్తున్న కమ్యూనిటీలలో సానుకూల ప్రభావాలను సృష్టించడానికి లక్ష్యంతో సమలేఖనం చేస్తుంది.ఈ భాగస్వామ్యం యొక్క ప్రాథమిక లక్ష్యం అమెజాన్‌లో జాబితా చేయడం ద్వారా గిరిజనులు తయారుచేసే అటవీ ఉత్పత్తులను అందరికి చేరువ చేయడం, గిరిజనుల ఆదాయాన్ని పెంచడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం. అమెజాన్ కారిగర్ ప్రోగ్రామ్ గిరిజన సమాజానికి విలువ జోడింపు, ప్యాకేజింగ్, బ్రాండింగ్‌లో సామగ్ర శిక్షణను అందిస్తుంది.

## 104 వైద్యశిబిరాలు జరిగేగ్రామాలు ఇవే : డిఇఒ శ్రీనివాస్

రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త

మండలంలో ఈనెల 22 తేదీ నుండి 25 తేదీ వరకూ జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో గల గ్రామాల్లో జరిగే 104 వైద్యశిబిరాల వివరాలను డిఇఒ. యం.శ్రీనివాస్ వెల్లడించారు. 22 తేదీ మంగళవారం అమీనాబాద్, 23 తేదీ బుధవారం కరుదేవపాలెం, 24 తేదీ శుక్రవారం మారేడుబాక, 25 తేదీ శనివారం వాతంగి పంచాయతీ ఒకుర్తి గ్రామాల్లో 104 వైద్యశిబిరాలు జరుగుతాయని అన్నారు.

## లగిశపల్లి గ్రామంలో ప్రత్యేక పశువైద్యం శిబిరం

### పశువులకు జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు



పాడేరు,మే21,ప్రభాతవార్త:

జబ్బవాపు వ్యాధి సోకి నడవ లేకపోతున్న పశువులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని తక్షణమే వాటికి వైద్యం చేసి మూగజీవాలను కాపా డాలని పాడేరు మండలం లగిశపల్లి గ్రామం పాడి పశువులకు చెందిన రైతులు విజ్ఞాప్తి చేయడంతో పత్రి కల్లో మూగజీవాల అర్తనాధాలపై ప్రచరితం కావడంతో పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించి లగిశపల్లి గ్రామంలో ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు.జబ్బవాపు వ్యాధి సోకి నడవలేని గేదెలకు ముందుగా రక్తనమూనాలను సేకరించి వాటికి వ్యాధి నిరోధిక టీకాలను పశువైద్య సిబ్బంది వేసారు.అలాగే మేకలకు,గొర్రెలకు వ్యాధి నిరోధిక టికాలను అలాగే నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా రక్తనమూనాలు,పీడనములు సేకరించి చింతపల్లిలో ఉన్న సిఎడిడిఎల్ వారికి పంపించారు.ఈ శిబిరాన్ని ఉద్దేశించి వంట్లమామిడి పశువైద్య అధికారి డాక్టర్ రాజు కిశోర్ మాట్లాడుతూ రైతులు పశువులకు సకాలంలో టీకాలు,నట్టల నివారణ చేసుకోవాలని డాక్టర్ సూచించారు.సుమారు 2005 పశువులకు,263 మేకలకు గొర్రెలకు వ్యాధి నిరోధిక టీకాలు నట్టల నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు.లగిశపల్లిలో పశువైద్య శిబిరాన్ని డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ నరసింహులు,అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్,పాడేరు ఎంపిడిఒ సాయి నవీన్ ఆదేశాలు మేరకు నిర్వహించడం జరిగిందని డాక్టర్ రాజు కిశోర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ,ఎంపిటిసి లకే రామకృష్ణ పాత్రుడు,డోకులూరు లైవ్‌స్టక్ అసిస్టెంట్ సతీష్,ల్యాబ్ అసిస్టెంట్ సతీష్, పశుసంవర్ధక సహయకులు కళాసి శ్రీనుబాబు, బాబురావు,కోటిబాబు,చంద్రమోహన్, ఉమామ హేశ్వరరావు,అమృత సంస్థ సిబ్బంది రోజీ,కనక పాడిపశువులు రైతులు,గిరిజనులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉంటే తెలుపండి : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త

గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడితే తెలుపాలని రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి యల్.యాదగిరేశ్వరరావు తెలియజేస్తున్నారు.ముందుగా సచివాలయంలో పిర్యాదు ఇవ్వాలని అన్నారు. ఇప్పటికే మండలంలో అన్ని పంచాయతీల్లో కలిపి 77 చేతిపంపులు మరమ్మత్తులకు గురైన వాటిని వెంటనే బాగుచేయించి వినియోగంలోకి తెచ్చామన్నారు. వర్షాలు కురుస్తున్న పరిస్థితుల్లో సురక్షిత నీటిని ప్రతీ ఒక్కరూ త్రాగాలన్నారు.

## రంపచోడవరం నియోజకవర్గంలో ఓటుహక్కులో

### మహిళా ఓటర్లు ఏడుశాతం అధికం : మహిళా తీర్పు కీలకం

రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త




గత నెల 13 తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో గల 399 పోలింగ్ కేంద్రాల్లో ఓటుహక్కు వినియోగి ంచుకోవడంలో మహిళా ఓటర్లు ఏడుశాతం అధికంగా ఉన్నట్లు అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. నియో జకవర్గంలో 2,77,317 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,31,901 మంది పురుష ఓటర్లు, 1,45,400 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 16 మంది ట్రాన్స్‌జండర్స్ ఉన్నారు. పోలింగ్‌లో 1,00,450 మంది పురుష ఓట ర్లు, 1,07,572 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. 2,77,317 మంది ఓటర్లుకు 2,08 ,025 మంది ఓటర్లు ఓట్లు వేయడంతో 75.01 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. పురుషులు కంటే మహిళా ఓటర్లు 7,122 మంది అధికంగా ఓటు హక్కు నమోదులో ముందున్నారు. మహిళా ఓటర్లు తీర్పు కీలకంగా మారింది. మండలాలు వారీగా పోలింగ్‌లో పురుషులు కంటే మహిళా ఓటర్లు వివరాలు ఇలా ఉన్నాయి. వై.రామవరం 378 మంది మహిళా ఓటర్లు, అడ్డతీగల మండలం 213 మంది, రంపచోడవరం మండలంలో 1,417 మంది, మారేడుమిల్లి మండలంలో 263 మంది, దేవీపట్నం 630 మంది, ఎటపాక మండలంలో 598 మంది, రాజవొమ్మంగి 400 మంది, చింతూరు మండలంలో 847 మంది, గంగవరం 561 మంది మహిళా ఓటర్లు, వి.ఆర్.పురం మండలం 525 మంది, కూనవరం మండలంలో 690 మంది మహిళా ఓటర్లు పురుషులు కంటే ఓటుహక్కులో అధిక నమోదు సాదించారు.

### మండలాలు వారీగా పోలింగ్ వివరాలు ఇలా..

వైరామవరం మండలంలో 22,269 మంది ఓటర్లకు 15,116 మంది ఓట్లను వేసారు. 67.88 శాతం నమోదు అయ్యింది. అడ్డతీగల మండలంలో30,862 మందికి 21,845 మంది (70.78 శాతం), రంపచోడవరంలో 29,875 మందికి 21,739 మంది( 72.77 శాతం), మారేడుమిల్లి మండలంలో 15,257 మందికి 11,137 మంది ( 73 శాతం), దేవీపట్నం మండలంలో 21,062 మందికి 15,486 మంది (73.53 శాతం), ఎటపాక మండలం33,409 మందికి 25,328 మంది (75.81 శాతం), రాజవొమ్మంగి మండలంలో 32,000 మందికి 24,316 మంది (75.99 శాతం), చింతూరు మండలంలో30,313 మంది ఓటర్లుకు 23.051 మంది (76.04 శాతం), గంగవరం మండ లంలో 21,955 మంది ఓటర్లుకు 17,301 మంది (78.80 శాతం), వి.ఆర్.పురం మండలంలో 19,953 మంది ఓటర్లుకు 16,120 మంది (80.79 శాతం), కూనవరం మండలంలో 20,362 మం ది ఓటర్లకు 16,586 మంది (81.46 శాతం) ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిం ది.16 మంది ట్రాన్స్‌జెండర్స్‌లో ముగ్గురు ఓట్లను వేసారు.నియోజకవర్గంలో గల 11 మండలాలు కలిపి 75.01 శాతం నమోదు అయ్యింది. పోలింగ్‌లో కూనవరం మండలం 81.46 శాతంతో ప్రధమస్ధానం లో ఉంది. వై.రామవరం మండలం 67.88 శాతంతో ఆఖరుస్ధానంలో నిలిచింది.

## రాజీవ్‌గాంధీ ఘననివాళి




సింహాచలం మే21 ప్రభాతవార్త

స్ధానిక 98వ వార్డు సింహాచ లంలో సూర్యకల్యాణమండపంలో స్వర్గీయ రాజీవ్‌గాంధీ 33వ వర్ధ ంతి సందర్భంగా జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాశర్ల. ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా భారతదేశ యువ తకు సైన్స్ అండ్ టెక్నాలజిని అభివృద్ధి చేయడంలో వాటి ప్రతిఫలాలు అనుభవిస్తున్న నేటి యువత రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని తెలియజేశారు. విశాఖపట్నం నుంచి 1991వ సంవత్సరంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రచారం పూర్తి చేసి శ్రీ పరంబుదూరులో ఎల్టిటిఈ తీవ్రవాదులు ఘాతుకానికి బలైన శ్రీరాజీవ్‌గాంధీ ఆశయాలను కోనసాగించడానికి రాహుల్‌గాంధీ ని ప్రధానమంత్రి చేయాలని పాశర్ల ప్రసాద్ కోరారు. సింహాచలం దేవస్ధానం రిటైర్డ్ పర్యవేక్షకులు ఎస్ఎస్ఎస్ కుమార్ ,చిట్టి అడవివరం కోఆపరేటివ్ సొసైటీ మాజి డైరెక్టర్ కోలుసు. లక్ష్మణరావు, దాసరి. అప్పారావు ,భోగాపురపు .పైడిరాజు ,సిరిపురపు. చిన్నకృష్ణ ,బూర్లె. అప్పలరాజు, ఎస్సి నాయకులు నిమ్మకాయలు సూరిబాబు, నిమ్మఆకయల కన్నారావు, పోడుగు.అప్పారావు ,మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు

నర్సీపట్నం, మే 21, ప్రభాతవార్త




నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో మంగళవారం సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.ప్రభాకర్ కృషి పటుట్టల ఉంటే ఎంత పనినైనా సాధించవచ్చునని కథ రూపంలో వివరించారు. రీసోర్స్ పర్సన్ సిహెచ్.భవానీ విద్యార్థుల కు రాష్ట్రాలు, వాటి రాజధానులు చెప్పించారు. కొమరవోలు జెడ్పీహెచ్ఎ పాఠశాల ఎస్ఎ (సోషల్) సిహెచ్. రాంకుమార్ ఇంట్లో ఉన్న పెద్ద వారి పట్ల ఏ విధంగా ఉండాలి, వృద్ధాశ్రమాలు లేని రోజు రావాలని, ఇంట్లో ఉన్న పెద్ద వారితో సంతోషంగా ఉండాలని చెప్పారు. బలిఘట్టం జెడ్పీహెచ్ఎస్ డ్రాయింగ్ మాస్టర్ శ్రీనివాస్ ఒక చిత్రాన్ని వేసి ఎలా వేయాలో మెలుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

పాడేరు, మే21, ప్రభాతవార్త

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం.విజయ సునీత, ఎస్పీ తుహిన్ సిన్హా స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అరకు వేలి స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తగా పహారా కాయలని, ఇతరులను ప్రాంగణంలోకి అనుమతించరాదని ఆదేశించారు. లాగ్ బుక్‌లో సంతకాలు చేశారు. సిసి కెమెరాలు పర్యవేక్షించారు.

## ఘనంగా శ్రీ వెంకన్న ఊరేగింపు

### ముగిసిన కళ్యాణ మహోత్సవాలు

అరకులోయ, మే 21, ప్రభాతవార్త



అరకులోయలో ఘనంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. దీనిలో భాగంగా ఉత్సవాలు చివరి రోజు స్వామివారి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం అప్పల రాం, ఆలయ కమిటీ చైర్మన్ సమర్ది రఘునాథ్ విస్తృత ఏర్పాట్లు మధ్య నిర్వహించిన శ్రీ వెంకన్న ఊరేగింపులో అరకులోయ వాసులతో పాటు, పరిసర ప్రాంతాల చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర దేవాలయం నుండి మొదలైన ఊరేగింపు ప్రధాన రహదారి మీదుగా కొనసాగింది. ఊరేగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన థింసా నృత్యంలో ఆలయ ఉత్సవ కమిటీ నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా ఉత్సవాలు సందర్భంగా ఆలయ, ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ చూపరులను ఆకట్టుకుంది.

## పకడ్బందీగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

అనకాపల్లి, మే 21, ప్రభాతవార్త

జిల్లాలో ఈనెల 24వ తేదీ నుండి పకడ్బందీగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మంగళవారం వెబ్ ఎక్స్ ద్వారా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ అధికారి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాల్లో ఈ నెల 24వ తేదీ నుండి వచ్చే జూన్ 1వ తేదీ వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీ క్షలు, రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాసే సమయం మధ్యాహ్నం 2.30గం.ల నుండి సాయం త్రం 5.30గం.ల వరకు నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలలో మొదటి సంవత్సరం విద్యార్థులు, రెండవ సంవత్సరం విద్యార్థులు మొత్తం 14804 విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. వీరి కోసం 20 పరీక్షలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రాలు, రహస్య సామాగ్రిని భద్రపరిచిన స్టోరేజ్ పాయింట్ల వద్ద, వాటిని పరీక్షా కేంద్రాలకు తరలించేటప్పుడు, పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో ఫ్లయింగ్ స్క్వాడులు ఎలాంటి అవకత వకలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు ఎవరు గుమికూడకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్‌ను గట్టిగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడ జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా గట్టిగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశ్నాపత్రాల పంపిణీలోను, జవాబు పత్రాలు తపాలా కార్యాలయానికి చేరవేయడంలో కావలసినన్ని వాహనాలను రవాణా శాఖ సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అడ్డరోడ్డు క్యాంపు కార్యాలయంకి ఎమ్మెల్యే కంబాల జోగులు..



నక్కపల్లి, మే 21, ప్రభాతవార్త

రాజాం శాసనసభ్యులు, ప్రస్తుత పాయకరావుపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంబాల జోగులు కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు బుధవారం ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్‌లో ఉన్న క్యాంపు కార్యాల యానికి రానున్నారు. కార్యకర్తలకు బుధవారం నుంచి అందుబాటులో ఉంటారని పార్టీ వర్గాలు తెలిపారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం..

### తరలివచ్చిన భక్తులు...

నక్కపల్లి, మే 21, ప్రభాతవార్త

మండలంలోని వెదుళ్ళపాలెంలో అత్యంత వైభవంగా వందలాది మంది భక్తులు నడుమ అభయ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని కుంకుమ పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలను వచ్చిన భక్తులు పూజా కార్యక్రమంలో నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్ధండపురం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

నక్కపల్లి, మే 21, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం జరిగిన వద్ద ప్రైవేట్ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఒక యువకుడు మృతి చెందగా మరో యువకుడు పరిస్థితి విషమంగా ఉంది. నక్కపల్లి సిఐ అంబటి విజయ్‌కుమార్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తెంటూ సాయి కిరణ్ దుర్గేష (24) విశాఖపట్నం బుచ్చి రాజుపాలెం ఎన్ఏడి కొత్త రోడ్డులో ఉన్న తన స్నేహితుడు కు చెందిన బైక్ ఏపీ 40క్యూ 1263ను తింటూ సాయికిరణ్ దుర్గేష్ తీసుకొని ఏలూరులో ఉన్న తన చుట్టాలు ఇంటికి వెళ్ళాడు. అక్కడ నుంచి మంగళవారం ఉదయం 5గం.కు బయలుదేరి రాజమండ్రిలో అతని స్నేహితులైనటువంటి విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్న తిప్పట్ల వినయ్(25) అనువాని ఇంటికి వెళ్లి అతనితో కలిసి విశాఖపట్నం వచ్చేందుకు బయలుదేరారు. ఇరువురు కలిసి బైక్ పై వస్తుండగా మం డలంలోని ఉద్దండపురం జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి రేబాక నుండి గుల్లిపాడు మీదుగా జాతీయ రహదారి మీదకి వస్తున్న ఏపీ 39 టీబి 7715 గల ప్రైవేట్ బస్సు డ్రైవర్ ఒక్కసారిగా జాతి రహదారిపై రావడంతో బైక్‌పై వస్తున్న సాయికిరణ్ దుర్గేష్ వినయ్‌లను బలంగా ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో వినయ్ సాయి కిరణ్ దుర్గేష్‌లు పక్క రోడ్డుపైకి తుళ్ళిపడ్డారు. ఆ బైక్ డ్రైవింగ్ చేస్తున్న తిప్పట్ల వినయ్(24) అతని స్నేహితుడైన సాయికిరణ్ దుర్గేష్ తీవ్ర గాయాలయ్యాయి. వినయ్ తలకు బలమైన గాయం కావడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ అంబటి విజయ కుమార్ హైవే పోలీసులు ఆసుపత్రికి మెరుగని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాయికిరణ్ దుర్గేష్ తన ఎడమకాలు కింది బలమైన విరిగిన గాయమైనది సాయికిరణ్ దుర్గేష్ పరిస్థితి విషమంగా ఉండగా వినయ్ చికిత్స పొందు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. సాయికిరణ్ దుర్గేష్ ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## దాడులు జరగకుండా కఠిన చట్టాలకు ఆదేశాలు జారీ చేయాలి

నర్సీపట్నం, మే 21, ప్రభాతవార్త




ఓటర్లపై దాడులు జరగకుండా కఠిన చట్టాలకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయాలని రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చట్టాలు అమలు చేసేటప్పుడు అధికారి పార్టీ అయినా ప్రతిపక్షానికైనా చట్టం అందరికీ సమానంగానే వర్తించాలన్నారు. నాయకులకు ఒక న్యాయం ఓటర్లకు పార్టీ కార్యకర్తలకు సామాన్యాలకు ఒక న్యాయం జరగడానికి వీలు లేకుండా ఎన్నికల కమిషన్ ఎన్నికల్లో జరిగే దాడులపై తక్షణమే స్పందించి బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ దాడుల్లో రక్షణగా ఉండే పోలీసులపై కూడా దాడులు జరుగుతున్నాయని, పోలీసులు కూడా గాయాల బారిన పడుతున్నారన్నారు. ఇటువంటి దాష్టిక దాడులు అరికట్టాలంటే ఎన్నికల కమిషన్ ప్రత్యేక కఠిన చట్టాలు అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి కూలీలు వలసలు పోయే పరిస్థితి

నర్సీపట్నం, మే 21, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం ఓ.లక్ష్మీపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాకి రెడ్డి రాము నాయుడు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీల బడ్జెట్ గతం కంటే తగ్గించుకుంటూ వస్తూ గ్రామాలలో ఉన్న ఉపాధి కూలీలకు ఉపాధి అవకాశం లేకుండా వలసలు పోయే విధంగా ఆలోచన చేస్తూ వేసవిలో మండుటెండలో ఉపాధి పని చేస్తున్నప్పటికీ పని దగ్గర టెంట్ గాని, నీరు మజ్జిగ పని సమయంలో ప్రమాదాలు గురైన పట్టించు కోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. సగటు పని దినంగాను రూ.600, 200 రోజులు పని దినములు పెంచాలని, పని సమయంలో మరణించినప్పుడు రూ.20 లక్షలు కుటుంబానికి ఇచ్చే అదుకోవాలని, అన్ని రాయితీలు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున్ రావు, ఉపాధ్యక్షుడు చోడే శ్రీనివాస్ చౌదరి, రైతుసంఘం జిల్లా నాయకులు గొల్లు గురుబాబు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# 23న శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో మన్యసూక్తహోమం

## 1వ తారీఖున శ్రీహనుమత్ జయంతి



విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త

స్థానిక నగర మెయిన్ రోడ్డు పూర్ణామార్కెట్ దరిలో వేంచేసిన శ్రీ అంజనేయస్వామి వారి దేవస్థానంలో ఈనెల 23న వైశాఖ పౌర్ణమి నాడు ఉదయం 9గంటలకు మాన్యసూక్తహోమం జరగనున్నది. రుసుము 516/- సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిథి నాడు జరుగును, హోమం ఫలితం నరగోషా, శతృగోషా ఋణబాధ, గ్రహదోషా నివారణ కార్యసిద్ధి కలుగునని తెలిపారు. జూన్ 1వ తారీఖున వైశాఖ బహుళ దశమి శనివారం శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమత్ జయంతి ఉత్సవం అత్యంత వైభవంగా జరుగునని అన్నారు. రుసుము 216/- దేవస్థానం కౌంటర్ వద్ద చెల్లించి రశీదు పొందాలని, మే 31వ తారీఖు తరువాత ప్రత్యేక పూజ బుకింగ్ చేయబడదు అని తెలిపారు. పూజ అనంతరంసాయంత్రం దేవస్థానం నందు ప్రసాదం స్వీకరించాలని దేవాలయ కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలుగుజాతి పౌరుషానికి ప్రతీక ఆర్ఆర్ఆర్

## ఆయన హోమ్ మంత్రి కావాలని ప్రజల ఆకాంక్ష - రఘురామకృష్ణ రాజును సత్కరించిన తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నం,మే 21 ప్రభాతవార్త

తెలుగుజాతి పౌరుషానికి ప్రతీకగా కె.రఘురామ కృషంరాజు నిలిచారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం విశాఖ విచ్చేసిన సందర్భంగా కె.రఘురామకృష్ణరాజును తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలుసుకుని సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్గా ప్రసిద్ధిచెందిన రఘురామకృష్ణం రాజుకు తాను ఎంపీగా ప్రాతినిత్యం వహించిన సొంత పార్టీ వైసిపి విధానాలు నచ్చలేదన్నారు. అందకే వైసిపి అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాల ను తనదైన శైలిలో విమర్శిస్తూ ప్రత్యేక గుర్తింపును పొందిరన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న రఘురామకృష్ణం రాజు పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారన్నారు. రఘురామకృష్ణం కచ్చితంగా అఖండ మెజారిటీతో విజయంసాధి స్తారని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా రఘురామకృష్ణ రాజును రాష్ట్ర హోంమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షి స్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఏది ఏమైనా రాష్ట్రంలో కూటమి పవనాలు బలంగా వీస్తున్నాయని, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అన్ని నియోజవర్గాల్లో జయ కేతనం ఎగురవేస్తారన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలను పీడించుకుతిన్న అధికారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు శాశ్వతంగా వీడ్కోలు చెప్పారన్నారు. ఈ విషయం జున్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి సందర్బంగా ప్రపంచానికి తేటతెల్లమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు. బిసి నాయకులు దువ్వి పరమేశ్వరావు తెలుగుదే శం పార్టీ 14వ వార్డు అధ్యక్షుడు పి.వసంతరావు, టీడీపీ 50వవార్డు పి.లక్ష్మణ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మలేషియా పర్యటన



జగదాంబ, మే 21,ప్రభాతవార్త

ఈనెల 17 నుండి 21వ తేదీ వరకు మలేషియారాజధాని కౌలాలంపూర్లో మనుజోయతి ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,మలేసియా తెలుగు అసోసియేషన్ సంస్థ సహకారంతో ప్రపంచ శాంతి సమావేశం జరిగింది. సుమారు ఐదు రోజులపాటు జరిగిన ఈ సమావేశంలో సుమారు 350 మంది వివిధ ప్రాంతాలనుంచి పాల్గొన్నారు. ఈ సమావేశాలు ఈనెల 21వతేదీతో ముగిసాయి.ఈ సమావేశంలో నగరవాసి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ చైర్మన్ హోదాలో నరవప్రకాశరావు పాల్గొన్నారు. ప్రపంచ శాంతి స్వచ్ఛంద సంస్థల పాత్ర అనే అంశంపై పేపర్ సమర్పించి సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నరవప్రకాశరావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. నరవప్రకాశరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మలేషియా తెలుగు అసోసియేషన్ సంస్థ సభ్యులతో ప్రత్యేక సమావేశంలో కూడా పాల్గొని ప్రసంగించారు.

# నృత్యాభినయంతో 'భళా' అనిపించిన చిన్నారులు

జగదాంబ, మే 21, ప్రభాతవార్త



పురుషోత్తపురంలోని సరస్వతి నృత్యకళామందిర్ ఆధ్వర్యంలో ఆహుతుల సమక్షంలో ప్రదర్శించిన విభిన్న నృత్యాంశాలు నటరాజమూర్తికి నృత్య నీరాజనాలు అర్పించాయి. నాయుడుతోట దరినున్న శ్రీషిర్డీసాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవం సందర్భంగా నృత్యగురువు కిలపర్తి బాలసరస్వతి నిర్దేశకత్వంలో 85 మందికిపైగా ప్రవర్ధమాన బాలనర్తకిలు సద్గురు అన్నమయ్య, నాదయోగి త్యాగయ్యరచించిన కృతులను చూడచక్కని రూపలావణ్యాలతో ప్రదర్శించారు. తొలుత పుష్పాంజలి..మూషికవాహనతో గణేశుని ధ్యానించి అనంతరం బ్రహ్మకడిగిన ఆదం...ముద్దుగారే యశొద...అదిగో అల్లదిగో...తందనాన...కృతులకు బాలాజీ హై ఫీల్డ్స్ పాఠశాల ఏడోతరగతి విద్యార్థిని సమయమంత్రి శ్రీవెంకటఉర్మి,వైష్ణవి, రితిక, గాయత్రి, అక్షయ, నేహ, భవ్య, లోహిత, భువన ప్రసన్న, లావణ్య తదితరులు కనబరిచిన హావభావ విన్యాసాలు, లయాత్మక పదఘటనలు వారి ప్రతిభను వేదికపై ఆవిష్కరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆలయ ధర్మకర్త డాక్టర్ సనపల వెంకటపార్వతీశం మాట్లాడుతూ నృత్య గురు బాల సరస్వతి శిష్య బృందం సమర్పించిన నృత్య కదంబం కళాభిమానులను రంజింప చేసిందని ప్రశంసించారు.

# పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

## ఉత్సవాలు తేదీలు వాయిదా తెలియక వేలాదిగా అమ్మవారి దర్శనానికి భక్తులు రాక

పాడేరు,మే21,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లా ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మ వారిని దర్శించుకోవడానికి మైదాన ప్రాంతాల నుంచి ఏజెన్సీ నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చారు. దీంతో పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణం అంతా అమ్మవారి పండగ జాతరను తలపించింది. పాడేరు అమమ వారి ఉత్సవాలు ఎన్నికల కోడ్ వలన వచ్చే నెల 9,10,11 తేదీలను ఆలయ,ఉత్సవ కమిటీ మార్పుచేసిన విషయం తెలిసింది.అయితే దినపత్రికలు,టివిలను మరుసటి రోజు చూడని అమ్మవారి భక్తులు అమ్మవారి ఉత్సవాలు యధా విధిగా జరుగుతాయను కొని అమ్మవారిని దర్శించుకుని మ్రొక్కులు తీర్చుకోవడానికి వేలాదిగా తరలివచ్చారు. దీంతో భక్తులతో అమ్మవారి ఆలయం ప్రాంగణం అంతా కిక్కిరిపోయింది. అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.అమ్మవారి దర్శనానికి వివిద ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ప్రాసాదాన్ని పంపిణీ చేసింది.అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుళ్లి రామారావు, ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్,వెంకటర మణ,తమర్భ ప్రసాదనాయుడు,బాబురావు, బాలన్న మాస్టార్,ఉప్పల వెంకటరత్నం,దాసరి నాగు,బేరా నాని,ఇందల శ్రీను,దిలీప్,ముకుందరావు, ధర్మారావు తదితరులు భక్తులకు ఎటువంటి అసౌకార్యలు కలగకుండా ఏర్పాట్లు చేసారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం

## ఈనెల 22 నాటికి నైరుతి - బంగాళాఖాతంలో అల్పపీడనం - మే 24నాటికి వాయుగుండం - ఏపీ,తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు - కోస్తాంధ్ర జిల్లాల్లో అతి భారీ వర్షాలు

విశాఖపట్నం,మే 21 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశాలు ఉన్నట్టు వాతావరణశాఖ వెల్లడించింది. ఈ నెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్టు తెలిపింది. అల్పపీడనం బలపడి మే24 నాటికి వాయుగుండంగా మారుతుందని తెలిపారు. ప్రస్తుతం కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి అవరించి ఉంది. సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అదే సమయంలో తమిళనాడులోని ఉత్తర భాగం వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో మే 23 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కోస్తాంధ్రతో పాటు తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు, నైరుతి రుతుపవనాల విషయంలో వాతావరణ శాఖ తియ్యని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు విషయంలో వాతావరణ శాఖ తియ్యని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రంలో ప్రవేశించాయని ప్రస్తుతం ఇవి చురుగ్గా కదులుతున్నా యని వివరించింది. బంగాళఖాతంలోని ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే గాని బయటకు రావద్దని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీచేశారు.

# 23న కశింకోట మండల సమావేశం

కశింకోట మే 21 ప్రభాతవార్త

ఈ నెల 23వ కశింకోట మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కే.శేషుబాబు మంగళవారం తెలపారు.ఈ 23న ఉదయం 10:30 నిమిషాలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు నిర్వహిస్తన్నట్లు తెలిపారు.అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల కమిషనర్ నిబంధన ప్రకారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు,మండల అధికారులు పాల్గొవాలని ఎంపీడీఓ కే.శేషుబాబు విజ్ఞప్తి చేశారు.

# కమనీయం అప్పన్న కల్యాణం



సింహాచలం మే21 ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగం గా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రగమశాస్త్రం విధానంలో విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతనయ జ్ఞోపవీత సమర్పణ ,జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, లతంబ్రాలు ప్రక్రియను కమనీయంగా జరిపించారు. మంత్ర పుష్పం. మంగళశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వాచనం, శేషవస్త్రాలు, స్వామి వారి ప్రసాఆలు అందజేశారు.

# ఉద్యమ'హోరు'..నిరంతర'పోరు'.. కా.'బడుగురామరాజ్యం'

## నేడే కించవానిపాలెంలో ఎనిమిదో వర్ధంతి - ఎంపిపి బడుగురమేష్

కొయ్యూరు, మే21, ప్రభాతవార్త



బడుగు, బలహీన, గిరిజనవర్గాల సమస్యలపై నిరంతరపోరు సాగించి, ఏజన్సీలో ఉద్యమాలను హోరెత్తించిన వ్యక్తి మాజీఎంపిపి, దివంగత కా.బడుగురామరాజ్యం అని ఆయన సోదరుడు, ప్రస్తుత ఎంపిపి బడుగురమేష్ అభివర్ణించారు. మంగళవారం స్థానిక విలేకరులకు పంపిన ఒకప్రకటనలో ఇలా తెలిపారు. గిరిజనచట్టాలకై, హక్కులకై, కొండపోడుభూముల పట్టాలకై ఎన్నో పోరాటాలు చేయడం ద్వారా కా.రామరాజ్యం ఏజన్సీలో రాజకీయాలకు నూతన ఒరవడి తీసుకువచ్చారని అన్నారు. ఈనెల 22న రామరాజ్యం స్వగ్రామమైన మండలంలోని కించవానిపాలెంలోని స్మారకస్థూపంవద్ద రామరాజ్యం ఎనిమిదోవర్ధంతిని ఘనంగా నిర్వహించనున్నట్టు ఎంపిపి రమేష్ తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు, అభిమానులు విధిగా పాల్గొని, విజయవంతం చేయడం ద్వారా స్వర్గీయ రామరాజ్యానికి ఘనంగా నివాళులర్పించాలని ఎంపిపి రమేష్ కోరారు.

# 29నుండి జిల్లాస్థాయి 'అల్లూరిక్రికెట్టోర్నమెంట్'

## 27 వరకు టీం రిజిస్ట్రేషన్లు, ఎంట్రీలు - అల్లూరియూత్క్లబ్



కొయ్యూరు, మే21, ప్రభాతవార్త

మండలంలోని శింగవరం పోలీస్గ్రౌండ్స్లో ఈనెల 29నుండి జిల్లాస్థాయి అల్లూరి క్రికెట్టోర్నమెంట్ నిర్వహించనున్నట్టు నిర్వాహకులు అల్లూరియూత్క్లబ్ సభ్యులైన అనిశెట్టిచిరంజీవి, అంబటినూకరాజు, వేణు, జంపాసురేష్రెడ్డి, కురుజుశ్రీనుబాబు, కాకూరుచంద్రరావు ఒకప్రకటనలో తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-ఈనెల27వరకు టీంల రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500లుగానూ, ఎంట్రీఫీజు రూ.2వేలుగాను నిర్ణయించినట్టు తెలిపారు. ఈనెల28న టీంల డ్రాతీయడం జరుగుతుందని వివరించారు. అసక్తిగల టీంసభ్యులు 7288093041 సెల్నెంబర్ను సంప్రదించాలని నిర్వాహకులైన అల్లూరియూత్క్లబ్ సభ్యులు కోరారు.

# గీతం డిగ్రీ పిజి సైన్స్ కోర్సుల అడ్మిషన్లు -26న ప్రవేశ పరీక్ష

విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న డిగ్రీ పిజీ కోర్సులలో ప్రవేశానికి ఈనెల 26వ తేదీన గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్) నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి తెలిపారు స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయెకెమిస్ట్రీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్లలో 4సంవత్సరాల బిఎస్సీ (ఆనర్స్) కోర్సులు 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అప్లైడ్ మేథ్స్ బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్ బయెకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్ మైక్రోబయలాలజీ ఫిజిక్స్ స్టాటిస్టిక్స్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్లలో 2సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశానికి మే 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వివరాల కోసం గీతతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని సంప్రదించాల్సి ందిగా సూచించారు. గ్యాట్ ప్రవేశ పరీక్షకు అన్లైన్లో ధరఖాస్తు చేసుకోదలచిన వారు గీతం వెబ్ సైట్ను పరిశీలించవచ్చునన్నారు.

# దాడి కేసులో ఐదుగురి అరెస్ట్

ఆనందపురం, మే 21, ప్రభాతవార్త

మండలంలోని బంటుబిల్లి వారి కళ్ళాలులో ఇటీవల జరిగిన దాడి కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు స్థానిక సిఐ టీవీ తిరుపతిరావు మంగళ వారం తెలిపారు. స్థానికంగా గల రౌడీ షీటర్ కొట్టాన గణేష్తో పాటు మరి కొంతమంది ఈనెల 19న బంటుబిల్లి కల్లాలులో మద్యం సేవిస్తూ కల్లాలులో మద్యం సేవిస్తూ గోడవ పడ్డారు. ఈ సంఘటనలో చందక గ్రామానికి చెందిన రెడ్డి గురునాయుడు అనే యువకుడినీ బీరు బాటిల్తో పొడిచి తీవ్రంగా గాయ పరిచారు. ఈ మేరకు కొత్తాన గణేష్తో పాటు మరి కొంతమంది ఈనెల 19న బంటుబిల్లి కల్లాలులో చందక గ్రామానికి చెందిన రెడ్డి గురునాయుడు అనే యువకుడిని బీరు బాటిల్ తో పొడిచి తీవ్రంగా గాయ పరిచారు ఈమేరకు కొత్తాన గణేస్తో పాటు మరో నలుగురు పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సిఐ తిరుపతి రావు తెలిపారు.

# అధునాతన రోబోటిక్స్ సర్జరీ ద్వారా వృద్ధుడికి కణితి తొలగించిన వైద్యులు



జగదాంబ, మే 21,ప్రభాతవార్త

76ఏళ్ళ వృద్ధుడు సుబ్రహ్మణ్యం తరచు కామెర్లురావడంతో మెరుగైన వైద్యంకోసం విశాఖనగరంలోని మెడికవర్ హాస్పిటల్స్కి రావడంతో అతనికి వైద్యపరీక్షలున్విహించిన తర్వాత డాక్టర్లు తనకు ప్యాంక్రియాటిక్ (క్లోమగ్రంధి) వద్ద కణితి కారణంగా తరచు కామెర్లు వస్తున్నట్టు నిర్ధారించారు. అతని వయస్సు రీత్యా వారికి రోబోటిక్ సర్జరీ యొక్క విన్నూత్న ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించారు.మెరుగైన ఫలితాన్నిస్తుంది. సవాళ్ళను అధునాతన రోబోటిక్స శస్త్రచికిత్సను సమర్ధవంతంగా నిర్వహించి కణితిని తొలగించడంతో రోగి తన రోజువారీ కార్యకలాపాలను మూడోరోజు నుండి తిరిగి ప్రారంభించినట్టు వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం శస్త్రచికిత్స గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ బిబిదాస్ మాట్లాడుతూ సాంప్రదాయకంగా ఇటువంటి వాటికి చికిత్స చేయాలంటే ఓపెన్సర్జరీతో నిర్వహించాలి. తెరిచి శస్త్రచికిత్స చేయాలి దీని వల్ల రక్తం పోవడంవల పేషెంట్ ఎక్కువరోజులు హాస్పిటల్లో ఉండాల్సి వస్తుంది. సాంకేతిక కీహోల్ రోబోటిక్స్ శస్త్రచికిత్సతోనే ఇటువంటివి సాధ్యం, వైద్యులకు ఆసుపత్రి సిబ్బందికి రోగి, బంధువులు ధన్యవాదాలు తెలియచేసారు.

# సజావుగా పది సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

## జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్



విశాఖపట్నం,మే 21 ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 24నుంచి జరగనున్న పదవతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పదో తరగతి సప్లిమెంటరీ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) నిర్వహించే పది. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై మంగళవారం ఉదయం ఆయన ఛాంబరులో సమన్వయ సమావేశాన్ని జేసీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని అన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 4,836 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు కేంద్రాలను ఎంపికచేయడంతోపాటు చీఫ్ సూపరిటెండెంట్లు, శాఖాధిఆకరులు. స్క్వాడ్, రూట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పదవతరగతి మెయిన్ పరీక్షలు మాదిరిగానే సప్లిమెంటరీ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర ంతరాయంగా విద్యుత్, తాగునీరు, రవాణీ వంటి మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని స్పష్టం చేశారు. అనంతరం ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై జేసి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలకు 2,289 మంది, ఇంటర్ పరీక్షలకు 2,5747 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. మధ్యహ్నాం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని జూన్ 10 నుంచి 12 వతేదీ వరకు ఇంటర్ క్రప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడతాయని వివరించారు. వీటి నిర్వహణ కోసం ఇప్పటివరకు 9 పరీక్షా కేంద్రాలను గుర్తించడం జరిగిందని ప్రతీ కేంద్రం వద్ద అధికారులను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. పది సప్లిమెంటరీ పరీక్షలు ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా జరిగేలా ఆయా అధికారులు వారికి అప్పటించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని జేసీ ఆకాంక్షించారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, జీవిఎంసీ, పోలీస్, ఆర్టిసి వైద్యఆరోగ్యం ,రవాణా ,తపాలా ,విద్యుత్ తదితర శాఖలకు చెందిన అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డెయిరీ ఫామ్ లోన్లలోకి ప్రవేశించిన గోద్రెజ్క్యాపిటల్

విశాఖపట్నం, మే 21, ప్రభాతవార్త

గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ యొక్క ఆర్థిక సేవలవిభాగం అయిన గోద్రెజ్ క్యాపిటల్, డైరీఫామ్ రుణాలను ప్రారంభించడంతో వ్యవసాయరంగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. క్రీమ్లైన్ డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వార ఈ-డెయిరీతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇతర ప్రాంతాలలో చిన్న డైరీ ఫామ్ యజమానులకు ఆర్థిక సహాయం గోద్రెజ్ క్యాపిటల్ అందించనుం ది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ యొక్క డైవర్సిఫైడ్ ఫుడ్ అండ్ ఆగ్రి-బిజినెస్ సమ్మేళనం అయిన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ 9జీఏవిఎల్)కి అనుబంధ సంస్థ క్రీమ్లైన్డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఇది గోద్రెజ్ జెర్సీ బ్రాండ్ పేరిట తమ ఉత్పత్తులను విక్రయిస్తుంది. భారతదేశంలో పాల ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతూనే ఉంది.ఇది పాడి రైతులకు అవకాశాలు సవాళ్లు రెండింటినీ అందిస్తుంది. ఈ రంగంలో ఉత్పాదకతను మెరుగుపరచడానికి ఆర్థిక లబ్దిని పెంచడానికి అనువైన ఫైనాన్సింగ్తో ఈ రైతులకు సాధికారత కల్పించడం యొక్క ఆవశ్యకతను గోద్రెజ్ క్యాపిటల్ గుర్తించింది. ఈ కార్యక్రమం కోసం, రైతులకు అవకాశాలను సులభతరం చేయడానికి తమ భాగస్వామిగా ద్వారా ఈ -డెయిరీతో కలిసి గోద్రెజ్ క్యాపిటల్ పనిచేస్తుంది. డెయిరీ ఫామ్ రుణాలతో, జీఏవిఎల్ అలవాటయిందా కొద్దిగా వద్ద ఎంప్యానెల్ చేయబడిన రైతులకు పశువుల కొనేగోలు నిర్వహణ కోసం తనఖా రహిత రుణాన్ని గోద్రెజ్ క్యాపిటల్ అందిస్తుంది. పూర్తి డిజిటలైజ్ చేయబడిన ప్రక్రియ వేగవంతమైన మంజూరు రుణవితరణ, రెండు సంవత్సరాల వరకు సౌకర్యవంతమైన చెల్లింపు అవకాశాలతోసహా ఇతర ప్రయోజనాలతో పాటు రుణాలను సౌకర్యవంతంగా పొందేలా డెయిరీఫామ్ యజమానులకు ఈ లోన్ అఫరింగ్ అవకాశాలను అందిస్తుందని గోద్రెజ్ క్యాపిటల్ ఎండీ,సీఈఓ,మనీష్షాచెప్పారు.

# ప్రమాద బాధితుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆనందపురం, మే 21, ప్రభాతవార్త

మండలంలోని రామవరం పం చాయితీ ముమ్మునివాని పాలెం గ్రామానికి చెందిన ఓ యువకుడు ప్రమాదంలో గాయ పడి ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఈ మేరకు వారి కుటుంబానికి మంగళవారం పలువురు దాతల తు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన రాజాన దుర్గా ప్రసాద్ (18) అనే యువకుడు ఈ నెల 10న చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయ పడ్డాడు ఈమేరకు కుటుంబ సభ్యులు చికిత్స కోసం నగరంలోని ఓప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. కాగా చికిత్స కోసం రూ.10లక్షలు అవుతుందని డాక్టర్లు తెలపడంతో పేదరికంలో ఉన్న దుర్గా ప్రసాద్ కుటుంభం తల్లడిల్లిపోయింది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన గంగ్రెడ్డి హార్షిణీ అనే యువతి చోరవ తీసుకొని అందరినీ ఆర్థిక సాయం కోరింది. ఈమేరకు దాతలు రూ. 1.75లక్షలు విరాళంగా సమరూర్చగా మంగళవారం దుర్గా ప్రసాద్ చావు బతుకుల మధ్య ఉన్నాడని ఆపరేషన్ కోసం ఇంకా డబ్బులు అవసరం అవుతాయని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని దుర్గా ప్రసాద్ తల్లిదండ్రులు కోరుతున్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PILLI LAKSHMI NARAYAN ESWARI W/O PILLI NARASINGA RAO, R/O 4-39-8, MUNISEEB VARI STREET, PEDAWALTAIR, VIZAG, changing my name from PILLI LAKSHMI NARAYAN ESWARI to PILLI LAKSHMI W/O PILLI NARASINGA RAO henceforth being called as PILLI LAKSHMI for all purposes. (Ro.No.7684)

★ I, PINPOTU RAMOO S/O PINAPOTHULA KONDAYYA, R/O 9-5-12, JOGAVANIPALEM, GAJUWAKA, VIZAG, changing my name from PINPOTU RAMOO to PINAPOTHULA RAMU S/O PINAPOTHULA KONDAYYA henceforth being called as PINAPOTHULA RAMU for all purposes. (Ro.No.7695)

★ I, PINPOTU RAVANAMMA W/O PINAPOTHULA RAMU, R/O 9-5-12, JOGAVANIPALEM, GAJUWAKA, VIZAG, changing my name from PINPOTU RAVANAMMA to PINAPOTHULA RAVANAMMA W/O PINAPOTHULA RAMU henceforth being called as PINAPOTHULA RAVANAMMA for all purposes. (Ro.No.7694)

★ I, PILLI APPALA NARASIMHA MURTY REDDY S/O PILLI NARASINGA RAO, R/O 4-39-8, MUNISEEB VARI STREET, PEDAWALTAIR, VIZAG, changing my name from PILLI APPALA NARASIMHA MURTY REDDY to PAN MURTHY REDDY (New Name) S/O PILLI NARASINGA RAO henceforth being called as PAN MURTHY REDDY for all purposes. (Ro.No.7691)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: (1) శ్రీ రామకృష్ణ గండి, తండ్రి : లేటు జి. రామచంద్రుడు, (2) శ్రీమతి లక్ష్మి గండి, భర్త : శ్రీ రామకృష్ణ గండి, సమీప నెం.1-149/2, ఎస్.నెం.165, ప్లాట్ నెం.10 భాగం, చిన్నముషిడివాడ గ్రామం, ప్రశాంతి నగర్ ఏరియా, డివిజన్ నెం.70, జోన్-6, పెందుర్తి మండలం, జివిఎంసి, విశాఖపట్నం - 530047. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.21,60,362.96 పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై వేల మూడు వందల అరవై రెండు రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే) + అన్ సర్వీడ్ వడ్డీ రూ.42,449.44/- + తేది.29-01-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర చార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.07-02-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము తేది.20-05-2024న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ.21,60,362.96 పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై వేల మూడు వందల అరవై రెండు రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే) + అన్ సర్వీడ్ వడ్డీ రూ.42,449.44/- + తేది.29-01-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, బ్యాంక్ ఆఫ్ బరోడా వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం, జివిఎంసి, ప్రశాంతి నగర్ ఏరియా, జోన్-6, డివిజన్ నెం.70, చినముషిడివాడ గ్రామం, ప్లాట్ నెం.10, ఎస్.నెం.165, నెం.1-1-R9/2 వద్ద 144.40 ల పడమర భాగంలో 1552.56 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో వాటా 288.88 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి యావత్తు ఆస్తి (1) శ్రీ గండి రామకృష్ణ, తండ్రి : లేటు రామచంద్రుడు, (2) శ్రీమతి లక్ష్మి గండి, భర్త : శ్రీ రామకృష్ణ గండి గార్ల పేరున కలదు. హద్దులు: తూర్పు : ఇతరుల ఆస్తి, దక్షిణం : 40 అ॥ల రోడ్డు, పడమర : ప్లాట్ నెం.9, ఉత్తరం : 20 అ॥ల రోడ్డు.

తేది: 20-05-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

Gr & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No.1306 / 2023

(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between:

State Bank of India, Narsipatnam Main Branch, Visakhapatnam District, Rep.by it's Chief Manager ... Applicant

And :

1. M/s. Sree Chandana Cashew Processing, Rep.by it's Managing Partner : Sri Macha Apparao, Partners : Sri Komalapalli Prasada Rao, Sri Boddu Rajulu Naidu, Sri Mamidi Krishna & Sri Thiramareddy Ravishankar. 2. Sri Macha Appa Rao, 3. Sri Komalapalli Prasada Rao, 4. Sri Boddu Rajulu Naidu, 5. Sri Mamidi Krishna, 6. Sri Thiramareddy Ravishankar. ... Defendent

To,

3. Sri Komalapalli Prasada Rao, S/o. Styanarayana, Flat No. S-1, Amma Nivas Apartments, Behind Reliance Pump, Narsipatnam, Andhra Pradesh - 531116. ... Defendants

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS No.3 BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA /1306/2023 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 28/06/2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.4,09,92,418/- (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 28-06-2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 21st May, 2024

Sd/- Signature of the Officer
Authorised to issue summons

## అందుబాటులో బీసీజీ వ్యాక్సిన్

పీఎం పాలెం, మే 21, ప్రభాతవార్త

టీబీ వ్యాధి నిర్మూలనకు బీసీజీ వ్యాక్సిన్‌ను ప్రతి గురువారం ప్రతి సచివాలయంలో అందుబాటులో ఉందునని మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సచివాలయంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సచివాలయం, హెల్త్ అండ్ వెల్ లెస్ సెంటర్లో ఈ బీసీజీ వ్యాక్సిన్ ప్రతి గురువారం అందుబాటులో ఉందును. లాస్ట్ ఐదు సంవత్సరంలో టీబీ వచ్చి తగ్గిపోయిన వాళ్ళు, 18 ఏళ్లు నిండిన వాళ్ళు, స్మోకింగ్ (పొగ) తాగేవారు, షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు, బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్) 18 కన్నా తక్కువ ఉన్నవాళ్లు, టిబి పేషెంట్‌తో క్లోజ్ కాంటాక్ట్ ఉన్నవాళ్లు, బీసీజీ వ్యాక్సిన్ వేయించుకోవాలని మధురవాడ టీబి యూనిట్ సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం తెలిపారు. మధురవాడ టీబి యూనిట్ పరిధిలో ఉన్న 10యుపిహెచ్‌సి (సాగర్ నగర్, రుషికొండ, పీఎం పాలెం, వాంబే కాలనీ, స్వతంత్ర నగర్, మిధులాపూర్, విశాలాక్షి నగర్, మారికవలస, బక్కన్నపాలెం)లు సచివాలయంలో కూడా ఈ బీసీజీ వ్యాక్సిన్ అందుబాటులో ఉందునని పై క్రైటీరియా ప్రకారం ఉన్న లక్షణాలు వారు బీసీజీ వ్యాక్సిన్ వేయించుకుంటే టీబీ బారిన పడకుండా ఉండగలరన్నారు.

## కొత్తలి తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, మే 21, ప్రభాతవార్త

నేడు 32/11కె.వి దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి కొత్తలి ఫీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగించు పనులు నిమిత్తం ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6గం.ల వరకు క్రింది గ్రామాలకు కరెంటు సప్లై నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. గ్రామాలు కొత్తలి, పేరంటాలపాలెం ములకలాపల్లి, మన్యంపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు అవకాశం ఉన్నచోట ఉదయం 5 గంటల నుండి 10గం.ల వరకు తిరిగి మధ్యాహ్నం 12గం.ల నుండి రెండు గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేయబడును అని కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## అనకాపల్లిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### 51 బైకులు, 4 ఆటోలు సీజ్

అనకాపల్లి, మే 21, ప్రభాతవార్త



అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో మంగళవారం పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో చేపట్టారు. యలమంచిలి సీఐ గఫూర్, మునగపాక ఎస్ఐ ప్రసాద రావు ఆధ్వర్యంలో ముందుగా మునగపాక మండలం, నాగులాపల్లి గ్రామంలో ఉదయం ఆరు గంటలకు సుమారు 70 మంది పోలీసులు గ్రామంలో అకస్మిక తనిఖీ చేపట్టారు. ఎటువంటి రికార్డులు లేని 41 బైకులు, ఒక ఆటోను సీజ్ చేశారు. ఒక్క ఈ గ్రామంలో ఇంత పెద్దసంఖ్యలో వాహనాలు దొరకడం విశేషం. అనంతరం పట్టణం శివార్లలోని సుబ్రహ్మణ్యం కాలనీ, డి.బి కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రికార్డ్స్ లేని ద్విచక్ర వాహనాలు (10), ఆటోలు(3)ను సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజన్, అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఒ జి.శంకరరావు ఆధ్వర్యంలో ఎస్సైలు సత్యనారాయణ, అలీ షరీఫ్ అనకాపల్లి సబ్ డివిజన్ సిఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బందితో డి.బి కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి రికార్డ్స్ లేని ద్విచక్ర వాహనాలు, ఆటోలను మొత్తం 13 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా యలమంచిలి సీఐ గఫూర్, మునగపాక ఎస్ఐ పి.ప్రసాద రావు, అనకాపల్లి పట్టణ పోలీసులు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు చెలరేగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అనుమానస్పద ప్రాంతాల్లో ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని హెచ్చరించారు.

## ఉత్సాహంగా సాగిన కళాకృతుల తయారీ



గాజువాక,మే 21,ప్రభాతవార్త

వ్యర్థ పదార్థాల నుండి విలువైన వస్తువులను తయారు చేసే కళాకృతుల వర్క్ షాపు మంగళవారం మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వర్క్ షాప్‌కి జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి, కాగితాలతో, వివిధ రకాల వ్యర్థ పదార్థాలతో కళాకృతులను తయారు చేయడంలో బాలలకు శిక్షణ ఇచ్చారు. వివిధ రకాల పువ్వులను, బొకేలను, అలంకరణ వస్తువులను బాలలు తయారు చేశారు. ఇటువంటి చేతివృత్తులలో శిక్షణ ఇవ్వడం వల్ల బాలల్లో ఆసక్తి కనబడుతుందని, నైపుణ్యాలు పెరుగుతాయని, పరిశీలన శక్తి, సృజనాత్మక శక్తి బయటకు వస్తాయని రిసోర్స్ పర్సన్ అనసూయా దేవి అన్నారు. అనంతరం బాలలతో తయారు చేసిన వివిధ వస్తువులను, కళాకృతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఐ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ సారథ్యం వహించారు. ఈ కార్యక్రమం అనంతరం బాలలంతా దేశభక్తి గేయాలను ఆలపించారు. అంతకుముందు ఫార్మసీ విద్యార్థి జాన్ ఆధ్వర్యంలో బాలలకు సైన్స్ ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ మృతి

భీమునిపట్నం, మే 21, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం వలందపేట గ్రామ సర్వీసు రోడ్డులో మంగళవారం ఉదయం 7:45ని.కు జరిగిన ప్రమాదంలో విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. తాళ్లవలస పంచాయితీ రాజుల తాళ్లవలస గ్రామానికి చెందిన డి.వెంకటపతి రాజు(65) విజయనగరం జిల్లాలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి రెండేళ్ల క్రితం రిటైర్‌మెంట్ అయ్యారు. అప్పటి నుండి వెంకటపతి రాజు తన సొంత ఊరైన రాజుల తాళ్లవలసలో ఉంటున్నారు. ఈయన మంగళవారం ఉదయం తగరపువలస నుంచి తాళ్లవలస కు స్కూటీపై వస్తుండగా వలందపేట గ్రామం చేరుకునే సరికి ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. దీంతో అతనకు కాళ్లు విరిగి తలకు బలమైన గాయం అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే భీమిలి ఎస్ ఐ జి.హరీష్, ట్రాఫిక్ ఎస్.ఐ.సి.హెచ్.చిరంజీవి సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ. జి.హరీష్ తెలిపారు.

## గంటాను కలిసిన ఐటీడీపీ టీం

భీమునిపట్నం, మే 21, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం ఉమ్మడి కూటమి అభ్యర్థి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుని, భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబుని ఐటీడీపీ టీం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు ఐటీడీపీ టీం పార్టీకి సేవలను కొనియాడి అభినందనలు తెలిపారు. తెలిసిన వారిలో పద్మనాభం మండల ఐటీడీపీ సభ్యులు సంఘం శ్రీను ఉన్నారు.

## ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

### రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్

పాడేరు,మే21,ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ, పి.ఓ, వి.అభిషేక్ స్పష్టం చేశారు. ఈనెల 4న నిర్వహించనున్న ఓట్లు లెక్కింపు ప్రక్రియపై డిగ్రీ కళాశాలలో అరకు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఓట్లు లెక్కింపు నిర్వహణ, స్ట్రాంగ్ రూం నుంచి కౌంటింగ్ హాలుకు ఈవిఎంల తరలింపుపై అధికారులకు అవగాహన కల్పించారు. కౌంటింగ్ హాలులో ఈవిఎంలకు 14 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్లుకు మూడు టేబుల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఓట్లు లెక్కింపు సజావుగా జరగాలన్నారు. ప్రతీ టేబుల్ వద్ద సహాయ రిటర్నింగ్ అధికారి, సూపర్ వైజర్, మరొక సహయకులు ఉంటారని చెప్పారు.

### స్ట్రాంగ్ రూం పరిశీలన..

ప్రతీ రోజు స్ట్రాంగ్ రూం పరిశీలనలో భాగంగా అరకు అసెంబ్లీ నియోజక వర్గం, పార్లమెంటు నియోజక వర్గం ఇవియంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూంలకు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి వివిఎస్.శర్మ, పలువురు తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా సప్లిమెంటరీ పరీక్షలు : జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి

పాడేరు,మే21,ప్రభాతవార్త



జిల్లాలో ఈ నెల 24 నుంచి జరగనున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతీ సంబంధిత అధికారులను ఆదేశించారు. పదో తరగతి సప్లిమెంటరీ, ఆం.ప్ర. సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) నిర్వహించే పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై మంగళవారం డిఆర్ఓ ఛాంబరులో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని అన్నారు. ఉదయం 9.30గం.ల నుంచి మధ్యాహ్నం 12.45గం.ల వరకు జరిగే ఈ సప్లిమెంటరీ పరీక్ష లకు జిల్లావ్యాప్తంగా 1,530 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఇందులో 1,118 మంది రెగ్యులర్ విద్యార్థులు, 412 మంది ప్రైవేటు విద్యార్థులున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 7 పరీక్షా కేంద్రాలను ఎంపికచేయడంతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖాధికారులు, స్క్వాడ్, రూట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పదవ తరగతి మెయిన్ పరీక్షలు మాదిరిగానే సప్లిమెంటరీ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నిరంతరాయంగా విద్యుత్, తాగునీరు, రవాణా వంటి మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని స్పష్టం చేశారు. అనంతరం ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పది పరీక్షలకు 424 మంది, ఇంటర్ పరీక్షలకు 321 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. మధ్యాహ్నం 2.30గం.ల నుంచి సాయంత్రం 5.30గం.ల వరకు పరీక్షలు జరు గుతాయని, జూన్ 10 నుంచి 12వ తేదీ వరకు ఇంటర్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడతాయని వివరించారు. వీటి నిర్వహణ కోసం ఇప్పటివరకు 4 పరీక్షా కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ప్రతీ కేంద్రం వద్ద అధికారులను నియమించడం జరిగిందని ఆమె తెలిపారు. పది సప్లిమెంటరీ పరీక్షలు, ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా జరిగేలా ఆయా అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్.శశికుమార్, పోలీస్, ఆర్.టి.సి, వైద్యఆరోగ్యం, రవాణా, తపాలా, విద్యుత్ తదితర శాఖలకు చెందిన అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్‌పై అక్రమ వసూల ఆరోపణలు

### సమగ్ర విచారణకు ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

పాడేరు,మే21,ప్రభాతవార్త




కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులేజేషన్లో అక్రమ వసూలు ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కి, ఐ.టి.డి.ఏ పిఓకి ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ అధ్యక్షులు ధర్మన్న పడాల్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, అధ్యక్షులు ధర్మన్న పడాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులైజేషన్ కోసం ఆదివాసీ గిరిజన సంఘం అనేక మార్లు పాడేరులో ఉద్యమం నిర్వహించి రాజకీయ డిమాండ్‌గా మార్చడంలో ఆదివాసీ గిరిజన సంఘం విజయం సాధించిందనీ. కానీ అవినీతి అధికారుల వలన అర్హులైన అనేక మంది చాలా ఇబ్బందులు పడుతున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహించిన సిఆర్టీలు రెగ్యులేషన్‌లో అధికార్లు అక్రమాలకు పాల్పడినట్లు కొంతమంది సీఆర్టీలు ఆరోపణ చేస్తున్న నేపథ్యంలో సమగ్ర విచారణ నిర్వహించాలనీ గిరిజన సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా అధికార్లకు ఫైల్ పంపకుండా రాష్ట్ర అధికార్లు, వైద్య ఆరోగ్య శాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కుమ్మక్కై అక్రమ వసూలు చేశారనీ ఒక్కరి నుండి రాష్ట్ర ప్రభుత్వ అధికార్లకు ఒక లక్ష రూపాయలు, జిల్లా అధికార్లకు 25వేల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని, కొంత మందికి అర్హత లేక పోయినా రెగ్యులైజేషన్ చేశారని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, అధ్యక్షులు ధర్మన్న పడాల్ ఆరోపించారు. ప్రభుత్వం సమగ్ర విచారణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ప్రభుత్వాన్ని కోరింది.


## ఉక్కు కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించాలి

గాజువాక,మే 21,ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ ఉక్కు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్టీల్ ప్లాంట్ లోని కోకో ఒవేన్, సెంటర్ ప్లాంట్, ఆర్ఎంహెచ్‌పి, బ్లాస్ట్ ఫర్నిస్, ఎస్ఎంఎస్, మిల్స్, ఆక్సిలరీ షాప్స్ అన్ని విభాగాలను విభాగాధిపతి కార్యాలయం ఎదుట స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్‌లోని ఐఎన్‌టియుసి మినహా మిగిలిన కార్మిక సంఘాలన్నీ ధర్నాలు నిర్వహించారు. వీటిలో యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున కార్మికుల నినదించారు. అనంతరం విభాగాధిపతు లకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ చరిత్రలోనే లేనివిధంగా నేటి యాజమాన్యం కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని వారు తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు న్యాయంగా రావలసిన వేతనాలను ఆలస్యం చేసి కార్మికుల ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేస్తుందని వారు వివరించారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని స్థితిలో స్టీల్ యాజమాన్యం లేదని కావాలనే ఈ చర్యలకు దిగిందని వారు తీవ్రంగా తప్పు పట్టారు. కనుక యాజమాన్యం నుంచి వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు.రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు పి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, గంగాధర్, టివికె.రాజు, నీలకంఠం, పుల్లారావు, మరిడయ్య, కె.బాలశౌరి, బియ్యం మధుసూదన్, వి ప్రసాద్, కెఆర్‌కె రాజు, డి.సత్యనారాయణ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పరంధామయ్య, సిహెచ్ సన్యాసిరావు, డి.సురేష్ బాబు, డి.వి.రమణారెడ్డి, రామ్‌కుమార్, కార్మికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 144 సెక్షన్‌తో పాటు 30 అమల్లో ఉందని పోలీస్ హెచ్చరిక



గొలుగొండ, మే 21, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల అనంతరం గ్రామాల్లో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు కవ్వింపు చర్యలు చేపట్టవద్దని 144 సెక్షన్‌తో పాటు సెక్షన్ 30 కూడా అమల్లో ఉందని గోల్కొండ ఎస్సై బి.కృష్ణారావు తెలిపారు. గోల్కొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం వచ్చే నెల 19 వరకు పూర్తిస్థాయి ఎన్నికల నియమావళి అవలంభించి పలు సెక్షన్ల అమల్లో ఉన్నాయని తెలిపారు. 144 సెక్షన్‌తో పాటు సెక్షన్ 30 కూడా కౌంటింగ్ అనంతపురం కొనసాగుతుందని ఈ సందర్భంగా అన్నారు. రాజకీయ పార్టీలు సామాన్య ఓటర్లు సానుభూతిపరులు చట్టాన్ని గౌరవించాలని హెచ్చరికలను పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. అలాగే రాజకీయ పార్టీల ప్రోత్బలంతో ఇటువంటి కవ్వింపు చర్యలు చేపట్టిన ఆయా రాజకీయ పార్టీలు బాధ్యత వహించబడువలసి ఉంటుందని పేర్కొన్నారు వచ్చే నెల నాలుగో తేదీ కౌంటింగ్ అనంతరం ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు గాని కానీ నిర్వహించేందుకు అనుమతిలేదని ఈ సందర్భంగా తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలు ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే తగుచర్యలతో పాటు కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని ఎస్ఐ పేర్కొన్నారు. గ్రామాల్లో ఇటువంటి చర్యలు చేపట్టిన ముందస్తు సమాచారంతో పాటించాలని వివరించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన చేస్తే తగు చర్యలతో పాటు కేసులు నమోదు తప్పనిసరి అని అందుకు బాధ్యుల్ని ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై బీ.కృష్ణారావు తెలిపారు.

## ఆర్.ఎం.పి వైద్య నిర్లక్ష్యంపై ఏడిఎంహెచ్‌వో విచారణ

గొలుగొండ, మే 21, ప్రభాతవార్త



ఆర్.ఎం.పి వైద్య నిర్లక్ష్యంపై విచారించిన ఏడిఎంహెచ్‌వో ప్రశాంతి అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఈఎల్ పురంలో ఆర్ఎంపి వైద్యుడు నిర్వహిస్తున్న అనధికారక వైద్య సేవలపై అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ ప్రశాంతి మంగళవారం విచారణ నిర్వహించారు. వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను ఆధారంగా చేసుకుని మృతుడి కుటుంబాన్ని ముందుగా పరామర్శించి అతనికి అందించిన వైద్య సేవలపై ఏఎల్ పురంలో అల్లూరి క్లినిక్ వద్ద విచారణ కొనసాగించారు. మృతుడు అనారోగ్యంతో అల్లూరి క్లినిక్‌లో చేరి ఎన్ని రోజులవుతుంది స్థానిక ఆర్ఎంపి వైద్యుడు అందించిన సేవలు చేసిన వైద్యంపై ఈ విచారణలో ఆరా తీశారు. అలాగే రోగికి ఆర్ఎంపి వైద్యులు వారం రోజులు పాటు కొనసాగించిన ట్రీట్‌మెంట్ వివరాలు నమోదు చేశారు. అర్హతతో ట్రీట్‌మెంట్ చేశారో ఆరా తీస్తూ పలుకోనాల్లో విచారణ కొనసాగించారు. మృతి చెందిన వ్యక్తి బంధువులు అత్యవసర వైద్యం కోసం ఆడిన ఎందుకు నిర్లక్ష్యం చేశారని వంశంపై పూర్తిస్థాయి విస్తరణ చేపడుతున్నామని ఏడిఎంహెచ్వో తెలిపారు. ఏఎల్ పురంలో నిర్వహిస్తున్న అనధికారిక ల్యాబ్లు, ఆర్ఎంపి వైద్యుల వివరాలను ఈ సందర్భంగా నమోదు చేశారు స్థానిక ప్రభుత్వ వైద్యాధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆర్ఎంపీలు ప్రైవేట్ క్లినిక్లు కొనసాగిస్తున్నారని అవగాహనకు వచ్చారు. తుది నివేదిక జిల్లా అధికారికి అందజేసి ఈ అనధికారిక లేబలపై చర్యలకు సిఫార్సు చేస్తున్నట్లు ఏడిఎంహెచ్వో తెలిపారు. వారం రోజులు పాటు అనాధికారిక క్లినిక్‌లో చికిత్స అందించడంపై చర్యలు తీసుకుంటామని ఏడిఎం హెచ్ఓ తెలిపారు. అంతకుముందు ఏ ఎల్ పురంలో ఆర్ఎంపి వైద్యులందరూ కలిసి మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.

## నేటి పౌరసమాజానికి ఆదర్శం సున్నం రాజయ్య కుటుంబం

### గొప్పలకు పోని, సాంప్రదాయం వీడని మహిళ చుక్కమ్మ

వి.ఆర్.పురం, మే 21,ప్రభాతవార్త



నేటి తరం పౌర సమాజానికి భద్రాచలం మాజీ ఎం.ఎల్.ఎ దివంగత నేత సున్నం రాజయ్య కుటుంబం ఆదర్శమని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. భారత కమ్యూనిష్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం నుండి భద్రాచలం శాసన సభ్యులుగా మూడు సార్లు ఎన్నికైన సున్నం రాజయ్య ఎంత నిరాడంబరంగా జీవించారో అందరికి తెలిసిందే. రాజయ్య సతీమణి చక్కమ్మ సైతం గొప్పలకు పోని, సాంప్రదాయం వీడని నికాసైన మహిళ. ఆమె స్వగ్రామంలో గ్రామస్తులందరిలో కలిసి, అందరిలో తాను ఒకటిగా అన్ని పనులు చేస్తారు. మన్యంలోని గిరిజనులు (మహిళలు) చేపల షికారు చేయటం వారి అనువాయితీ. చుక్కమ్మ గ్రామస్తులందరితో కలిసి చేపల షికారు చేస్తారు. ప్రస్తుతం మన్యంలో తునికాకు సేకరణ జరుగుతుంది. రాజయ్య సతీమణి చుక్కమ్మ గిరిజనులందరితో కలిసి తునికాకు సేకరణలో పాల్గొంటున్నారు. మంగళవారం ప్రభాతవార్త సున్నం రాజయ్య ఇంటికి ఒక పని నిమిత్తం వెళ్ళగా, చుక్కమ్మ అప్పుడే అడవి నుండి తునికాకులు తీసుకొని వచ్చి, ఆమె అత్త కన్నమ్మ (సున్నం రాజయ్య తల్లి)తో కలిసి ఆకులు కట్టలు కడుతు కనిపించారు. ప్రభాతవార్తకు ఆ కుటుంబంతో ఉన్న చనువుతో, ఇదేమిటి అక్క నీవు ఆకులు కడుతున్నావు అని పాలకరించగా ఆమె ఇలా అన్నారు. అవును అన్నా నేను ప్రతీ ఏట తునికాకు కొస్తానుగా, అలాగే రెండు రోజులుగా తునికాకు కోతకు వెళ్తున్నానని సమాధానం చెప్పారు. భర్త సర్పంచ్ అయితేనే, భార్యలు ఇంటి నుండి బయటకు పోకుండా దర్జాగిరి చెలాయించే ఈ రోజుల్లో, తన భర్త మూడు సార్లు ఎం.ఎల్.ఏగా పనిచేసినా, ఎలాంటి గొప్పలు ఎరుగక, అతి సామాన్యురాలిగా గడుపుతున్న చుక్కమ్మను, నేటి తరం ప్రజా ప్రతినిధుల భార్యామణులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్‌పై అవగాహన కార్యక్రమం

యలమంచిలి, మే 21, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో గల శాఖా గ్రంథాలయంలో సమ్మర్ కాంప్‌లో భాగంగా విద్యార్థులకు మంగళవారం ఇంగ్లీష్ గ్రామర్, నీతి కథలు, జనరల్ నాలెడ్జ్, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాల్గొన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు వై.అప్పారావు, కె.దుర్గారావు, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ వి.ఆనంద్ అధ్యక్షత కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు..



నక్కపల్లి, మే 21, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ఎన్టీఆర్ కాలనీ వద్ద జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను టీడీపీ అభిమానులు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావులు కలసి కేక్ కట్ చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి రాము, మైలపల్లి సతీష్, వాసపలి శివాజీ, పిక్కి పోతురాజు, తాతాజీ, లోవరాజు, సూదుల రాంబాబు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయాలు ఇలా తగలడ్డాయి...

### సుమారు నెలరోజులుగా జాడలేని అధికారులు -పరిపాలన వద్దు... కౌంటింగే ముద్దు..

అనకాపల్లి, మే 21, ప్రభాతవార్త

ఘనత వహించిన రెవెన్యూ శాఖ ఎన్నికల వంకతో సుమారు నెలరోజులు గా కార్యాలయాలకు దూరంగా ఉంది. ప్రజలు ఈ కార్యాలయాలకు రావడం, ఎవరూ లేరు... ఎలక్షన్ డ్యూటీ అని అటెండర్లు చెప్పడం వీరు విసుక్కుంటూ వెనుదిరగడం నెలరోజులకు పైగా ప్రతిరోజూ జరుగుతున్న తంతు ఇది. గతంలో ఎన్నికల సీజన్లు వచ్చినా ఇపుడంత దారుణంగా ఎపుడూ లేదు. ఎన్నికలు ట్రైనింగ్ అంటూ కొంతకాలం, తర్వాత కౌంటింగ్ ట్రైనింగ్ అంటూ ఇపుడు అందుబాటులో లేకుండా పోయారు. అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో మండలాలలోనే ఈ దారుణం ఎక్కువగా కనిపిస్తుంది. ఎన్నికల విధులు జిల్లా కలెక్టర్ కొందరికి అప్పగించారు ఓకే. మరికొందరు ఈ వంకతో దుమ్మా కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే తమకు కాసుల వర్షం కురిపించే పనుల విషయంలో మాత్రం కార్యాలయానికి వచ్చి కొందరు అధికారులు పనులు చక్కబెట్టుకోవడం విశేషం. మరి ప్రజల అత్యవసర పనులు కూడా అలా చేయొచ్చుగా? మండలాల పరిస్థితి ఈ విధంగా ఉండగా అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం పరిస్థితి మరీ ఘోరం. మంగళవారం ఒక వ్యక్తి ఈ కార్యాలయంతో పని ఉండి వచ్చి చూసి ఆశ్చర్యపోయాడు. ఒంటిగంట 11నిముషాల సమయంలో అటెండర్లు తప్ప ఏ ఒక్క ఉద్యోగి కనిపించకపోవడంతో విషయం మీడియా దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది మీడియా వారు వెళ్లి పరిశీలించి ఆర్డీవో ను వివరణ కోరారు. కౌంటింగ్ కనుక ఎవరూ లేరని ఆయన చాలా గర్వంగా స్పష్టం చేసారు. ప్రజలకు అత్యవసర సేవలు అందించే రెవెన్యూ శాఖను ఈ విధంగా పూర్తిగా నిర్వీర్యం చేయడం ఎంతవరకూ సమంజసమో జిల్లా కలెక్టర్ చెప్పాలి. అసలు కౌంటింగ్‌కు ఎంతమంది సిబ్బంది ని తీసుకున్నారు? వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న సిబ్బందిని, ఉద్యోగులను ఎంతమందిని తీసుకున్నారు? రెవెన్యూ శాఖనే పూర్తి స్థాయిలో ఎందుకు బలితీసుకున్నారు? ఎంతమంది ప్రజలు ఈ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు? అధికారులు ఎన్నికల హడావుడిలో ఉండడంతో కొంతమంది ఛడీ చప్పుడు లేకుండా తెలివిగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఫిర్యాదు చేద్దామంటే అధికారులు అందుబాటులో లేరు. ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా జూన్ 4 తర్వాత చూద్దాం అని చెబుతున్నారని, ఇంత ఘోరమైన పరిస్థితి గతంలో ఎపుడూ లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా మునగపాక మండలంలో ఒక రియాల్టర్ బరి తెగించి ఇరిగేషన్ కాలువలను కప్పివేసి ఎటువంటి అనుమతులు లేకుండా పనులు శరవేగంగా పనులు చక్కదిద్దుకుంటున్నారు. ఈ విషయమై ఫిర్యాదు చేద్దామంటే కార్యాలయంలో అటెండర్ తప్ప ఎవరూ లేరు. ఫోన్‌లో తహశీల్దార్‌కు ఫిర్యాదు చేద్దామంటే ఫోన్‌లో కూడా దొరకడం లేదు. పాపం ఎన్నికల పనులు ఎంత కష్టపడి చేస్తున్నారో ఏమో... ఫోన్‌కు ఆన్సర్ ఇవ్వడానికి కూడా సమయంలేని సదరు తహశీల్దార్ అంకితభావంకు నిజంగా జోహార్లు అర్పించాలి. ఇదీ రెవెన్యూ అధికారుల తీరు. అంటే అక్రమార్కులతో చేతులు కలిపి మీ పనులు చక్కదిద్దుకోండని సలహాలు కూడా వీరే ఇస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది.

## భూ మాయాజాలం

### తిమ్మాపురంలో కొండ ఆక్రమణ -సొసైటీ సభ్యుల పేరుతో ఇళ్ల నిర్మాణాలు -అదే ముసుగులో గ్రావెల్ మాఫియా -రెవెన్యూ అధికారుల జాడేది ..? -జిల్లా కలెక్టర్ మల్లికార్జున దృష్టి సారించాల్సిందే

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అటు సాగర తీరం.. ఇటు పచ్చని కొండలు.. మధ్యలో అందాల నగరం విశాఖపట్నం.. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరం ఇదే. ఈ నగరం ప్రకృతి అందాలకు పెట్టింది పేరు.. కానీ అక్రమార్కుల పుణ్యామా అని అందమైన ప్రకృతి నాశనం అవుతుంది ..ముఖ్యంగా గ్రేవెల్ మాఫియా పచ్చటి కొండలను సైతం తొలి చేస్తోంది. ప్రయివేటు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే భూ రాబందులు ద్రుష్టి పచ్చటి కొండలపైన పడింది.. రాత్రి అయితే చాలు జేసీబీలతో కొండలను తవ్వి లారీలతో దర్జాగా మట్టి, రాయి తరలించుకుపోతున్నారు. ఆ తర్వాత అక్కడ నిర్మాణాలు చేపడుతున్నారు. విశాఖలో ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారుల జాడ మాత్రం కనపడదు.. ఇంతకీ కొండను తవ్వి ఇళ్ల నిర్మాణాలు జరుపుతున్నది ఎక్కడో కాదు ..! భీమిలి సాగరతీరానికి అనుకొని ఉన్న తిమ్మాపురం ప్రాంతంలో.. స్థానికంగా ఉండే ఓ వ్యక్తి సొసైటీ పేరుతో కొండను మొత్తం తొలిచేస్తున్నాడు. గ్రావెల్‌ను లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ ఆ స్థలాన్ని చదును చేసుకుంటూ ఫ్లాట్స్ విభజించి విక్రయించేస్తున్నాడు.

### కొండ ఆక్రమణ.. సొసైటీ సభ్యుల పేరుతో ఇళ్ల నిర్మాణాలు..

ప్రశాంతత, ఆహ్లాదం కలబోసిన ప్రాంతమే విశాఖ నగరం. అందులో భీమిలి బీచ్ రోడ్డు ప్రాంతమంటే చెప్పనవసరమే లేదు.. ప్రకృతి ఒడిలో ఉన్నట్టే. ఓ వైపు సముద్రం, చుట్టూ పచ్చటి కొండలతో భీమిలి ప్రాంతం ఎంతో అందంగా ఉంటుంది. అలాంటి ప్రాంతంలో 48 గజాలు స్థలం ఉండడమే గొప్పగా భావిస్తారు.. అలాంటిది ఈ ప్రాంతంలో ఓ వ్యక్తి ఏకంగా కొండనే కబ్జా చేసేశాడు. కొండను తొలి చేసి సొసైటీ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేసేశాడు. ది విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రై ఫిష్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌కు రెవెన్యూ అధికారులు స్థలాలు కేటాయించారని చెప్పుకొంటూ కొండను సైతం తవ్వేస్తున్నాడు. నిజంగా ప్రభుత్వమే సొసైటీకి స్థలమిస్తే ఓ రెవెన్యూ అధికారిని నియమించి ఆయన పర్యవేక్షణలో ఫ్లాట్లు వేసి సొసైటీ సభ్యులకు అందిస్తారు. కానీ ఇక్కడ మాత్రం సదరు వ్యక్తి కనుసన్నల్లోనే ఈ వ్యాపారం అంతా కొనసాగుతోంది. రాత్రి సమయాల్లో, ఇతర సెలవు దినాల్లోనూ, యథేచ్ఛగా కొండను తవ్వి గ్రావెల్‌తో లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నాడు. ఇంత జరుగుతున్నా ఇప్పటి వరకు రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్ అధికారులు స్పందించకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ది విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రై ఫిష్ కో -ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరుతో సదరు వ్యక్తి ఈ కథ మొత్తం నడిపిస్తున్నా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ నాయకుల అండదండలు ఏమైనా ఉన్నాయా అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

### గ్రావెల్ తరలిస్తే కఠిన చర్యలు : భీమిలి తహశీల్దార్ గోవింద..

భీమిలి సాగరతీరంకు ఆనుకొని ఉన్న తిమ్మాపురం ప్రాంతంలోని కొండను తవ్వి గ్రావెల్ తరలింపు, ఇళ్ల నిర్మాణాలపై ప్రభాతవార్త భీమిలి తహశీల్దార్ గోవిందను వివరణ అడుగగా దీనిపై సమగ్ర విచారణ జరుపుతున్నామని అన్నారు. గ్రావెల్ తరలిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని అన్నారు. అలాగే అనధికారికంగా జరుగుతున్న నిర్మాణాలను నిలిపివేశామన్నారు. నిర్మాణాలకు సంభందించిన పట్టాలను పరిశీలించి తగు చర్యలు తీసుకొంటామని ప్రభాత వార్తకు చెప్పారు.

## కౌంటింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయాలి : జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్



శ్రీకాకుళం, మే 21 ప్రభాతవార్త

జూన్ 4వ తేదీన నిర్వహించే కౌంటింగ్ కోసం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ నిర్వహణ ముందస్తు ఏర్పాట్లుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ నవీన్ మాట్లాడుతూ ఒక్కొక్క హాల్‌లో అబ్జర్వర్‌కి ఒక సహాయకులు ఉండాలన్నారు. టేబుల్ అరేంజ్మెంట్ సంబంధించి డ్వామా పీడీ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. శిక్షణా తరగతులకు సంబంధించి మొదటి విడత ర్యాండమైజేషన్ మే 25న జరగనుండగా, దీని కోసం చేపట్టాల్సిన పనులపై కూడా సమీక్షించారు. తరగతుల నిర్వహణ కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన సూచనల ననుసరించాలన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై పూర్తి శిక్షణ అందజేయాలని, 23వ తేదీన ఆర్ఓలకు ఎఆర్ఓలకు కూడా శిక్షణా తరగతులు జరుగనున్నాయన్నారు. లెక్కింపు ప్రక్రియకు సంబంధించి మూడు అంచెలలో శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. మీడియా సెంటర్ ఏర్పాట్లుపై జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారితో సమీక్షించి చేపట్టాల్సిన పనలపై సమీక్షించి తదుపరి సూచనలు అందజేశారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం తదితర ఏర్పాట్లుపై డిప్యూటీ సీఈఓతో సమీక్షించారు. కౌంటింగ్ హాల్ ఏర్పాట్లుపై ఆరా తీసి కౌంటింగ్‌హాల్ ఏర్పాట్లుపై ఈసీఐ సూచనలు తప్పక పాటించాలని, సీసీ టివి ఏర్పాట్లు, వీడియోగ్రాఫర్స్ ఏర్పాట్లుపై సూచనలు అందజేశారు. అనంతరం సెక్యూరిటీ ఏర్పాట్లుకు సంబంధించి మొబైల్ కలెక్షన్ కౌంటర్, మెటల్ డిటెక్టర్, ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఏర్పాట్లుపై పోలీసులకు సూచనలు అందజేశారు. నిరంతరం విద్యుత్ అందుబాటులో ఉండేలా చూడాలని, ఆటో చార్జర్స్, లైటింగ్ ఏర్పాట్లుపై ట్రాన్స్‌కో ఎస్ ఈకి పలు సూచనలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రంలో మౌళిక సదుపాయాలు ఏర్పాట్లుపై సూడా విసికి, కౌంటింగ్ కేంద్రంలో కావల్సిన స్టేషనరీ ఏర్పాట్లుపై జిల్లా పరిషత్ సీఈఓకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటేశ్వరరావు, సూడా విసి ఓబులేసు, సర్వశిక్ష అభియాన్ పీఓ జయప్రకాష్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎస్ఐసి సి.రాజ్, కిరణ్, డిసిఓ బాలాజీనాయక్, ఎస్ఈ ట్రాన్స్‌కో ఎన్.కృష్ణమూర్తి, డిటిసి చంద్రశేఖర్‌రెడ్డి, డ్వామా పీడీ చిట్టిరాజు, డిప్యూటీ సీఈఓ వెంకట్ రామన్, ఆర్అండ్‌బి ఎస్ఈ జాన్ సుధాకర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సుధ, ఫైర్ ఆఫీసర్ మోహన్‌రావు, ఎల్‌డిఎం సూర్యకిరణ్, ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ, సివిల్ సప్లైస్ డిఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోలు లూజు విక్రయాలు చేపడితే చర్యలు

ఇచ్ఛాపురం, మే 21 ప్రభాతవార్త



పెట్రోలు బాటిళ్లలో లూజుగా విక్రయాలు చేపడితే చర్యలు తప్పవని నియోజకవర్గ ఎన్నికల అధికారి సుదర్శనదొర చెప్పారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో శాంతిభద్రతలపై నాలుగు మండలాల తహశీల్దార్లు, పోలీస్ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. జూన్ 5 వరకు 144వ సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. రెవెన్యూ సహాయకులు దండోరా వేసి ప్రతి రెండు రోజులకొకసారి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ప్రజలు గుమిగూడి ఉండరాదని, సభలు, సమావేశాలు పెట్టరాదని, డిజేలు వినియోగించరాదని, వీధినాటకాలు, స్టేజ్ ప్రదర్శనలు నిర్వహించరాదని చెప్పారు. బాణాసంచా కాల్చరాదని అన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడిన వారిపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐలు ఇమ్మాన్యుయెల్ రాజు, మల్లేశ్వరరావు, ఎస్సైలు సత్యన్నారాయణ, లక్ష్మణ్, రాజేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## జెసిఐ సేవలు వెలకట్టలేనివి



ఇచ్ఛాపురం, మే 21 ప్రభాతవార్త

జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఇచ్ఛాపురం విభాగం సేవలు వెలకట్టలేనివని జెసిఐ జోన్ వైస్ ప్రెసిడెంట్ సాయిసుధీర్ అన్నారు. విశాఖపట్నంలో సంబరం అనే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అధ్యక్షులు షణ్ముఖరావును సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్వరూప్‌కుమార్, నవీన్, పవన్, ప్రేమ్‌సాయి, కాళ్ల జయదేవ్, రాజ్‌కుమార్, గౌరీశంకర్, వెచ్చా రాము, హరీష్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్ గౌడో, అనుదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగోదావరి పోలమ్మ తల్లి పండగ

సంతబొమ్మాళి, మే 21 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో వెలసిన శ్రీగోదావరి పోలమ్మతల్లి వారాల పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏటా గ్రామస్తులంతా ఐక్యంగా ఈ అమ్మవారి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహిస్తుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు అమ్మవారు పురవీధుల్లో డప్పులు, తప్పెటగుళ్లు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు ప్రారంభమై సాయంత్రం 7 గంటలకు ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు అమ్మవారి మొక్కలు తీర్చుకున్నారు. ఈ ఊరేగింపులో అమ్మవారు వెంట చిన్న పెద్ద తారతమ్యం లేకుండా గ్రామస్తులు అంతా సంఘటితంగా తరలి వెళ్లడం విశేషం. ఇలా ఊరేగింపు అనంతరం గోదావరి పోలమ్మ ఆలయం వద్ద ముర్రాటలతో అమ్మవారి మొక్కులు తీర్చుకునానరు. ఈ సందర్భంగా ఎటువంటి అల్లర్లు జరగకుండా సంతబొమ్మాళి పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

వీరఘట్టం, మే 21 ప్రభాతవార్త

మండలంలోని పనసనందివాడ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఏడిఏ కె.రత్నకుమారి చేతుల మీదుగా పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు అందజేశారు. వీటి ధర కిలో 88 రూపాయలు కాగా, రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని ఆమె తెలిపారు. సబ్సిడీ మినహాయించి మిగిలిన 44 రూపాయలు మాత్రమే రైతు చెల్లించవల్సి ఉంటుందని ఆమె తెలిపారు. మండలంలో 63 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు వచ్చాయని ఆమె చెబుతూ ఈ విత్తనాలన్నీ ఆయా రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని ఆమె అన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రత్నకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధునికానికి పునాదిరాయి రాజీవ్

ఆముదాలవలస, మే 21 ప్రభాతవార్త



భారతదేశం ఆదునిక ప్రపంచానికి పునాదిరాయి నాడు రాజీవ్ గాంధీ వేశారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సనపల అన్నాజీరావు అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వన్‌వే కూడలి వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నాజీరావు ఆధ్వర్యంలో రాజీవ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నాజీరావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఉన్న సమయంలో విప్లవాత్మకమైన మార్పులు చేసి చరిత్రలో తనకంటూ సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బస్వ షణ్ముఖరావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రవికుమార్, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు దాలయ్య, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, పూజారి త్రినాధ్, పప్పల అప్పారావు, సనపల వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మోక్షశ్రీకి 'స్పందన' ఆర్థికసాయం

సంతబొమ్మాళి, మే 21 ప్రభాతవార్త



బ్లడ్ క్యాన్సర్‌తో బాధ పడుతున్న చిన్నారి మోక్షశ్రీ కుటుంబానికి బడే కుప్పన్నపేట కేంద్రంగా పని చేస్తున్న స్పందన ఫౌండేషన్ మంగళవారం 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించింది. సారవకోట మండలం, బురుజువాడ గ్రామానికి చెందిన గొర్లె లక్ష్మీనారాయణ చిన్న కూతురు మోక్షశ్రీ (2) గత నెల రోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధ పడుతుంది. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని అగనంపూడిలోని హోమీబాబా కేన్సర్ హాస్పిటల్‌లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. వైద్యం చేయించుకునే క్రమంలో తొమ్మిది నెలలు నిరంతర వైద్యం కొకసాగింపు నిమిత్తం చికిత్స కేంద్రం సమీపంలోనే కుటుంబం మొత్తం వుండాల్సి వచ్చింది. చిన్న చిన్న పనులు చేసి కుటుంబం నెట్టుకొస్తున్న తన పాపకు వైద్యం నిమిత్తం సహాయం కోరగా స్పందన సైన్యం వెళ్లి 10వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించింది. కార్యక్రమంలో ఫల్గుణరెడ్డి, చందు పాల్గొన్నారు. ప్రాంతం ఏదూనా సాయం కోరిన వారికి తక్షణసాయం అందించడంలోనే తమకు సంతృప్తి ఉందని స్పందన అధ్యక్ష, ఉపాధ్యక్షులు షన్ముఖరావు, భూషణ్‌రెడ్డిలు తెలిపారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి తమ పాప ప్రాణాలు నిలబెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు :డిఎస్పీ జి.వి.కృష్ణారావు

వీరఘట్టం, మే 21 ప్రభాతవార్త



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పాలకొండ డిఎస్పీ జి.వి.కృష్ణారావు హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో చెదురు ముదురు సంఘటనలు మినహాయించి ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అన్ని గ్రామాల్లో సీఆర్‌ఫి సి 144 సెక్షన్ ఇంకా అమలులో ఉన్నందున నలుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపులుగా తిరగ రాదన్నారు. అలాగే కౌంటింగ్ జరిగే వరకు, తర్వాత కూడా ప్రజలంతా సహకరించి సమన్వయం పాటించి ఏ విధమైన గొడవలకు వెళ్లరాదని శాంతి యుతంగా ఉండాలని ఆయన కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడడం, వెనుక నుంచి రెచ్చగొట్టే పనులు చేసినా కవ్వింపు చర్యలకు పాల్పడినా తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే అటువంటి వ్యక్తుల యొక్క వివరాలు సేకరించడం జరిగిందని, నాయకులు వారి వారి అభిమానులకు జాగ్రత్తగా ఉండమని సూచించవల్సిందిగా కోరుతున్నామన్నారు. అసాంఘిక శక్తులను ఉపేక్షించేది లేదని బాణాసంచా అక్రమంగా నిల్వ చేయడం నయం గాని తారుమారు చేయడం గాని చేయరాదని, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. పెట్రోల్ బంకుల్లోనూ, గ్రామాల్లో ఉన్న బడ్డీ దుకాణాల్లోను పాన్‌షాపులలోను లూజు పెట్రోల్ అమ్మడం అక్కడక్కడ పెట్రోల్ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని అదే విధంగా గ్రామాల్లో అనుమానస్పద వ్యక్తులు మరియు గ్రామానికి సంబంధం లేని కొత్త వ్యక్తులు ఎవరైనా కొత్తగా గ్రామాల్లో సంచరించినట్లయితే అటువంటి వ్యక్తుల వివరాలు పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో జరుపుకునే ఎటువంటి ఉత్సవాలకు స్టేజి, మైక్ మరియు డాన్స్ బేబీ డాన్స్ వంటి ప్రోగ్రాంలకు ఎటువంటి అనుమతి లేదన్నారు. కావున ప్రజలందరూ నిబంధనలకు లోబడి గ్రామ ఉత్సవాలు, ఇతర కార్యక్రమాలు జరుపుకుని గ్రామ శాంతి భద్రతలను కాపాడడంలో భాగస్వాములు కావల్సిందిగా ఆయన కోరారు. ప్రజలంతా పోలీసు వారికి సహకరించి ఏ విధమైన గొడవలకు వెళ్లకుండా శాంతిభద్రతలకు సహకరిస్తారని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేలా మీ వంతు కృషి చేయాలని డిఎస్పీ కోరారు.



## క్రికెట్ కిట్లు పంపిణీ

సంతకవిటి, మే 21 ప్రభాతవార్త

మండలంలో కృష్ణంవలస గ్రామంలో మంగళశారం చదువుకున్న విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహిస్తూ కృష్ణంవలస వైస్ సర్పంచ్ పాలిన అప్పన్న చేతుల మీదుగా క్రికెట్ కిట్‌లను అందజేయడం జరిగింది. విద్యార్థులందరూ చాలా ఆనందం చెందారు. మనకు చదువే కాదు అన్ని కార్యక్రమాల్లో కూడా పిల్లలు ఉండాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వంకల రంగన్న, టక్కరి సూర్యారావు, వన్నది పెంటన్న, పారిన సింహాద్రి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర నిఘాలో స్ట్రాంగ్ రూమ్‌లు

పార్వతీపురం, మే 21 ప్రభాతవార్త




స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం బందోబస్తుతో పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్‌కుమార్ అన్నారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజవర్గాల ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్‌లను మంగళవారం ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి ఉద్యాన కళాశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎంల భద్రతపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవిఎంలకు మడంచెల భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల తాళాలను వాటికున్న సీళ్లను, సిసి కెమెరాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్‌డ్, సివిల్ పోలీసు బందోబస్తును పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాన్ని నోప్లై జోన్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు రోజు వరకు స్ట్రాంగ్ రూమ్‌లకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమన్వయ లోపం రానివ్వకుండా ప్రత్యేక పోలీస్ అధికారుల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జి ఎనీడసి ఆర్.వి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపుపై తగ్గేదేలే!

సాలూరు, మే 21 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో ఉన్న ప్రతి కార్యకర్త నాయకుడు మళ్ళీ రాజన్నదొర గెలుపు తథ్యమని కాలర్ ఎగరేస్తూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వచ్చేనెల జూన్ 8న విశాఖపట్నంలో రాజన్నదొర అనే నేను అని ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకరాం చేస్తారని ఎంతో కాన్ఫిండెంట్‌గా చెబుతున్నారు. మారుమూల గ్రామం మ త్రివానివలసకు చెందిన పీడిక రాజన్నదొర నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సంచలనం సృష్టించి అలాగే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సాత్వికుడు, సిద్ధాంత పరంగా మంచి వ్యక్తిత్వం ఉన్న నిజాయితీ పరుడుగా నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకున్న ఆయన ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది వైసీపీ జెండాను ఎగుర వేస్తారని పార్టీ శ్రేణులు ఎంతో నమ్మకంగా చెబుతున్నారు. ఎందుకంటే అదిష్టానం దిశ నిర్దేశాలతో పార్టీ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో నిర్వహించి టీడీపీ హయాంలో జరిగిన అక్రమాలను ప్రజలకు వివరించటం ఒక ఎత్తెయితే రాజకీయాలు వ్యూహాలకు సీఎం జగన్ ఇచ్చిన పథకాలు అనుకూల పవనాలను తన వైపు తోడు కావటంతో రాజన్నదొర గెలవడం ఖాయమని చెప్పడం అతిశయోక్తి లేదని శిబిరంలో వారి వాదనంగా చెబుతున్నారు. అలాగే ఇంకో విషయం చెప్పుకోవాలి రాజన్నదొర పక్కాగా గెలుస్తారని ఆయన అభిమానులు లక్షల్లో పందాలు కడుతుంటే టీడీపీ అభ్యర్థి వైపు ఏ ఒక్కరూ డేరింగ్ చేసి పందాలు వేయకపోవడం ఆయన గెలుపుపై వైసీపీ శ్రేణులు మరింత ధీమా వ్యక్తం చేస్తూ మీసం మేలేయడం గమనార్హం. ఏదిఏమైనప్పటికీ వచ్చే నెల 4వ తేదీన వైసీపీ శిబిరంలో ఉన్న కార్యకర్తలకు, నాయకులకు వారి కాన్ఫిడెన్స్ లేక ఓవర్ కాన్ఫెడెన్స్ అని ప్రజలు తీర్పు చెబుతారు.


## మృతి చెందిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక చేయూత

గరివిడి, మే 21 ప్రభాతవార్త :



గర్భాం ఎస్.ఎం.ఎస్ పెరోఅల్లాయిస్ పరిశ్రమలో పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన ఎస్. ఈశ్వరరావు అనే కార్మికుని కుటుంబానికి పరిశ్రమ కార్మికులు, ఉద్యోగులు, యాజమాన్యం అండగా నిలిచింది. కుటుంబాన్ని ఆదుకునేందుకు కార్మిక ఉద్యోగ, వర్గం ముందుకు వచ్చి ఒకరోజు వేతనాన్ని ఈశ్వరరావు కుటుంబానికి అందించి ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించింది. కార్మిక, ఉద్యోగ వర్గాల తరుపున 70 వేలు రూపాయలు ఒకరోజుప వేతనాన్ని పరిశ్రమ యూనిట్ హెడ్ వాకాడ గోపి మృతుడు భార్య కృష్ణవేణికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ కన్సల్టెంట్ మధుబాబు, పరిశ్రమ వివిధ విభాగాల అధిపతులు ఉప్ప శ్రీనివాసరావు, పక్కి శ్రీనివాసరావు, నరిది రాంబాబు, బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అశోక్ గజపతితో ఆర్ఆర్ఆర్ భేటీ...!.





విజయనగరం, మే 21 ప్రభాతవార్త ప్రతినిధి

ఉండి నియోజకవర్గ కూటమి అభ్యర్థి రఘు రామ కృష్ణంరాజు మంగళవారం సాయంత్రం విజయనగరం వచ్చారు. టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక గజపతి రాజుతో కొద్ది సేపు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురూ కాసేపు ముచ్చటించారు. అనంతరం రఘు రామ సతీ సమేతంగా పైడి తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖ నార్త్ కూటమి అభ్యర్థి విష్ణు కుమార్ రాజు, విజయనగరం కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైజాగ్ పిచ్చాసుపత్రిలో వైసీపీ ప్రమాణ స్వీకారం...!.

### రఘు రామ కృష్ణంరాజు ఆక్షేపణ

విజయనగరం, మే 21 ప్రభాతవార్త ప్రతినిధి



ఓట్ల లెక్కింపు అనంతరం విశాఖ పిచ్చాసుపత్రిలో వైసీపీ ప్రమాణ స్వీకారం చేయబోతోందని ఉండి శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థి రఘు రామ కృష్ణంరాజు ఆక్షేపించారు. జూన్ నాలుగవ తేదీన రాష్ట్ర ప్రజలు వైసీపీకి పెద్ద కర్మ నిర్వహించ బోతున్నారని కూడా ఆయన కామెంట్ చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన సతీ సమేతంగా విజయనగరం వచ్చారు. టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురూ కాసేపు ముచ్చటించారు. విజయనగరంలోని పైడి తల్లి అమ్మవారిని రఘు రామ సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమికి 151 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. జగన్‌ని భస్మాసురుడిగా అభివర్ణిస్తూ ఓటమి తర్వాత జగన్ అసెంబ్లీలో అడుగు పెట్టడని కామెంట్ చేశారు. జగన్ పాలనలో విచ్ఛిన్నమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం కేవలం చంద్రబాబు నాయుడికే సాధ్యమని స్పష్టం చేశారు. అస్తవ్యస్థ పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని పరిపాలించడం అంటే ముళ్ళ బాటేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ విజయనగరంలో అశోక్ గజపతి రాజు ఫ్యామిలీని కూడా జగన్ ఇబ్బంది పెట్టాడని విమర్శించారు. తాను ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినా, ఇప్పటికీ తనకి ఢిల్లీతో సత్సంబంధాలు ఉన్నాయని, ఉంటాయని స్పష్టం చేశారు. విశాఖకు రాజధాని రాకపోవడం అనేది ఉత్తరాంధ్రా ప్రజలకు పెద్ద రిలీఫ్ అని ఆయన వ్యాఖ్యానించారు. అశోక్ గజపతి రాజు, విశాఖ నార్త్ కూటమి అభ్యర్థి విష్ణు కుమార్ రాజు, విజయనగరం కూటమి అభ్యర్థిని అదితి గజపతి రాజు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతోనే ఖైదీలలో మార్పు

### జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి

పార్వతీపురం, మే 21 ప్రభాతవార్త :



జైలులో ఉండే ఖైదీలకు సత్ప్రవర్తనతోనే మార్పు రావాలని జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. సోమవారం సబ్ జైలును జిల్లా జడ్జి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడుతూ వారికి సరైన ఆరోగ్య తనిఖీలు చేస్తున్నారో లేదోనని ఆరా తీశారు. మంచి భోజనం వసతి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ కాలం జైల్లో ఎంత మంది ఖైదీలు ఉన్నారు. అలాంటి వారికి ఇప్పటి వరకూ ఎందుకు బెయిల్ రాలేదని జైలు వార్డెన్ మోహన్‌బాబును అడిడారు. బెయిల్ కోసం దరఖాస్తు చేయని ఖైదీలు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొన్నిసార్లు క్షణికావేశం చేసిన తప్పుకు జైలు జీవితం గడపాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. మీరు జైలులో ఉంటే బయట ఉండే నీ కుటుంబం పరిస్థితి గురించి ఆలోచించారా, అనాలోచిత నిర్ణయాలు మంచిది కాదని బయటకు వచ్చిన తరువాతైనా కుటుంబం కోసం సన్మార్గంలో నడవాలని జిల్లా జడ్జి హితవు పలికారు. ఖైదీల హాజరు పట్టికను పరిశీలించి జైలు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి విజయ కల్యాణి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జంట సిరిమానోత్సవాలు

### గొల్లపల్లి, పాతబొబ్బిలి అమ్మవారిజాతర, -ఎన్నికల నిబంధనలకు లోబడి పండగ జాతర -అమ్మవారీని దర్శించుకొన్న ప్రముఖులు

బొబ్బిలి, మే 21 ప్రభాతవార్త



బొబ్బిలిపట్టణ పరిదిలో గొల్లపల్లి శ్రీశ్రీశ్రీదాడితల్లిమ్మ పండగ, పాత బొబ్బిలి సరేపోలమ్మ పండగ అంగరంగ వైభవంగా దాడితల్లి సరేపోల మ్మ సిరిమానోత్సవ సంభరాలు ఉత్తరాంద్రుల ఇలవేల్పులు, భక్తులు పాలిట కొంగుబంగారాలు గొల్లపల్లి దాడితల్లిమ్మవారు, పాతబొబ్బిలి సరేపోలమ్మవార్లు జంట సిరామానోత్సవ సంబరాలు ఘనంగా వేకువ జాము నుంచి రెండుప్రాంతాలలోని భక్తులు సరేపోలమ్మ,దాడితల్లి ఆల యాలకు పోటెత్తారు.ఆలయాలలోని పూజారులకు భక్తులు సమర్పించిన మొక్కబడులను ఆయాదేవతల పాదాల ముందుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. రెండుగ్రామాల నుంచి వచ్చిన భక్తులుకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ప్రసాదంలు కుంకుమ బొట్టు అమ్మవారి ముర్రాటు అందజేసారు.ఎన్నికల నిబందనలు అనుసరించి ఏవిధమైన గళాటాలు జరగకుండా పోలీసులు గట్టిభందోబస్త్‌మధ్య అమ్మవారు సిరిమానోత్సవం నిర్వహించారు. గొల్లపల్లి లో రధారోహనుడు అయిన బత్తిన శంకరరావు, పాతబొబ్బిలిలో బొబ్బిలిఅఖీల్ సిరిమానును ఆధిరో హంచేముందు ఊరుతిరిగాడు భక్తులకు తమఆశీ స్సులుఅందజేసారు.ఉత్సవ కమిటీ పెద్దలు సావు కృష్ణమూర్తినాయుడు,మున్సిపల్ ఛైర్మన్ సావువెంకటమురళీకృష్ణారావు,పాతబొబ్బిలి ఉత్సవ కమీటీ ఛైర్మన్ చోడిగంజిరమేష్‌నాయుడు, ఆద్వర్యం లో అమ్మవారిఉత్సవంలో సాంస్కృతక కార్యక్ర మాలు నిర్వహించారు. ఎత్తైన ప్రభలు విద్యుత్ దీపాలు పెట్టి ఆలకంర ణలతో ఊరేగిం పుచేసారు.. బొబ్బిలిరాజులు కులదైవం దాడి తల్లిఅమ్మవారు కావడంతో ఆర్‌విఎస్ సుజయ కృష్ణరంగారావు, ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌వి ఎస్‌కెకెరంగారావు (బేబినాయన), బొబ్బిలి శాసన సభ్యులు, శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఆయన సోదరుడు శంబంగి వేణు గోలపాలనాయుడు, ఆయన సతీమణి బొబ్బిలి ఎంపిపి శంబంగి లక్ష్మి,ఎంపి బెల్లాన చంద్రశేఖరరావు, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి,అమ్మవారలను దర్శించు కొన్నారు.ఘటీలు ఊరేగింపు జరిగింది.





## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో జ్యోతిక జట్టుకు గోల్డ్

**ఢిల్లీ:** ఆసియా రిలే ఛాంపియన్‌షిప్ ప్రారంభ ఎడిషన్‌లో ఇండియా ఇమిక్స్‌డ్ 4న400 రిలే టీమ్ నేషనల్ రికార్డు బ్రేక్ చేస్తూ గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. కానీ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత మార్కును మాత్రం అందుకోలేకపోయింది. తెలుగమ్మాయి దండి జ్యోతిక ప్రీ, మహ్మద్ అజ్మల్, అమోజ్ జాకబ్, సుభా వెంకటేశన్‌తో కూడిన ఇండియా టీమ్ 3 నిముషాల 14.12 సెకండ్లతో రేసును పూర్తి చేసి టాప్ ప్లేస్ సాధించింది. ఈ క్రమంలో గత ఏడాది ఆసియా గేమ్స్‌లో 3:14:34 సెకన్ల టైమింగ్‌తో నెలకొల్పిన నేషనల్ రికార్డును బ్రేక్ చేసింది. శ్రీలంక 3:17.00 సెకన్లతో సిల్వర్ పతకాన్ని గెలుపొందగా, వియత్నాం 3:18.45 సెకన్లతో బ్రాంజ్ గెలిచింది. వరల్డ్ అథ్లెలిక్స్ రోడ్ టు పారిస్ జాబితాలో ప్రస్తుతం ఇండియా 21వ స్థానంలో నిలిచింది. టాప్ 16లో నిలిచిన జట్లే పారిస్‌కు అర్హత సాధిస్తాయి.



## ప్రపంచ విజేతగా తెలంగాణ అమ్మాయి

### వరల్డ్ పారా అథ్లెటిక్స్‌లో దీప్తికి గోల్డ్

**ఢిల్లీ:** తెలంగాణ అమ్మాయి పరుగుల ప్రపంచాన్ని జయించింది. దేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వీధుల్లో రెపరెపలాడేలా చేసింది. వరంగల్‌కు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. విశ్వ వేదికపై మెరుపు వేగంతో పరుగులు పెట్టిన ఆమె వరల్డ్ రికార్డును కూడా బద్దలు గొట్టింది. జపాన్‌లోని కోబ్ నగరంలో జరిగిన టీ 20 కేటగిరీ విమెన్స్ 400 మీటర్ల ఫైనల్లో దీప్తి 55.07 సెకండ్లతో వరల్డ్ రికార్డు టైమింగ్‌లో టాప్ ప్లేస్ సాధించింది. ఈ క్రమంలో గత ఏడాది పారిస్‌లో అమెరికాన్ బ్రెనా క్లార్క్ 55.12 సెంకడ్లతో నెలకొల్పిన ప్రపంచ రికార్డును దీప్తి బ్రేక్ చేసింది. ఈ టీ 20 కేటగిరీలో టర్కీ అథ్లెట్ ఐసెల్ ఓండెర్ 55.19 సెకన్లు, ఈక్వెడార్‌కు చెందిన లిజాన్షెలా అంగులో 56.68 సెకన్లలో సిల్వర్, బ్రాంజ్ గెలిచారు. కాగా మెన్స్ ఎఫ్ 56 కేటగిరీ డిస్కస్ త్రోలో ఇండియా అథ్లెట్ యోగేశ్ కతునియి 41.80 మీటర్లతో సిల్వర్ గెలిచాడు. మెన్స్ షాట్‌పుట్ ఎఫ్ 34 క్లాస్‌లో భాగ్యశ్రీ జాదవ్ 7.56 మీటర్లతో స్విల్ ఖాతాలో వేసుకుంది.

# నాకౌట్‌లోనూ అదరగొట్టేనా?

### నేడు రాజస్థాన్‌తో బెంగళూరు హైటెన్షన్ మ్యాచ్

### ఐపిఎల్ టైటిల్ పైనే రాయల్ ఛాలెంజర్స్ దృష్టి

### గత ఎలిమినేటర్ మ్యాచ్‌ల్లో ఆర్‌సిబి ట్రాక్ రికార్డులివే




**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇప్పుడదో చరిత్ర సృష్టించిన టీమ్. అటువంటి బెంగుళూరు జట్టు గత 16 సీజన్ల నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్ కోసం ఎదురు చూస్తోంది. ఈ సీజనులో కూడా ప్రారంభం నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టైటిల్ కోసం పోటీలో ఉంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ తర్వాత పురుషుల జట్టు కూడా అగ్రస్థానానికి చేరుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే అదేమీ జరగ లేదు. తొలి మ్యాచ్‌లోనే చెన్నై సూపర్ కింగ్స్ ఓటమి చవి చూడాల్సి వచ్చింది. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ గెలిచి మళ్లీ విన్నింగ్ ట్రాక్‌లోకి వచ్చేందుకు ప్రయత్నించింది. కానీ వరుసగా ఆరు పరాజయాలు ఎదురయ్యాయి.

దీంతో బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుందని ఎవరూ ఊహించ లేదు. అయితే గోడకు కొట్టిన బంతిలా రాయల్ ఛాలెంజర్స్ గట్టిగా తిరిగొచ్చింది. వరుస విజయాలతో అనూహ్యంగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మూడు సార్లునఫైనల్ ఆడింది. మొత్తం 16 ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలోలన 14 సార్లు ప్లే ఆఫ్స్‌లు ఆడే అవకాశం లభించింది. అలాగే మూడు ఎలిమినేటర్ మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఐపీఎల్ 2020లో రాయల్ ఛాలెంజర్స్ మొదటిసారి ఎలిమినేటర్ రౌండ్‌కు చేరకుకుంది. నాలుగో స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో అప్పుడు బెంగుళూరు ఆడింది. అయితే 6 వికెట్ల తేడాతో ఆ మ్యాచ్‌లో బెంగుళూరు ఓడిపోయింది. ఆ తర్వాత 2021లో మళ్లీ ఎలిమినేటర్ రౌండ్‌లో చోటు దక్కించుకుంది. అయితే కోల్‌కతా నైట్ రైడర్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కలలపై నీళ్లు చల్లింది.

2022లో మూడోసారి రాయల్ ఛాలెంజర్స్ ఎలిమినేటర్ రౌండ్‌లోకి ప్రవేశించింది. ఆ సమయంలో లక్నో సూపర్ జెయింట్‌ను ఓడించి రెండో క్వాలిఫయర్ రౌండ్‌కు చేరుకుంది. కానీ అక్కడ రాజస్తాన్ రాయల్స్ చేతితో ఓడిపోయింది. ఈ విధంగా ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ ఇప్పటికి మూడు సార్లు ఎలిమినేటర్ దశకు చేరుకుంది. కానీ ఈ సారి బెంగుళూరు జట్టు ఫామ్ చూస్తుంటే చరిత్ర చెరిపేసే అవకాశం ఉందనే చర్చ క్రికెట్ అభిమానుల్లో జరుగుతోంది.

వరుస పరాజయాలతో ప్లే ఆఫ్స్‌కు చేరుకునే పరిస్థితి లేకుండా ఇంటి దారి పట్టే సమయంలో ఎవరూ ఊహించని విధంగా వరుసగా 6 మ్యాచ్‌లు గెలిచి ఎలిమినేటర్ రౌండ్‌కు చేరుకోవడం అనుకున్నంత ఈజీ కాదు. నెట్ రన్ రేట్ కూడా అంతే ముఖ్యమైంది. అన్ని ఒత్తిళ్లను అధిమించి మరీ రాయల్ ఛాలెంజర్స్ జట్టు పుంజుకుంది. ఇదే జోరు కొనసాగిస్తే ఐపీఎల్ టైటిల్‌ను ఈ సారి సాధించ అవకాశాలు ఉంటాయనేది వ్యక్తమవుతోంది.

## టీమిండియాలో శివమ్ ఔట్, రింకూ ఇన్!

### వరల్డ్ కప్ జట్టులో ఛేంజింగ్



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17 వ సీజను మరో వారం రోజుల్లో ముగియనుంది. ఇదే సమయంలో జూన్ 2 నుండి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ ప్రారంభమవుతోంది. ఈ టోర్నీలో పాల్గొనే భారత్‌తో సహా ఇతర దేశాలు ఇప్పటికే తమ తమ జట్లును ప్రకటించాయి. అయితే ఈ టీమ్‌ల్లో ఏమైనా మార్పులు, చేర్పులు చేయదలచు కుంటే ఈ నెల 25 లోపుగా అందుకు అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా జట్టులో స్వల్ప మార్పులు చేసేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు పూర్తవుతున్న తరుణంలో అందులో పెరఫార్మెన్స్‌ను ఆధారంగా చేసుకుని ఈ మార్పు చేయబోతున్నట్లు సమాచారం. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజన్‌లో ఫస్ట్ హాఫ్‌లో అదరగొట్టిన చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ శివమ్ దూబె సెకెండ్ హాఫ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. స్పిన్నర్లు అద్భుతంగా ఎదుర్కొంటాడని పేరొందిన దూబె ఇప్పుడు అదే స్పిన్ బౌలింగ్ అతడి బలహీనతగా మారింది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి కోల్‌కతా నైట్ రైడర్స్‌కు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడడంతో ఏకంగా అతడికి టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే టీమిండియా జట్టులో సెలక్టర్లు చోటు కల్పించారు. అయితే వరల్డ్ కప్ టోర్నీకి ఎంపికైన తర్వాత అతడి ఆటతీరు పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు ఆడుతున్నది నిజంగా దూబేనేనా అన్నట్లుగా ఉంది. తొలి 9 మ్యాచ్‌ల్లో 172.4 స్ట్రైక్ రేట్‌తో 350 పరుగులు చేసిన దూబే, చివరి 5 మ్యాచ్‌ల్లో కేవలం 46 పరుగులు మాత్రమే చేశాడు. తొలి 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 26 సిక్సర్లు బాదిన శివమ్ చివరి 5 మ్యాచ్‌ల్లో కేవలం 2 సిక్సర్లు మాత్రమే కొట్టాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన కీలక మ్యాచలో దూబె 15 బంతుల్లో కేవలం 7 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో టీ 20 ప్రపంచ కప్‌నకు ముందు శివమ్ దూబె ఫామ్ భారత్ జట్టు మేనేజ్‌మెంట్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్టును ఇప్పటికే ప్రకటించిన టీమిండియా సెలక్టర్లు ఈ నెల 25వ తేదీ లోపు ఇందులో మార్పులు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో రిజర్వ్ జాబితాలో ఉన్న రింకూ సింగ్‌కు ప్రధాన జట్టులోకి ప్రమోట్ చేసి మెయిన్ టీమ్‌లో ఉన్న శివమ్ దూబెకు స్టాండ్‌బై టిస్ట్‌లోకి డిమోట్ చేయనున్నట్లు వెల్లడవుతోంది.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం రోజంతా ఒడుదుడుకుల్లో కొనసాగి చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో బిఎస్‌ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ తొలిసారిగా 5 లక్షల కోట్ల డాలర్ల మార్కుకు చేరింది. భారతీయ కరెన్సీ ప్రకారం ఈ విలువ రూ.414.46 లక్షల కోట్లుగా ఉంది. 2023 నవంబరులో నాలుగు లక్షల కోట్ల డాలర్ల మార్కు అందుకున్న బిఎస్‌ఇ మార్కెట్ విలువ మంగళవారం మరో మైలురాయిని అందుకుంది. ఈ క్రమంలో ఉదయం నష్టాల్లో కొనసాగిన దేశీయస్టాక్‌మార్కెట్లు ముగింపు నాటికి నష్టాల నుంచి కోలుకుని ఫ్లాట్ ముగింపును చూశాయి. దీంతో సెన్సెక్స్ 53 పాయింట్లు నష్టపోయి 73,953.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.05 పాయింట్లు లాభపడి 22,529.05 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 151 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి మాత్రం 199 పాయింట్ల మేర లాభాన్ని నమోదు చేసింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో మెటల్ స్టాక్స్ ఉత్తమ పనితీరును కనబరిచాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.31గా ఉంది.



ఎన్ఎస్ఇలో హిండాల్కో, కోల్ ఇండియా, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, అదానీ పోర్ట్స్, సిప్లా, దివీస్ ల్యాబ్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బిపిసిఎల్, బ్రిటానియా, టెక్ మహీంద్రా, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, గ్రాసిమ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఓఎన్‌జిసి, బజాజ్ ఫైనాన్స్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో నెస్లే ఇండియా, హీరో మోటోకార్ప్, మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ లైఫ్, ఎల్‌టి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హిందుస్థాన్ యూనిలీవర్, టిసిఎస్, ఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, విప్రో, బజాజ్ ఫిన్ సర్వ్, ఐటిసి, డాక్టర్ రెడ్డీస్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వెరిటాస్ ఐపిఒ లిస్టింగ్ భేష్

**ముంబై, మే 21:** వెరిటాస్ అడ్వర్టైజింగ్ ఐపిఒ మంగళవారం కంపెనీ షేర్లు ప్రీమియం ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. ఇన్వెస్టర్ల నుంచి కనిపించిన కొనుగోళ్ల కోలాహలంతో షేర్లలో విపరీతమైన లిస్టింగ్ ఉంది. వెరిటాస్ అడ్వర్టైజింగ్ షేర్లు మంగళవారం ఒక్కోటి రూ.275 వద్ద లిస్ట్ అయ్యాయి. వాస్తవానికి కంపెనీ ఇష్యూ గరిష్ఠ ధర రూ.114 కంటే ఇది 144 శాతం ప్రీమియం రేటు వద్ద మార్కెట్లోకి అడుగుపెట్టాయి. దీనికి తోడు లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు మార్కెట్లో కొనుగోళ్ల కోలాహలంతో 5శాతం పెరిగి ఇంట్రాడేలో గరిష్ఠంగా రూ.288.75 స్థాయికి చేరుకున్నాయి. ఎన్ఎస్ఇ కేటగిరీలో మార్కెట్లోకి వచ్చిన ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం మే 13న తెరుచుకుంది. తాజా ఐపిఒ నుంచి కంపెనీ మార్కెట్ల నుంచి రూ.8.48 కోట్లను సమీకరించింది. ఇష్యూ మూడు రోజుల సమయంలో ఐపిఒ ఏకంగా 621.62 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఐపిఒ దరఖాస్తులను పరిశీలిస్తే, రిటైల్ ఇన్వెస్టర్లు 989.44 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 629.56 రెట్లు క్యూఐబి కేటగిరీ ఇన్వెస్టర్లు 102.41 రెట్లు ఐపిఒకు దరఖాస్తులు చేసుకున్నారు. 2018లో స్థాపించబడిన వెరిటాస్ అడ్వర్టైజింగ్



సంస్థ పూర్తి సేవ ప్రకటనల ఏజెన్సీ. ఇది బహుళ ప్లాట్‌ఫారమ్‌లలో విస్తృత శ్రేణి 360 డిగ్రీ మార్కెటింగ్ పరిష్కారాలను అందిస్తుంది. కంపెనీకి పశ్చిమ బెంగాల్, గౌహతి, షిల్లాంగ్‌లలో అడ్వైర్టైజింగ్ స్పేస్‌లు ఉన్నాయి. ఇది అరుదైన మీడియా యాజమాన్యంలోని మార్కెటింగ్, అడ్వర్టైజింగ్ ఏజెన్సీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. అలాగే కంపెనీకి ఢిల్లీ, ముంబై, పుణెలలో కూడా కార్యకలాపాలు ఉన్నాయి. కంపెనీ ఐపిఒ ద్వారా సేకరించిన సొమ్మును ఢిల్లీ, ముంబై, పుణె, పశ్చిమ బెంగాల్, అస్సోంలలో వ్యాపారాన్ని విస్తరించేందుకు వినియోగించాలని నిర్ణయించింది.

## అమెరికాలో భారత్ జనరిక్ మందుల హవా

**వాషింగ్టన్, మే 21:** ఇటీవల కాలంలో భారత్ అన్ని రంగాల్లో దూసుకుపోతున్న చిన్న పరిశ్రమల నుంచి భారీ తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేసుకుంది. ఇందులో ముఖ్యంగా భారత జనరిక్ మెడిసిన్ తయారుచేస్తూ, మన దేశంలోని అన్ని రాష్ట్రాలకు అందుబాటులో ఉంచడమే కాకుండా ప్రపంచంలో అన్నిదేశాలకు ఎగుమతులు చేస్తుంది. ఇందులో భాగంగానే తక్కువ ధరకు జనరిక్ మందుల సరఫరాలో భారతీయ కంపెనీలు అమెరికాలో సత్తా చాటుతున్నాయి. 2022 సంవత్సరంలో అమెరికాలో రోగులు వినియోగించిన మొత్తం జనరిక్‌లో 47శాతం, భారత్‌కు చెందిన జనరిక్ కంపెనీలు



తయారు చేసినవే ఉన్నట్లు నివేదికలు వెలువడ్డాయి. ముఖ్యంగా మానసిక రుగ్మతలు, హైపర్ టెన్షన్, లిపిడ్ రెగ్యులేటర్స్, యాంటీ అల్సర్, దయాబెటిస్ వంటి వ్యాధులకు సంబంధించిన మందులు ఎక్కువగా అమెరికన్లు వాడుతున్నారు. దీంతో 2022లో యుఎస్ హెల్త్ డిపార్ట్‌మెంట్ 216 బిలియన్ డాలర్లను ఆదా చేయగలిగింది. అలాగే 2013 నుంచి 2022 మధ్యకాలంలో ఏకంగా 1.3 లక్షల కోట్ల డాలర్లను పొదుపు చేసినట్లు నివేదికలు స్పష్టం చేశాయి. దీంతో భారత్‌లో తయారైన జనరిక్ మందులకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ దక్కిందని విశ్లేషకులు చెబుతున్నారు.

## అడ్డంగా బుక్కైన చాట్‌జిపిటి సిఇఒ

**వాషింగ్టన్, మే 21:** ఓపెన్ ఏఐ సిఇఒ, చాట్‌జిపిటి సృష్టికర్త శామ ఆల్ట్‌మన్ అడ్డంగా దొరికిపోయారు. ఇక చేసేది లేక తన చాట్‌జిపిటి స్కై వాయిస్‌ను నిలిపివేశారు. ఆపిల్ సిరి వాయిస్ అసిస్టెంట్, అమెజాన్ అలెక్సా వాయిస్ అసిస్టెంట్‌తరహాలో చాట్‌జిపిటి యూజర్లకు వాయిస్ అసిస్టెంట్ సేవల్ని అందించేందుకు సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ పనిచేస్తున్నారు. స్కై వాయిస్ పేరుతో తెచ్చే ఈ ఫీచర్‌లో ప్రముఖులు వాయిస్ వినిపిస్తుంది. మీకు ఎవరి వాయిస్ కావాలనుకుంటారో, దాన్ని సెలక్ట్ చేసుకుంటే చాట్‌జిపిటి సమాధానాల్ని టెక్స్ట్ కాకుండా వాయిస్ రూపంలో అందిస్తుంది. దీన్ని డెవలప్ చేసే సమయంలో శామ్ ఆల్ట్‌మన్, అద్భుతనటిగా, అత్యధిక పారితోషికం అందుకుంటున్న ఫీమేల్ యాక్టర్‌గా, హాలీవుడ్ నటిఎన్నో ప్రముఖ చిత్రాల్లో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ స్కార్లెట్ జాన్సన్ వాయిస్‌ను వినియోగించారు. దీంతో తనని సంప్రదించకుండా తన వాయిస్‌ను కాపీ చేసి చాట్‌జిపిటి స్కైవాయిస్‌లో ఎలా విని యోగిస్తారంటూ స్కార్లెట్ జాన్సన్, ఓపెన్ ఏఐ సిఇఒపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఆరోపణలపై శామ్ ఆల్ట్‌మన్ స్పందించారు. కంపెనీని ప్రశ్నార్థకంలో పడేసి చాట్‌జిపిటిఐ వాయిస్‌ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో స్కై సిస్టమ్ వాయిస్




స్కార్లెట్ జాన్సన్‌ది కాదని, వేరే ప్రొఫెషనల్ నటికి చెందినదని తెలిపారు. తన వాయిస్‌ను ఓపెన్ ఏఐ కాపీ చేయడంపై స్కార్లెట్ జాన్సన్ మాట్లాడుతూ, ఓపెన్ ఏఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ చాట్‌జిపిటి వాయిస్ ఆప్షన్ కోసం గతేడాది సెప్టెంబర్‌లో నన్ను సంప్రదించారు. అయితే ఆ ఆఫర్‌ను నేను తిరస్కరించా. అయినప్పటికీ, ఆల్ట్‌మన్ తనలాగే వినిపించే 'చాట్‌జిపిటి 4.0 సిస్టమ్' కోసం నా ప్రమేయం లేకుండా నా వాయిస్‌ని ఉపయోగించుకున్నారు' అని ఆరోపించారు. అయితే స్కార్లెట్ జాన్సన్ వ్యాఖ్యల్ని ఆల్ట్‌మన్ ఖండించారు.

## వాణిజ్యం

## వొడాఫోన్ ఐడియా స్టాక్‌పై ఇన్వెస్టర్ల దూకుడు..

**ముంబై, మే 21:** టెలికంవ్యాపారంలో ఒకప్పుడు వెలుగువెలిగిన కంపెనీ ఐడియా, వొడాఫోన్‌లు. ప్రస్తుతం సంయుక్తంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న విషయం విదితమే. అంబానీ జియో దెబ్బకు కంపెనీ లాభాల నుంచి భారీ నష్టాల్లోకి కూరుకుపోయింది. ప్రస్తుతం కంపెనీకి నష్టాలు పెరుగుతున్నప్పటికీ, ఇన్వెస్టర్లు మాత్రం కంపెనీ షేర్లపై సానుకూల దృక్పథాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇటీవలే కంపెనీ నిధుల సేకరణ కోసం నిర్వహించిన ప్రయత్నాలకు ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన కూడా లభించింది. దీంతో కంపెనీ ఇతర పోటీదారులతో సమానంగా ఉండేందుకు దేశవ్యాప్తంగా తన 5జి సేవలను లాంచ్ చేసేందుకు నిధులను వెచ్చించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే మంగళవారం వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ షేర్లు ఇంట్రాడేలో 3శాతం మేర లాభపడి గరిష్ఠ స్థాయి రూ.13.75కి చేరాయి. మరోపక్క బ్రోకరేజ్ సంస్థలు కూడా కంపెనీ షేర్లపై పాజిటివ్ దృక్కోణ కలిగి ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రముఖ బ్రోకరేజ్ నోమురా కంపెనీ షేర్లకు రూ.15 టార్గెట్ ధరగా ప్రకటించింది. ఇటీవల కంపెనీ ఫండ్ రైజింగ్ విజయవంతం, నాలుగో త్రైమాసిక ఫలితాల ప్రకటన తర్వాత బ్రోకరేజ్ ప్రకటన వెలువడింది. కంపెనీకి చెడ్డకాలం ముగిసిందని నోమురా అభిప్రాయపడింది. నోమురా తన 2025 ఎబిటా అంచనాను 2శాతం తగ్గించింది. కానీ తక్కువ క్లయింట్ నష్టాల కారణంగా 2026 ఎబిటాని 6శాతం పెంచింది. కంపెనీ విజయవంతమైన నిధుల సేకరణ దాని అవకాశాలను మెరుగుపరుస్తూ, నెట్‌వర్క్ అనుభవాన్ని మెరుగుపరచడానికి, 5జి రోల్‌అవుట్‌ను ప్రారంభించేందుకు, ప్రభావవంతంగా పోటీ చేయడానికి వీలు కల్పిస్తుందని బ్రోకరేజ్ పేర్కొంది. కేంద్ర ఎన్నికల తర్వాత



భారీగా ఛార్జీలు 15 పెరుగుతాయని వారు భావిస్తున్నారు. ఇది స్టాక్‌కు ముఖ్యమైన ట్రిగ్గర్ కావచ్చని పేర్కొంది. అలాగే 2025 చెల్లింపులకు ప్రభుత్వం నుంచి ఉపశమనాన్ని ఆశిస్తున్నారు.

## దేశీయ సర్వీసుల్లో 1.32 కోట్ల మంది ప్రయాణం

**న్యూఢిల్లీ, మే 21:** ఏప్రిల్ నెలలో దేశీయ విమాన ప్రయాణికుల రద్దీ గత యేడాది ఇదే నెలతో పోలిస్తే 2.4 శాతం పెరిగినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫన సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) విడుదల చేసిన డేటా నివేదించింది. గణాంకల ప్రకారం, ఏప్రిల్ నెలలో దేశీయంగా 1.32కోట్ల మంది ప్రయాణికులు విమానాల ద్వారా ప్రయాణించారు. అయితే ఈ సంఖ్య ముందు నెల మార్చిలో 1.33 కోట్లతో పోలిస్తే స్వల్పంగా తగ్గడం విశేషం. కానీ 2023 ఏప్రిల్ నెలతో పోలిస్తే ఈ సారి మరింత ఎక్కువ మంది విమానాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరారు. విమాన ట్రాఫిక్ కొవిడ్‌కు ముందు ఉన్న స్థాయిల కంటే ప్రస్తుతంఎక్కువగా ఉంది. 2019 ఏప్రిల్ నెలలో దేశీయ విమానయాన సంస్థల ద్వారా కేవలం 1.09 కోట్ల మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించారు. దేశీయంగా ఆర్థిక కలాపాలు పుంజుకోవడం, వ్యాపార, వ్యక్తిగత పనులను వేగంగా పూర్తి చేసుకోవడానికి అందరూ ఎక్కువగా విమాన ప్రయాణాన్ని కోరుకుంటున్నారు. భారత్‌లో అత్యంత సమయపాలన పాటించే ఎయిర్‌లైన్‌గా ఆకాశ ఎయిర్ నిలిచినట్లు ఏవియేషన్ రెగ్యులేటర్ నుంచి వచ్చిన డేటా చూపిస్తుంది. ముఖ్యంగా న్యూఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, ముంబై నాలుగు మెట్రో విమానాశ్రయాలలో అకాశ ఎయిర్ 89.2 శాతం



ఆన్-టైమ్‌పనితీరును సాధించింది. ఆ తర్వాత ఎఐఎక్స్ కనెక్ట్, విస్తారా, ఇండిగోఎయిర్ లైన్స్ అత్యుత్తమ సమయ పాలన పాటించే జాబితాలో ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.